

ప్రజ్వలించిన ప్రజా గీతం పీట్ సీగర్

లోపలి పేజీలో..

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 270 | విజయవాడ, బుధవారం 3 మే 2023 | 6+8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Wednesday 3 May 2023 | Rs

వర్షబాధిత రైతులను ఆదుకునేందుకు చర్యలు

- అధికారులకు సిఎం ఆదేశం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా అకాల వర్షాలు, పంటలపై దాని ప్రభావంపై మంగళవారం సాయంత్రం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో సిఎం సమీక్ష నిర్వహించారు. ఈ మేరకు పౌరసరఫరాలశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాలు వల్ల దెబ్బతిన్న పంటలపై మొదలైన ఎన్యుమరేషన్‌ను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేసి నివేదిక ఖరారు చేయాలన్నారు. ఈ నెలలో వైఎస్ఆర్ రైతు భరోసాతోపాటు అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకునేలా ఇన్‌పుట్ సబ్సిడీ జారీకి అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. నష్టపోయిన రైతుల జాబితాను గ్రామ సచివాలయాల్లో ప్రదర్శించాలన్నారు.

పెరుగుతున్న నష్టాలు

కొనసాగుతున్న వర్షాలతో రైతుల్లో ఆందోళన

ప్రజాశక్తి- యంత్రాంగం

అకాల వర్షాలు వీడకపోవడంతో రైతులకు నష్టాలు, కష్టాలు పెరుగుతున్నాయి. అల్పపీడ ద్రోణి ప్రభావంతో మంగళవారం కూడా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు పడ్డాయి. కళ్లాల్లో ఆరబెట్టిన, అమ్మకానికి ఉంచిన పంటలు తడిచిపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. ధాన్యం రంగు మారుతుండడంతో ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరుతున్నారు. పంట నష్టం జరిగిన ప్రాంతాల్లో ఎపి రైతు సంఘం, సిపిఎం నాయకులు పర్యటించి స్వయంగా పరిశీలిస్తున్నారు. రైతులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు.

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ధాన్యం రాశులు, రోడ్లపై ఆరబోసిన ధాన్యం, పొలాల్లో ఆరబెట్టిన వరి పనలు తరిచిపోవడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. వర్షాలకు, ఈదురుగాలులకు ఉద్యాన పంటలు కూడా దెబ్బతిన్నాయి. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమలో కోతకు వచ్చిన రబీ వరి పంట వేలాది ఎకరాల్లో నేలవాలింది. వర్షాలు

తెనాలి మండలం కొలకలూరులో నేలవాలిన మొక్కజొన్న పంట

కొనసాగుతుండడంతో ధాన్యం రంగుమారే, మొలకలు వచ్చే ప్రమాదం ఉందని రైతులుఆందోళన చెందుతున్నారు. జిల్లాలో సుమారు 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కళ్లాల్లో రాశులు పోసి ఉంచారు. కళ్లాల్లో నీరు చేరడం, సరిపడినన్ని టార్పాలిన్లు లేకపోవడంతో 15 శాతానికిపైగా ధాన్యం తడిసినట్లు అధికారులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. సుమారు రెండు వేల ఎకరాల్లోని పంట రంగుమారి దెబ్బతినే అవకాశం ఉందని నివేదిక తయారు చేశారు. మండపేట పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. రోడ్లు, లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. మండపేట-ఏడిద రోడ్డు చెరువును తలపించింది. రామచంద్రపురం మండలంలో పంట నష్టం అధికంగా మిగతా 2లో

సకాలంలో 'నైరుతి'!

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

ఈ ఏడాది సకాలంలో నైరుతి రుతుపవనాలు వచ్చే పరిస్థితులు కనిపిస్తున్నాయి. గడిచిన నాలుగు రోజులుగా తెలుగు రాష్ట్రాల్లో నెలకొన్న వాతావరణమే దీనికి నిదర్శమని వాతావరణ నిపుణులు చెప్తున్నారు. రుతుపవనాలు రానున్న నేపథ్యంలో వర్షాలు అక్కడక్కడా కురవడం సహజం. అయితే, ఈసారి తూర్పు విదర్భ నుంచి అంతర్గత తెలంగాణ, తెలంగాణ-కర్ణాటక మీదుగా సగటు సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో ఒక ద్రోణి ఏప్రిల్ 30న ఏర్పడడంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో పలుచోట్ల విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో మే 15 నాటికి బంగాళాఖాతంలో నైరుతి రుతుపవనాల రాకకు అనుకూల పరిస్థితులు నెలకొననున్నాయని, జూన్ ఒకటి నాటికి ఇవి కేరళను తాకనున్నాయని వాతావరణ శాఖాధికారులు చెబుతున్నారు. మన రాష్ట్రంలో కూడా సకాలంలో జూన్ ఎనిమిది నాటికి రుతుపవనాలు రానున్నాయని అంచనా వేస్తున్నారు. రుతుపవనాల రాక నేపథ్యం, ద్రోణి వెరసి రుతుపవన కాలాన్ని వేగంగా ముందుకు తోస్తుండడంతో వర్షాలు మే మొదటి వారంలో ఆరంభమయ్యాయని చెబుతున్నారు.

వర్షబాధిత రైతులను ఆదుకోవాలి

- ప్రభుత్వానికి సిపిఎం విజ్ఞప్తి

లోపలి పేజీలో..

ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్టు ఉద్యోగులకు 23 శాతం వేతనం పెంపు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

నేషనల్ హెల్త్ మిషన్ కింద వైద్యారోగ్యశాఖలోని కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు గౌరవ వేతనాన్ని ప్రభుత్వం పెంచింది. ఇందుకు సంబంధించి జిఒ ఎంఎస్ నెంబరు 60ను మంగళవారం విడుదల చేసింది. 2018, ఏప్రిల్ 1 తర్వాత ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులకు కేడర్, హెచ్‌ఒడిల వారీ, వైద్యారోగ్యశాఖ ప్రస్తుతం జీతాలను పెంచింది. ప్రస్తుత వేతనంలో గరిష్టంగా 23 శాతం వరకు పెంపుదలను ప్రభుత్వం పరిమితం చేసింది. జీతాల పెంపును ఆరోగ్యమిషన్‌కు అనుబంధం 18 నుంచి 189 వరకు పనిచేస్తున్న ఉద్యోగులకు ఇది వర్తిస్తుంది. నేషనల్ హెల్త్ మిషన్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు జీతాలు పెంచినందుకు నేషనల్ హెల్త్ మిషన్ రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ గౌరవ ఛైర్మన్ ఎవి నాగేశ్వరరావు, ఛైర్మన్ డి దయామణి, కన్వీనరు సిహెచ్ ప్రభాకర్‌రెడ్డి, కోశాధికారి సింహాచలం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

బిజెపి ఓటమే లక్ష్యంగా ప్రతిపక్షాల ఐక్యత

- రాష్ట్ర స్థాయిల్లో వ్యూహాలు అవసరం
- కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్

సంతబొమ్మాళి మండలం మరువాడలో వివరాలు సేకరిస్తున్న సిబ్బంది (ఫైల్)

మత్స్యకార భరోసాలో కోతలు!

- పలు సాకులతో 10,432 మందికి నో
- ఇకెవైసి, ఆధార్ అనుసంధానంలో సమస్యలు

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

వైఎస్ఆర్ మత్స్యకార భరోసా పథకం కింద 2023-24 ఆర్థిక సంవత్సరంలో అందించనున్న పరిహారానికి అర్హుల ప్రాథమిక జాబితా సిద్ధమైంది. గత నెల 15 నుంచి జూన్ 14 వరకు 61 రోజులపాటు సముద్రంలో చేపల వేటను నిషేధిస్తూ ప్రభుత్వం గత నెల ఆరున ఉత్తర్వులు జారీ చేసింది. వేట నిషేధ సమయంలో ఒక్కో మత్స్యకారునికి రూ.పది వేలు చొప్పున పరిహారం అందించనుంది. రాష్ట్ర వ్యాప్తంగా గత నెల 17న ఎన్యుమరేషన్ (గణన) చేపట్టారు. మత్స్యకారుల నుంచి వివరాలు సేకరించిన అధికారులు... ప్రభుత్వం పేర్కొన్న నిబంధనల పేరిట వడపోత ప్రక్రియ చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా 1,37,033 మంది చేపల వేటలో ఉన్నట్లు గుర్తించారు. వారిలో 10,432 మందిని అనర్హులుగా గుర్తించారు. పలురకాల వెరిఫికేషన్ల అనంతరం ప్రాథమికంగా 1,26,601 మందిని అర్హులుగా గుర్తించారు. వీరిలో 1,21,616 మంది బ్యాంకు ఖాతాలు మాత్రమే మనుగడలో ఉన్నాయి. ప్రస్తుతం వీరికి మాత్రమే పరిహారం అందనుంది.

ఏటా మాదిరిగానే ఈ సంవత్సరమూ మత్స్యకారులకు పూర్తి స్థాయిలో పరిహారం అందే అవకాశాలు కనిపించడం లేదు. బ్యాంకు ఖాతాలకు ఆధార్ నంబరు అనుసంధానం కాకపోవడం, నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ)లో వీరి వివరాలు సరిగా నమోదు కాకపోవడంతో తిరస్కరణకు గురవుతున్నాయి. ప్రస్తుతం అర్హులుగా గుర్తించిన 1,26,601 మందిలో 9,031 మంది వివరాలు నమోదు కాలేదు. దీన్ని గుర్తించిన అధికారులు మత్స్యకారులను బ్యాంకులకు తీసుకెళ్లి వారితో ఎన్‌పిసిఐ ప్రక్రియ చేయించాలని మత్స్యశాఖ, సచివాలయ సిబ్బందికి సూచించారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలోనూ ఇకెవైసి, ఎన్‌పిసిఐ సమస్యలతో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 2,500 మంది మత్స్యకారులకు నేటికీ వారి ఖాతాల్లో డబ్బులు జమ కాలేదు. దీంతో, ఈ సంవత్సరమైనా తమకు డబ్బులు వస్తాయో లేదోనన్న ఆందోళన వారిలో నెలకొంది.

చేపల వేటలో ఉన్నా అనర్హులే

వైఎస్ఆర్ మత్స్యకార భరోసా అందించేందుకు ప్రభుత్వం పలు మార్గదర్శకాలను సూచిస్తూ గత నెల ఆరున ఉత్తర్వులు వెలువరించింది. వీటిలో ప్రధానంగా వేట సాగించే వారు 18 నుంచి 60 ఏళ్ల మధ్య ఉండాలని సూచించింది. ఇందులో 50 ఏళ్లు దాటిన వారికెవరికీ భరోసా ఇవ్వడం లేదు. సముద్రంలో చేపల వేటతో మత్స్యకారులకు చూపు మందగించడంతో 2018 నుంచే వారికి 50 ఏళ్లకే పింఛను అందిస్తున్నారు. ప్రభుత్వం మిగతా 2లో

భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణానికి నేడు సిఎం శంకుస్థాపన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రూ.4,592 కోట్లతో నిర్మించనున్న భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి బుధవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. రూ.21,844 కోట్లతో విశాఖలో నిర్మిస్తున్న వైజాగ్ టెక్ పార్కు లిమిటెడ్ (అదానీ గ్రూప్), రూ.194.40 కోట్లతో చేపట్టనున్న తారకరామ తీర్థసాగరం ప్రాజెక్టు పనులు, విజయనగరం జిల్లాలో రూ.23.73 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న చింతపల్లి ఫిష్ ల్యాండింగ్ సెంటర్‌కు కూడా ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. కార్యక్రమంలో భాగంగా సిఎం ఉదయం హైదరాబాద్ బేగంపేట ఎయిర్‌పోర్టుకు వెళ్లనున్నారు. అక్కడ నుంచి అదానీని తీసుకుని నేరుగా విశాఖపట్నం వెళతారని వార్తలు వచ్చాయి.

దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం

- ఎపి కౌలు రైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో కురుస్తున్న అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారంతోపాటు పంటల బీమాను కౌలు రైతులకు చెల్లించాలని ఎపి కౌలురైతు సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు ఎపి కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వై రాధాకృష్ణ, ఎం హరిబాబు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో అకాల వర్షాలతో వరి, జొన్న, మొక్కజొన్న, పసుపు తదితర పంటలకు తీవ్రంగా నష్టం వాటిల్లిందని తెలిపారు. ఈ వర్షాల వల్ల కౌలు రైతులకు కోలుకోలేని దెబ్బతగిలిందన్నారు. వారికి ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం పసుపునకు రూ.6,850, జొన్నకు రూ.2,960, మొక్కజొన్నకు రూ.1,962 మద్దతు ధరలు ప్రకటించినా ఆచరణలో అమలుకావడం లేదన్నారు. నాణ్యత ప్రమాణాల పేరుతో కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తీరని అన్యాయం చేస్తున్నారని పేర్కొన్నారు. దెబ్బతిన్న పంటను నాణ్యత ప్రమాణాలను సడలించి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

రాజధాని ఇళ్ల కేసు బెంచ్ నుంచి తొలగిన మరో జడ్జి

- నేడు మరో బెంచ్ విచారణ

ప్రజాశక్తి-అమరావతి

రాజధాని ప్రాంతంలో పేదలకు ఇళ్ల స్థలాల వ్యవహారం కేసు విచారణ చేపట్టే ధర్మాసనం నుంచి మరో న్యాయమూర్తి జస్టిస్ ప్రతాప వెంకట జ్యోతిర్మయి తప్పుకున్నారు. ఇంతకుముందు ధర్మాసనం నుంచి జస్టిస్ నైనాల జయసూర్య తప్పుకున్నారు. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ పికె మిశ్రా నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టలేదు. బుధవారం చీఫ్ జస్టిస్ మిశ్రా, న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్ తిల్హరీతో కూడిన ధర్మాసనం విచారణ చేయనున్నారని ఉత్తర్వులు వెలువడ్డాయి. పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు 1,134 ఎకరాల భూమిని గుంటూరు, ఎన్‌టిఆర్ జిల్లాల కలెక్టర్లకు బదలాయించేందుకు సిఆర్‌డిఎకు ప్రభుత్వం అనుమతిస్తూ జిఓ 45ను జారీ చేసింది. దీనిని అమరావతి రైతులు సవాల్ చేసిన వ్యాజ్యంపై గత నెల 21న హైకోర్టు ఉత్తర్వులను రిజర్వులో పెట్టింది. సిజెకు రైతుల తరపున న్యాయవాది సూరపనేని సంజయ్ లేఖ రాశారు. రైతుల తరపున సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది దేవ్‌దత్ కామత్ కల్పించుకుని బుధవారం కాకుండా మరోరోజు విచారణ చేయాలని కోరగా అందుకు ధర్మాసనం నిరాకరించింది. పిటిషనరు న్యాయవాది రాసిన లేఖలో అత్యవసరంగా విచారణ చేయాలని కోరారని గుర్తు చేసింది.

ఆదిరెడ్డి అప్పారావు, శ్రీనివాస్ బెయిల్ విచారణ 5కి వాయిదా

జగజ్జనని చిట్‌ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ యజమానులైన తండ్రీకొడుకులు ఆదిరెడ్డి అప్పారావు, ఆదిరెడ్డి శ్రీనివాస్ ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. వారిపై కేసుకు చెందిన వివరాలు నివేదించాలని సిఐడిని జస్టిస్ కె శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. తదుపరి విచారణను ఈ నెల 5కు వాయిదా వేశారు. టిడిపి నాయకులపై కక్షసాధింపు చర్యల్లో భాగంగానే దాడులు చేశారని ఆ పార్టీ నాయకులు విమర్శిస్తున్నారు.

కర్నూలు, ఎన్‌టిఆర్ జిల్లాల్లో ఎసిబి తనిఖీలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆదాయానికి మించి అక్రమ ఆస్తులు కలిగి వున్నారన్న సమాచారం మేరకు కర్నూలు, ఎన్‌టిఆర్ జిల్లాల్లో ఎసిబి అధికారులు ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు. రాష్ట్ర డిజిపి కెవి రాజేంద్రనాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎసిబి కాల్ సెంటర్ 14400కు వచ్చిన ఫోన్‌ల ఆధారంగా మంగళవారం తనిఖీలు చేశారు. కర్నూలు నగరంలోని శ్రీరామనగర్‌లో నివాసం వుండే కో-ఆపరేటివ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ప్రేమరపోగు సుజాత ఇళ్లలో ఎసిబి అధికారులు సోదాలు నిర్వహించారు. మరో ఐదు ప్రాంతాల్లోని సుజాత బంధువుల ఇళ్లలో కూడా తనిఖీలు చేశారు. అక్రమంగా వున్న నగదును, ఇంటి స్థలాలను, వాహనాలను సీజ్ చేశారు. ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడలోని పడమట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలోని రిజిస్ట్రార్ అజ్జా రాఘవరావు నివాసంతోపాటు కార్యాలయంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వారిపై కేసులను నమోదు చేశారు.

రేపటి నుంచి అమెజాన్ సమ్మర్ సేల్

న్యూఢిల్లీ: . ఈ నెల 4 నుంచి 8 వరకూ భారీ ఆఫర్లతో సమ్మర్ సేల్‌ను ప్రారంభిస్తున్నట్లు అమెజాన్ ఇండియా తెలిపింది. స్మార్ట్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులు, కాస్మోటిక్స్, కిరాణా సరుకులు, గృహోపకరణాలు తదితర ఉత్పత్తులపై గొప్ప తగ్గింపు ఆఫర్లను ఇవ్వనున్నట్లు పేర్కొంది.

వేడెక్కుతున్న 'ఉక్కు' సెగ

- ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నేడు రాష్ట్ర వ్యాప్త రాస్తారోకోలు
- బిజెపి మినహా అన్ని రాజకీయ పార్టీలు, కార్మిక, రైతు, ప్రజా సంఘాల మద్దతు
- స్తంభించనున్న రవాణా వ్యవస్థ

విశాఖలో పెరిగిన పోలీసు పహారా

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

'ఉక్కు మాదే.. దానిపై హక్కు మాదే.. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ ఆపకపోతే సహించేది లేదు' అంటూ కేంద్రంలోని బిజెపిపై సమరశీల పోరాటానికి రాష్ట్రంలోని బిజెపి మినహా అన్ని రాజకీయ పార్టీలు, కార్మిక, రైతు, ప్రజా సంఘాలు సిద్ధమయ్యాయి. ఈ నేపథ్యంలోనే బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా రాస్తారోకోలు నిర్వహించి హైవేలను దిగ్బంధించనున్నాయి. ఇప్పటికే పార్టీలు, ప్రజా సంఘాలు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఉదయం ఎనిమిది గంటల నుంచి 11 గంటల వరకూ రవాణా వ్యవస్థ స్తంభించనుంది. ఉక్కు పరిరక్షణ ఉద్యమంలో అన్ని తరగతుల ప్రజానీకం భాగస్వామ్యం కానున్నారు. ఈ పోరాటంతో రాజకీయంగా రాష్ట్రం మరింత వేడెక్కనుంది. స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం 810 రోజులుగా అన్ని తరగతులనూ కార్మిక వర్గం ఐక్యం చేసి పోరాటాన్ని సాగిస్తున్న విషయం తెలిసిందే. విశాఖలోని కూర్మన్నపాలెం, స్టీల్‌ప్లాంట్, వడ్లపూడి, శ్రీనగర్, అక్కిరెడ్డిపాలెం, గంగవరం, గంట్యాడ, గాజువాక జంక్షన్‌ల వద్ద భారీ రాస్తారోకోలకు కార్మికులు, ప్రజలు సిద్ధమవుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అఖిలపక్ష విద్యార్థి, యువజన, మహిళా సంఘాలు తాము మద్దతుగా పాల్గొంటున్నట్లు ప్రకటించాయి. రాష్ట్ర వ్యాప్తంగా లారీ ఓనర్ల సంఘం కూడా స్టీల్‌ప్లాంట్ కార్మికుల పోరాటానికి బాసటగా నిలుస్తోంది. లక్షలాది లారీలు ఇటు విజయవాడ నుంచి శ్రీకాకుళం, అటు నెల్లూరు వరకూ నిలిచిపోనున్నాయి. స్టీల్‌ప్లాంట్ లేకపోతే లారీల రవాణాపై ఆధారపడే లక్షల కుటుంబాల జీవనం దుర్భరమవుతుందని, ప్లాంట్ రక్షణ తమ నినాదం అంటూ లారీ యజమానులంతా హైవేల దిగ్బంధనానికి సై అంటున్నారు. మరోవైపు బుధవారం ఉత్తరాంధ్రలో ముఖ్యమంత్రి పర్యటన ఉండగా...నిరసనకు సిద్ధమవ్వడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

పెరిగిన నిఘా..

ఉక్కు ఉద్యమం నేపథ్యంలో పోలీస్, ఇంటెలిజెన్స్ వర్గాలు, అధికార యంత్రాంగం అప్రమత్తమయ్యారు. విజయనగరం జిల్లా భోగాపురం, విశాఖపట్నంలోని మధురవాడ ఐటి హిల్స్ వద్దకు సిఎం రానుండడంతో ఇప్పటికే విశాఖలో పోలీసు ఆంక్షలు పెరిగాయి. 1300 మంది పోలీసులతో విశాఖలో భారీ బందోబస్తు చర్యలు చేపట్టారు.

రాస్తారోకోలను జయప్రదం చేయండి

మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు

రాష్ట్రంలో 32 మంది బలిదానంతో ఏర్పాటైన విశాఖ స్టీల్ ప్లాంటును పరిరక్షించుకునేందుకు విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట వేదిక బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్న రాస్తారోకోలు, ఆందోళనలను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనరు వడ్డే శోభనాద్రీశ్వరరావు కోరారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రజల త్యాగాలతో ఏర్పడిన విశాఖ ఉక్కు పరిశ్రమను కేంద్ర ప్రభుత్వం ప్రైవేటుపరం చేయడం తగదన్నారు. లక్షలాది మందికి ఉపాధిని చూపే స్టీల్ ప్లాంటును పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ నిరసన కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు.

ఇవ్వాల్సింది రూ.1,249 కోట్లే

- పోలవరంపై ఆర్‌టిఐ కార్యకర్తకు కేంద్రం సమాధానం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పోలవరం ప్రాజెక్టు నిధులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం మరోసారి తన బాధ్యతారాహిత్య వైఖరిని ప్రదర్శించింది. పోలవరం ప్రాజెక్టులో సవరించిన అంచనా మేరకు కేంద్రం రూ.55,657 కోట్లను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతున్నా.. కేంద్రం మాత్రం కేవలం ఇరిగేషన్ కాంపొనెంట్ అయిన రూ.20,398.61 కోట్ల లెక్కనే చెబుతోంది. పోలవరం ప్రాజెక్టుపై ఇప్పటిదాకా కేంద్ర ప్రభుత్వం చేసిన ఖర్చు, రాష్ట్రానికి రావాల్సిన బకాయిల వివరాలపై సమాచార హక్కు చట్టం కార్యకర్త రమేష్ చంద్రవర్మ అడిగిన ప్రశ్నకు కేంద్ర జలవనరులశాఖ రాష్ట్ర ప్రభుత్వానికి షాక్ ఇచ్చేలా సాగునీటి కాంపొనెంట్ కింద చెల్లించాల్సింది రూ.1,249 కోట్లు మాత్రమేనని వెల్లడించింది. 2014-2023 వరకు రూ.13,463 కోట్లు పోలవరం ప్రాజెక్టు నిర్మాణ వ్యయంగా రీయింబర్స్ చేసినట్టు తెలిపింది. 2014 ఏప్రిల్ 1 నాటికి మిగిలి ఉన్న సాగునీటి కాంపొనెంటుకు మాత్రమే వందశాతం నిధులు రీయింబర్స్ చేస్తామని కేంద్రం స్పష్టం చేసింది. రివైజ్డ్ కాస్ట్ కమిటీ నివేదిక ప్రకారం సాగునీటి కాంపొనెంట్ వ్యయం రూ.20,398.61 కోట్లుగా తేల్చింది. పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించక ముందు రాష్ట్రం చేసిన వ్యయం రూ.4,730.71 కోట్లు ఉంటే కేంద్ర సాయంగా రీయింబర్స్ చేయాల్సిన మిగిలిన మొత్తం రూ.15,667.90 కోట్లని పేర్కొంది. ఇందులో 2023 మార్చి 31 వరకు రీయింబర్స్ చేసిన మొత్తం రూ.14,418.39 కోట్లుగా కేంద్ర జలవనరులశాఖ తేల్చి చెప్పింది. ఇంకా రూ.1,249 కోట్లు మాత్రమే ఇరిగేషన్ కాంపొనెంట్‌గా రీయింబర్స్ చేయాల్సి ఉందని ఆర్‌టిఐ సమాధానంలో తెలిపింది.

కోఆర్డినేటర్‌గా ఉండలేను!

- సిఎం జగన్‌కు స్పష్టం చేసిన బాలినేని
- తదుపరి బాధ్యతలపై ముఖ్యమంత్రిదే నిర్ణయం

ప్రజాశక్తి- ఒంగోలు బ్యూరో

సిఎం జగన్‌ను మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి మంగళవారం సాయంత్రం కలిశారు. కోఆర్డినేటర్‌గా తాను ఉండలేనని సిఎం జగన్‌తోనూ స్పష్టంగా చెప్పారు. ఆయన ఏ కారణాలతోనైతే రాజీనామా చేశారో దానికే కట్టుబడి ఉన్నారు. తాజా పరిణామాలపై ఇద్దరూ భేటీ అయ్యారు. అనేక అంశాలు చర్చించినట్లు సమాచారం. చర్చలు ఎలా జరిగినా బాలినేని మాత్రం ఆ మూడు జిల్లాలకూ వెళ్లలేనని స్పష్టంగా చెప్పారు. జిల్లాలోనే చూసుకుంటానని ఈ సందర్భంగా తన అభిప్రాయాన్ని కూడా చెప్పినట్లు తెలిసింది. తదుపరి బాధ్యతలు ఏమిటన్న దానిపై సిఎం జగన్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. సిఎంతో భేటీ అంశం రాజకీయ వర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారిన నేపథ్యంలో బాలినేని నిర్ణయంలో ఏ మార్పూ లేనందున అనిశ్చితి కొనసాగుతోంది. కోఆర్డినేటర్ పదవికి బాలినేని మూడు రోజుల క్రితం రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. దీంతో, సిఎంఒ నుంచి ఆయనతో సంప్రదిస్తూనే ఉన్నారు. ఆలోచన మార్చుకోవాలని సూచించారు. ఆయన తాను తీసుకున్న నిర్ణయంపైనే ఉన్నందున వ్యవహారాన్ని సిఎం జగన్‌కు నివేదించారు. ఈ నేపథ్యంలో సిఎం జగన్‌ను కలవాలని పిలుపువచ్చింది. మంగళవారం హైదరాబాద్ నుంచి వచ్చిన బాలినేని... తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయానికి వెళ్లారు. సిఎం జగన్‌తో సమావేశమయ్యారు. తాను రాజీనామా ఎందుకు చేయాల్సి వచ్చిందో సిఎంకు వివరించారు. అనారోగ్య కారణాల రీత్యా దూరంగా ఉన్నందున వెళ్లలేకపోతున్నానని, అందుకే తప్పుకున్నానని చెప్పారు. పార్టీ కోసం వెళ్లాలని, నిర్ణయం మార్చుకోవాలని సిఎం జగన్ సూచించారని సమాచారం. అయినా, బాలినేని తన ఆలోచన మార్చుకోలేదు. జిల్లాలోనే పార్టీ వ్యవహారాలు చూస్తానని, నియోజకవర్గానికి ఎక్కువ సమయం కేటాయించాల్సి ఉన్నందున తప్పుకోవాలని నిర్ణయం తీసుకున్నానని సిఎంతో స్పష్టంగా చెప్పారు. సిఎం జగన్ మాత్రం పునరాలోచించుకోవాలని సూచించారని తెలుస్తోంది.

భేటీ అనంతరం కూడా బాలినేని రాజీనామాకే కట్టుబడి ఉన్నారు. కోఆర్డినేటర్‌గా ఉండలేనని సిఎంకు చెప్పానని, తదుపరి ఏమిటన్నది ఆయనే నిర్ణయం తీసుకుంటారని 'ప్రజాశక్తి'తో బాలినేని అన్నారు. భేటీ అనంతరం తిరిగి హైదరాబాద్‌కు వెళ్లారు. బాలినేని రాజీనామా నిర్ణయానికే కట్టుబడి ఉన్నందున పార్టీ వర్గాల్లోనూ భవిష్యత్తు రాజకీయాలపై ఆందోళన వ్యక్తమవుతోంది. ఆయనను నమ్ముకుని పార్టీలో కొనసాగుతున్న అత్యంత సన్నిహిత వర్గీయులు కూడా బాలినేని నిర్ణయంపై అయోమయంలో పడ్డాయి. ఇప్పటికే పలువురు నేతలు ఆయనతో మాట్లాడారు. రాజీనామా ఎందుకు చేయాల్సి వచ్చిందో కూడా బాలినేని వారికి వివరిస్తున్నారు. జిల్లాలో పార్టీ బాధ్యతలు, అన్ని వ్యవహారాలూ బాలినేనికి అప్పగించాలని జిల్లాలో పార్టీ నేతలు భావిస్తున్నారు. దీనిపై సిఎం జగన్ ఏ నిర్ణయం తీసుకుంటారనేదీ చూడాల్సి ఉంది.

డిఎస్‌సి-98 క్వాలిపై అభ్యర్థులకు ఉద్యోగాలివ్వాలి

- రాష్ట్రంలో పలుచోట్ల ఆందోళనలు

ప్రజాశక్తి-యంత్రాంగం

డిఎస్‌సి -1998లో అర్హత సాధించిన అభ్యర్థులందరికీ ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కెవిపిఎస్, 1998 డిఎస్‌సి పోస్టుల సాధన పోరాట కమిటీ ఆధ్వర్యాన రాష్ట్రంలో పలుచోట్ల మంగళవారం ఆందోళనలు జరిగాయి. డిఎస్‌సి-98 సర్టిఫికెట్లు పరిశీలన చేసిన వారందరికీ ఉద్యోగాలు ఇవ్వాలని, రిజర్వేషన్లు పాటించాలని నినదించారు. అనంతరం అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. గుంటూరు కలెక్టరేట్ వద్ద ధర్నాలో కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి, 1998 డిఎస్‌సి పోరాట కమిటీ కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి మాట్లాడుతూ.. డిఎస్‌సి-98లో క్వాలిఫై అయిన అభ్యర్థులకు రోస్టర్ విధానం, రిజర్వేషన్లను పరిగణలోకి తీసుకుని వారికి న్యాయం చేయాలని కోరారు. అనంతరం జాయింట్ కలెక్టర్ రాజకుమారికి వినతిపత్రం అందజేశారు. కృష్ణా జిల్లా మచిలీపట్నంలోని ధర్నా చౌక్ వద్ద పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ డిఎస్‌సి అభ్యర్థుల ఎంపికలో రిజర్వేషన్లు పాటించకపోవడం వల్ల ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. వెంటనే రిజర్వేషన్లను పరిగణలోకి తీసుకోవాలని కోరారు. ధర్నాకు సంఘీభావంగా ధర్నాలో కెవిపిఎస్ ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి సిహెచ్ నటరాజ్ పాల్గొన్నారు. కర్నూలు రాజ్‌విహార్‌లోని అంబేద్కర్‌భవన్ నుండి కలెక్టరేట్ వరకు ప్రదర్శన నిర్వహించి, గాంధీ విగ్రహం ముందు ధర్నా చేశారు. ధర్నాలో కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి.ఆనంద్ మాట్లాడుతూ అర్హత సాధించిన అభ్యర్థులకు ముఖ్యమంత్రి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పోరాట కమిటీ రాష్ట్ర నాయకులు శ్రీనివాసులు, రంగస్వామి పాల్గొన్నారు. ఏలూరు డిఇఒ కార్యాలయం వద్ద, ప్రకాశం జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నాలు చేశారు. అనంతరం డిఆర్‌ఒలను కలిసి వినతిపత్రాలు అందజేశారు.

గుంటూరు కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న అభ్యర్థులు

యువత రాజకీయాల్లో రావాలి

- మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు

డాక్టర్ సుచిత్ర ఎల్లాను సన్మానిస్తున్న వెంకయ్యనాయుడు, తదితరులు

ప్రజాశక్తి-గుంటూరు

డాక్టర్ కోడెల శివప్రసాదరావు స్ఫూర్తితో యువత రాజకీయాల్లోకి రావాలని, రాజకీయాల్లో దిగజారుతున్న విలువలను కాపాడాలని మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు అన్నారు. కోడెల జయంతిని పురస్కరించుకొని గుంటూరు ఇన్నర్ రింగురోడ్డులోని శ్రీ కన్వెన్షన్‌లో డాక్టర్ కోడెల శివప్రసాదరావు విశిష్ట సేవా పురస్కారాల ప్రదానోత్సవం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకయ్యనాయుడు పాల్గొని పలువురికి పురస్కారాలు ప్రదానం చేశారు. వైద్య, వినోద రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న ప్రముఖ వైద్యులు, పద్మభూషణ్ డాక్టర్ సుచిత్ర ఎల్లా, పద్మభూషణ్ డాక్టర్ కృష్ణ ఎల్లా, పద్మశ్రీ డాక్టర్ బ్రహ్మానందం, పద్మశ్రీ డాక్టర్ గోపాలకృష్ణ గోఖలేకు అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో శత్రుభావన పెరుగుతోందని, ఇది మంచిది కాదన్నారు. బూతులు మాట్లాడే నాయకులకు ప్రజలు పోలింగ్ బూత్‌లో వైద్యం చేయాలన్నారు. రాజకీయాల్లో కులం, ధనం కాకుండా గుణం ముఖ్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్, జస్టిస్ భవానీప్రసాద్, నాబార్డ్ మాజీ చైర్మన్ కోటయ్య, కోడెల కుమారుడు డాక్టర్ శివరామకృష్ణ, గోరంట్ల పున్నయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.

3 రోజులపాటు పిడుగులతో కూడిన వర్షాలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

దక్షిణ అంతర్గత కర్ణాటకను ఆనుకుని తమిళనాడు మీదుగా ద్రోణి కొనసాగుతుందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టరు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేర్కొన్నారు. ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో మరో మూడు రోజులపాటు పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు వ్యవసాయ పనుల్లో తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే సమయంలో చెట్ల కింద నిలబడవద్దని విజ్ఞప్తి చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం 6 గంటల వరకు గుంటూరు జిల్లా తాడేపల్లి మండలంలో 79 మిల్లీమీటర్లు అధిక వర్షపాతం నమోదైనట్లు తెలిపారు. ఈ నెల 3న శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని, మిగతా జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు పడే అవకాశముందని విపత్తుల నిర్వహణశాఖ పేర్కొంది. ఈ నెల 4న పార్వతీపురం మన్యం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, ఏలూరు, కృష్ణా, గుంటూరు, బాపట్ల, అనంతపురం జిల్లాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని, మిగతా జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు పడే అవకాశమున్నట్లు ఆ శాఖ పేర్కొంది. ఈ నెల 5న పార్వతీపురం మన్యం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, ఏలూరు, చిత్తూరు, అన్నమయ్య, శ్రీసత్యసాయి జిల్లాల్లో ఒక మోస్తారు వర్షాలు పడే అవకాశమున్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.

వర్షబాధిత రైతులను ఆదుకోవాలి

- ప్రభుత్వానికి సిపిఎం విజ్ఞప్తి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రెండు రోజులుగా రాష్ట్ర మంతటా కురిసిన కుండపోత వర్షాల వల్ల లక్షల హెక్టార్లలో పంట నష్టం జరిగిందని, పంట పూర్తయి కళ్లాల్లో వున్న ధాన్యం పూర్తిగా తడిసిపోయిందని, తక్షణమే రాష్ట్రప్రభుత్వం స్పందించి పంట నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారంతోపాటు, పంట పెట్టుబడి సహాయం (ఇన్‌పుట్ సబ్సిడీ), క్రాప్ ఇన్సూరెన్సు చెల్లించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు మంగళవారం ప్రకటన విడుదల చేశారు. అత్యధిక వర్షపాతం వల్ల 14 జిల్లాలో సుమారు నాలుగు లక్షల ఎకరాల్లో వివిధ పంటలు నష్టపోయాయని, ఎన్‌టిఆర్, కృష్ణా, నంద్యాల, ఉభయ గోదావరి, అనంతపురం, అంబేద్కర్ కోనసీమ, ఏలూరు, శ్రీకాకుళం, ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లో పంటల నష్టం అధికంగా వుందని తెలిపారు. వరి, మొక్కజొన్న, రాగి, వేరుశెనగ, నువ్వులు, పత్తి, మిరప, పసుపు, టమోటా పంటలు తీవ్రంగా పెద్దఎత్తున దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో రెండు లక్షల ఎకరాల్లో సాగు చేసిన వరి పంట నష్టపోగా, ఏలూరు జిల్లాలో 13 వేల టన్నుల ధాన్యం కళ్లాల్లో తడిసిపోయినట్లు అధికారులు ప్రకటించారని వివరించారు. కోనసీమ జిల్లాలో పదివేల ఎకరాల్లో వరి పంట తడిసిపోయిందని, కృష్ణా జిల్లాలో 28 వేల క్వింటాళ్ల పసుపు పంట నష్టపోయిందని, ఎన్‌టిఆర్ జిల్లాలో 56 ఎకరాల్లో పంటలు నష్టం జరిగినట్లు అధికారులు గుర్తించారని తెలిపారు. నంద్యాల జిల్లాలో నాలుగువేల ఎకరాల్లో వరిపంట, మరో రెండు వేల ఎకరాల్లో వివిధ పంటలు దెబ్బతిన్నాయని, అనంతపురం జిల్లాలో 16 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని వివరించారు. దెబ్బతిన్న పంట ఎకరాకు రూ.25 వేలు నష్టపరిహారం రైతులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. వాస్తవ సాగుదారులైన కౌలురైతులకు కార్డులతో నిమిత్తం లేకుండా పరిహారం అందేట్లు చర్యలు చేపట్టాలని కోరారు. కోట్ల రూపాయల విలువైన ఉద్యానపంటలు నష్టపోయాయని, మామిడి, బొప్పాయి, అరటి, చీనీ నిమ్మ, దానిమ్మ, మునగ, తమలపాకు తోటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. కొన్ని ప్రాంతాల్లో కురిసిన వడగండ్ల వర్షానికి ఉద్యానపంటలు పూర్తిగా నష్టపోయాయని, ఉద్యానవన పంటలకు ఎకరాకు రూ.50 వేలు పరిహారం చెల్లించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రైతులను, కౌలు రైతులను ఆదుకోవడానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

సర్కారు నిర్లక్ష్యం వల్లే రైతులకు నష్టం : సిపిఐ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే రైతులు అకాల వర్షాలకు తీవ్రంగా నష్టపోయారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ విమర్శించారు. రైతుల వద్దనున్న పంట ఉత్పత్తులను ప్రభుత్వం సకాలంలో కొనుగోలు చేసి వుంటే ఈ నష్టం వాటిల్లేది కాదని పేర్కొన్నారు. కృష్ణా జిల్లాలో దెబ్బతిన్న పంటలను ఎపి రైతు సంఘం నాయకులతో కలిసి మంగళవారం ఆయన పరిశీలించారు. పెనుమలూరు మండలం పెద్దపులిపాక గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా కళ్లాల్లో తడిచిన ధాన్యాన్ని, పొలాల్లో దెబ్బతిన్న పంటలను పరిశీలించి, రైతులతో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రస్తుతం కురుస్తున్న అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారంతోపాటు పంటల బీమాను రైతులకు చెల్లించాలని రామకృష్ణ డిమాండ్ చేశారు. పసుపు రైతులకు ఎకరాకు రూ.లక్ష, మొక్కజొన్నకు రూ.40 వేలు చొప్పున నష్టపరిహారంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. దెబ్బతిన్న పంటల వివరాలను కేంద్రప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైతులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

యాప్‌లో లబ్ధిదారుల వీడియోల అప్‌లోడ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ పథకాలను పొందిన లబ్ధిదారులను ప్రభుత్వం వీడియోలు తీయించి ప్రత్యేక యాప్ ద్వారా అప్‌లోడ్ చేయనుంది. ఇందుకోసం సుమారు 13 వేలమంది సెక్రటేరియట్ ఉద్యోగులకు ఆయా జిల్లాల్లో శిక్షణ కార్యక్రమాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందుకు సంబంధించి గ్రామ, వార్డు సచివాలయాల శాఖ ఆయా జిల్లాల కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేసింది. లబ్ధిదారుల లబ్ధిపొందామనే అభిప్రాయాలతో వీడియోలు తీసే బాధ్యతను గ్రామ వాలంటీర్లకు ప్రభుత్వం అప్పజెప్పింది. ఇందుకు సంబంధించి శిక్షణను ఈ నెల 9 వరకు ప్రభుత్వం ఇస్తుంది.

రోజుకు 4 జిల్లాలు.. 13వేల మందికి శిక్షణ

రోజుకు నాలుగు జిల్లాలకు సంబంధించిన సెక్రటేరియట్ ఉద్యోగులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మే 2న అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, అనంతపురం, అన్నమయ్య జిల్లాల్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. 3న బాపట్ల, చిత్తూరు, తూర్పుగోదావరి, ఏలూరు జిల్లాల్లో, 4న గుంటూరు, కాకినాడ, ఎన్‌టిఆర్, పల్నాడు జిల్లాలు, 6న పార్వతీపురం మన్యం, ప్రకాశం, నెల్లూరు, శ్రీసత్యసాయి జిల్లాలు, 8న శ్రీకాకుళం, తిరుపతి, విశాఖపట్నం, విజయనగరం, 9న పశ్చిమగోదావరి, వైఎస్‌ఆర్ జిల్లాల్లో ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

మత్స్యకార భరోసాలో కోతలు!

మొదటిపేజీ తరువాయి

అమలు చేస్తున్న ఏ సంక్షేమ పథకం ద్వారా లబ్ధి పొంది ఉండకూడదని పేర్కొంది. మత్స్యకార పింఛను ప్రభుత్వం సంక్షేమ పథకం కిందకే రావడంతో అటువంటి మత్స్యకారులను వేటలో ఉన్నా అనర్హులను చేసింది. వీటితోపాటు రేషన్ కార్డు పొందేందుకు ఉన్న అర్హతలనే మత్స్యకార భరోసాకు ప్రామాణికంగా తీసుకుంది.

మే మూడో వారంలో చెల్లింపు

చేపల వేట నిషేధ పరిహారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా గత నెల 17న ఒకేసారి ఎన్యుమరేషన్ చేపట్టారు. డేటాను క్రోడీకరించి ప్రాథమికంగా అర్హుల జాబితాను రూపొందించి అభ్యంతరాల కోసం గత నెల 29న సచివాలయాల్లో ప్రదర్శించారు. అభ్యంతాలను మత్స్య శాఖాధికారులు బుధవారం స్వీకరించి తుది జాబితాలను రూపొందించి కలెక్టర్ల ఆమోదం తర్వాత ప్రభుత్వానికి నివేదించనున్నారు. రాష్ట్ర స్థాయిలో జాబితాలను పరిశీలించిన తర్వాత మత్స్యకారుల వేలిముద్రలు తీసుకోనున్నారు. ఇవన్నీ పూర్తయిన తర్వాత మే మూడో వారంలో మత్స్యకారుల ఖాతాలో డబ్బులు జమ చేయనున్నట్లు సమాచారం.

పెరుగుతున్న నష్టాలు

మొదటిపేజీ తరువాయి

ఉంది. వర్షాల నేపథ్యంలో ఇరిగేషన్ అధికారులు పిబిసి, గోదావరి కాలువల ద్వారా పంట పొలాలకు వెళ్లే కాల్వలకు నీటి సరఫరాను నిలుపుదల చేశారు. కృష్ణా జిల్లాలోని పలు ప్రాంతాల్లో మొక్కజొన్న, జొన్న, పసుపు, వరి పంటలు నీట మునిగాయి. 23,380 టన్నుల పసుపు పంట తడిచిపోయింది. పండిన పసుపు పంటలో అత్యధిక భాగం 1,13,831 క్వింటాళ్లు పొలాల్లో, ఇళ్ల వద్ద నిల్వ ఉంచారు. వర్షానికి తడిచిన పసుపు కుళ్లిపోయి పనికిరాకుండా పోతోందని రైతులు ఆందోళన చెందుతున్నారు. 1,875 టన్నుల మొక్కజొన్న నీటిపాలైంది. టార్పాలిన్లు కప్పి ఉంచిన మొక్కజొన్నకు నీటి చెమ్మ తగిలి నాణ్యత దెబ్బతింటోంది. పొలాల్లో కోతకు సిద్ధంగా ఉన్న 250 ఎకరాల్లో మొక్కజొన్న, 300 ఎకరాల్లో జొన్న నేలవాలింది. పెనమలూరు, కంకిపాడు, గన్నవరం తదితర మండలాల్లో 300 ఎకరాల్లో వరి నేలవాలినట్లు వ్యవసాయ శాఖ ప్రాథమిక అంచనా వేసింది. జిల్లాలో 8,708 ఎకరాల సముద్ర తీర ప్రాంత భూముల్లో ఏటా సగటున 3.15 లక్షల టన్నుల ఉప్పు దిగుబడులు వస్తున్నాయి. ఉప్పు మళ్లల్లో వర్షపు నీరు చేరడంతో ఈ ఏడాది దిగుబడి గణనీయంగా తగ్గనుందని రైతులు వాపోతున్నారు. విజయవాడలో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షంతో రహదారులన్నీ జలమయయ్యాయి. వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. గంటల తరబడి ట్రాఫిక్ స్తంభించింది. ఎన్‌టిఆర్ జిల్లా కంచికచర్ల-మధిర రహదారి పూర్తిగా ధ్వంసమై కోతకు గురైంది. పల్నాడు జిల్లాలోని కొన్ని మండలాల్లో భారీగా, మరికొన్ని మండలాల్లో మోస్తరుగా వర్షం కురిసింది. కళ్లాల్లో ఆరబోసిన మిర్చి తడిసిపోయింది. వరి, జొన్న, మొక్కజొన్న, మిర్చి పంటలకు అధికంగా నష్టం జరిగింది. గుంటూరు జిల్లాలో మోస్తరుగా వర్షం కురిసింది. మిర్చి, మొక్కజొన్న పంటలకు నష్ట వాటిల్లింది. ప్రత్తిపాడు మండలంలో అకాల వర్షాలకు తడిచిపోయిన, దెబ్బతిన్న మిర్చి, మొక్కజొన్న పంటలను ఎపి రైతు సంఘం గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు పాశం రామారావు తదితరులు పరిశీలించారు. రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రకాశం జిల్లాలో మార్కాపురం, యర్రగొండపాలెం, త్రిపురాంతకం మండలాల్లో ఓ మోస్తరు వర్షం కురిసింది. అనంతపురం జిల్లాలోని ఎనిమిది మండలాల్లోని 34 గ్రామాల పరిధిలో 950 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు వ్యవసాయ శాఖాధికారులు అంచనా వేశారు. ఇందులో వరికి 705 ఎకరాలు, పత్తి 12.5 ఎకరాలు, మొక్కజొన్న 122.5 ఎకరాలు, వేరుశనగ 22.5 ఎకరాలు, కొర్రలకు 37.5 ఎకరాల్లో నష్టం వాటిల్లినట్లు నివేదికలు తయారు చేశారు.

అవుకులో ఆగిన రిజిస్ట్రేషన్లు

నంద్యాల జిల్లా అవుకు పట్టణంలో ఏకధాటిగా నాలుగు గంటల పాటు వర్షం కురిసింది. దీంతో, శిథిలావస్థలో ఉన్న సబ్ రిజిస్టార్ కార్యాలయం పైకప్పు నుండి నీరు కారింది. కార్యాలయంలో అడుగు మేర వర్షపు నీరు నిలిచింది. రికార్డులు, కంప్యూటర్లు తడవకుండా ప్లాస్టిక్ పట్టాలు కప్పి ఉంచారు. రిజిస్ట్రేషన్ సేవలను అధికారులు నిలిపివేశారు.

సింగిల్ బిడ్లకు ఓకే

- పర్యాటక శాఖలో కీలక నిర్ణయం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

పర్యాటక శాఖలో పనులకు సింగిల్ బిడ్లను కూడా ఆమోదించేందుకు నిర్ణయించడం చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా ఒకే బిడ్ దాఖలైన సమయంలో మళ్లీ టెండర్లు ఆహ్వానించడం ఆనవాయితీగా వస్తున్నప్పటికీ, అధికారులు ఈసారి ఒకే బిడ్‌కు ఆమోదముద్ర వేయడం విశేషం. వాటర్ స్పోర్ట్స్, అడ్వెంచర్ స్పోర్ట్స్ వంటి 50 ప్రాజెక్టులకు బిడ్లు ఆహ్వానించగా, 29 ప్రాజెక్టులకు ఒకే బిడ్ చొప్పున దాఖలు కావడం గమనార్హం.

రాష్ట్ర వ్యాప్తంగా పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు నదులు, కాలువలు, ఇతర జల ప్రాంతాల్లో వాటర్ స్పోర్ట్స్‌తోపాటు, సాహస క్రీడలు, ట్రెక్కింగ్ వంటివి ఏర్పాటుచేసేందుకు బిడ్లు గతేడాది అక్టోబరులో ఆహ్వానించారు. ఇందులో వాటర్ స్పోర్ట్స్‌కు 38 బిడ్లు దాఖలుకాగా, ట్రెక్కింగ్‌కు రెండు, ఇతర క్రీడలకు పది బిడ్లు దాఖలయ్యాయి. వీటికి సంబంధించి డిసెంబర్‌లో సాంకేతిక, ఆర్థిక బిడ్ల వివరాలను పరిశీలించారు. అయితే వీటిల్లో 21 అంశాలకు ఒకటి కన్నా ఎక్కువ బిడ్లు దాఖలుకాగా, 29 అంశాలకు ఒక్కొక్కటి మాత్రమే దాఖలయ్యాయి. అనేక ప్రాంతాలు జనాదరణ తక్కువగా ఉండేవి, మారుమూల ప్రాంతాల్లో ఉన్నవి కావడంతోనే ఎక్కువ బిడ్లు దాఖలు కాలేదని అధికారులు చెబుతున్నారు. ఈ కారణంగా ఒకటే బిడ్ వచ్చిన వాటిని ఆమోదించాలని పర్యాటకాభివృద్ధి సంస్థ ఎమ్‌డికి సంబంధిత అధికారులు నివేదిక సమర్పించారు. దీనిని అధ్యయనం చేసిన సంస్థ కూడా సింగిల్ బిడ్ దరఖాస్తుదారులకు అనుమతులు ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది.

ఎన్యుమరేషన్ రహస్యం

- ప్రాథమిక అంచనాలకు స్వస్తి
- లబ్ధిదారులు ఖరారయ్యాకే వెల్లడి
- పంట నష్టాలపై సర్కారు తీరు

గుంటూరు జిల్లా ప్రత్తిపాడులో కళ్లంలో తడిచిన మిర్చిని పరిశీలిస్తున్న రైతు సంఘం, వ్యకాస నాయకులు పాశం రామారావు, ఈమని అప్పారావు తదితరులు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

విపత్తులొచ్చిన సందర్భాల్లో పంట నష్టాలను ప్రభుత్వం అంచనా వేయడం తెలిసిందే. పక్కాగా నష్టాల సమాచారం సేకరించాక నిబంధనలననుసరించి రైతులకు పరిహారం చెల్లిస్తారు. ప్రస్తుతం ఈ ప్రక్రియలో పారదర్శకత లోపిస్తోంది. అంతా గుంభనంగా సాగుతోంది. ప్రభుత్వం 'ఏ సీజన్‌లో నష్టాలకు ఆ సీజన్‌లోనే పరిహారం' అన్నాక అంచనాల్లో రహస్యం రాజ్యమేలుతోంది. పరిహారం అందుకొనే వరకు లబ్ధిదారుల జాబితాల్లో తమ పేరుందో లేదో రైతుకు తెలీనంత సీక్రెసీ అమలవుతోంది. పరిహారం కోసం ప్రభుత్వం వెచ్చించే నిధుల ఆదా కోసమే గూఢచారి సినిమాల్లో మాదిరి మిస్టరీ కొనసాగుతోందని ఆరోపణలొస్తున్నాయి. సాధ్యమైన మేరకు ఎన్యూమరేషన్ స్థాయిలోనే లబ్ధిదారుల ఏరివేతలు, కోతలు జరుగుతున్నాయి. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్, మేలో రాష్ట్రంలో పలు జిల్లాల్లో కురిసిన అకాల వర్షాలకు పంటలు నష్టపోయి రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. నష్టం అంచనాలపై వ్యవసాయ, ఉద్యానవన, తదితర శాఖల సిబ్బంది క్షేత్ర స్థాయిలో పర్యటించి తయారు చేసే ఎస్టిమేషన్స్ నర మానవుడికి తెలియనీయల్లేదు. లబ్ధిదారుల ఎంపిక ఖరార య్యాకే సమాచారం బయట పెట్టాలన్న ప్రభుత్వ ఆదేశాలున్నాయి.

సుమారు లెక్కల్లేవు

తుపాన్లు, భారీ వర్షాలు, వరదలు, వడగండ్ల వానలు కురిసిన వెంటనే ఊళ్లలో అధికార యంత్రాంగం చూపుతో ప్రాథమిక అంచనాలు వేసి జిల్లా, రాష్ట్ర స్థాయికి పంపడం ఆనవాయితీ. తర్వాత నిదానంగా ఎన్యుమరేషన్ చేపడతారు. ప్రాథమిక స్థాయి అంచనాలలో ప్రభుత్వానికి నష్టం తీవ్రత తెలిసొస్తుంది. ప్రాథమిక సమాచారంతోనే కేంద్రానికి అత్యవసర సహాయం అర్థిస్తూ విజ్ఞాపనలు పంపుతారు. ప్రభుత్వం ఆ ఆనవాయితీకి స్వస్తి పలికింది. ఎన్ని రోజులైనా సరే, అంచనాల్లో స్పష్టత వచ్చాకనే, నష్టం సమాచారం బయట పెట్టాలన్నది సర్కారు హుకుం. దాంతో తుది లెక్కలు వచ్చే వరకు నష్టం తీవ్రత బయట పడకుండా జాగ్రత్త పడుతున్నారు. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ చెల్లింపు ఎప్పుడు చేసేదీ, అందుబాటులో నిధుల లభ్యత, అందుకు తగ్గట్టు లబ్ధిదారులు.. ఇవన్నీ బేరీజు వేసుకున్నాకనే లబ్ధిదారుల జాబితాలు రెడీ అవుతున్నాయి. ఇ-క్రాప్ నిబంధన వలన ప్రాథమిక అంచనాలు వేయట్లేదని సమాచారం. ఇ-క్రాప్‌లో ఎక్కితేనే పరిహారం ఇస్తున్నందున, ముందస్తు అంచనాలు ప్రకటించాక, తుది లెక్కల్లో ఇ-క్రాప్ చేయని పొలాలను పరిహారం నుంచి తొలగిస్తే విస్తీర్ణంలో ఇబ్బందులొస్తాయని చెబుతున్నారు.

అపార నష్టం

మార్చిలో కురిసిన వర్షాలపై ఇప్పటికీ నష్టం అంచనాలు తేల్లేదు. ఏప్రిల్ 23 నుంచి వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. మరో రెండు మూడు రోజులు కోస్తా, రాయలసీమలో వానలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నెలలో తుపాన్ ఉంటుందంటున్నారు. కాగా మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు, ఈదురుగాలులకు వరి, మొక్కజొన్న, మిరప. పసుపు, అరటి, మామిడికి నష్టం జరిగింది. ధాన్యం, మొక్కజొన్న అయితే కోశక తడిచి మొలకలొస్తున్నాయి. కోసి ఆరబెట్టిన పంటలకు ఇన్‌పుట్ సబ్సిడీ లేదని ఎన్యుమరేషన్‌లో నమోదు చేయట్లేదు. మామిడి కాయలు నేల రాలినా పరిహారం రాదంటున్నారు. ఎక్కడైనా చెట్లు పూర్తిగా పడిపోతే అరాకొర సాయం ఇస్తామంటున్నారు.

గోఫస్ట్ ఎయిర్‌లైన్స్ దివాళా

ముంబయి : బడ్జెట్ విమానయాన సంస్థ గోఫస్ట్ ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుంది. వాడియా గ్రూప్ యాజమాన్యంలోని ఆ సంస్థ నిధుల కొరతతో రెండు రోజుల పాటు విమాన సేవలను నిలిపివేస్తున్నట్టు ప్రకటించింది. మే 3, 4 తేదీల్లో విమానాలను రద్దు చేశామని గోఫస్ట్ సిఇఒ కౌశిక్ ఖోనా మంగళవారం తెలిపారు. నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్‌టి) ముందు స్వచ్ఛంద దివాలా పరిష్కార ప్రక్రియకు దరఖాస్తు చేసినట్లు వెల్లడించారు.

ADITYA BIRLA CAPITAL — **ఆర్థిక పెట్టుబడుల రక్షిత సలహా**

ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు: ఇండియన్ రాయన్ కాంపౌండ్, వెరావల్, గుజరాత్ 362266.
శాఖ కార్యాలయం: ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నం.40-2-5ఏ, సి.వి.ఆర్ చాంబర్, 6వ అంతస్తు, కళానికేతన్ ప్రక్కన, ఎం.జి.రోడ్, విజయవాడ-520010.
1.ఎబిహెచ్‌ఎఫ్ఎల్: అధీకృత అధికారి, శ్రీ ఎం. వసంత్, సంప్రదించాల్సిన నం.+91 8939943443, చిరాగ్ లోఖండే-9773758208.
2. వేలం సర్వీస్ ప్రొవైడర్ (ఏఎస్‌పి) మెసర్స్ గ్లోబ్ టెక్ ఇన్ఫోసిస్టం ప్రైవేట్ లిమిటెడ్-శ్రీ.సమీర్ చక్రవర్తి; సంప్రదించాల్సిన నం.+91 9810029933, +91 1244470855, ఇ మెయిల్ : CARE@BestAuctionDeal.com

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద, స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి, రుణగ్రహీతలు మరియు హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్/సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధీకృత అధికారి, రుణగ్రహీతల పేరు **మిత్ర మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్, మధుసూధన శర్మ మాగంటి, మరియు మాగంటి సుబ్రమణ్యం** పేరున ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్/సెక్యూర్డ్ క్రెడిటర్‌కు బకాయిగా, **రూ.5,44,93,035.29/- (ఐదు కోట్ల నలభై నాలుగు లక్షల తొంభై మూడు వేల ముప్పై ఐదు రూపాయల ఇరవై తొమ్మిది పైసలు మాత్రమే)** రికవరీ కోసం **20.05.2023** నాటికి మరియు తదుపరి చార్జీలు మరియు దానిపై వ్యయాలతో "ఏది ఎక్కడ ఎలా ఉన్నది అది అక్కడ అలాగే" ప్రాతిపదికన వేలం ద్వారా అమ్మకానికి పెట్టబడుతుంది.

రిజర్వు ధర **రూ.5,75,00,000/- (ఐదు కోట్ల డెభై ఐదు లక్షల రూపాయలు మాత్రమే)** మరియు ధరావత్తు (ఇఎండి) **రూ.57,50,000/- (యాభై ఏడు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే)** ధరావత్తు డిపాజిట్‌చేయుటకు చివరి తేదీ **19.05.2023** సదరు ఆస్తిని పరిశీలించు తేదీ **17.05.2023**న **ఉ.11:00గం.ల నుండి సా.04:00గం.ల** మధ్య గా నిర్ణయించబడినది.

స్థిరాస్తి వివరణ

ఆంధ్రప్రదేశ్ 520010, కృష్ణాజిల్లా, విజయవాడ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, పటమట, సిద్ధార్థ నగర్ వద్ద ఉన్న మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ పంచాయతీ డోర్/ఇంటి నం.15-14, డో.నం.60-4-4, ఎస్‌వై.నం.18/1 లో మూల్యాంకనం నం.1665 (కొత్త), 1109 (పాత), వార్డు నం.35/4, కొలిచే 535.92 చ.గ.లు. లేదా 448.10 చ.మీ.లు., మరియు హద్దులు: తూర్పు: 33'-0" వెడల్పు మున్సిపల్ రోడ్డు, పడమర: సిద్ధార్థ కాలేజీ కి చెందిన ఆస్తి, ఉత్తరం: హౌ.నం.60-4-5, దక్షిణం: 60-4-3. అమ్మకం యొక్క వివరణాత్మక నియమ& నిబంధనల కొరకు, దయచేసి ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్/సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క వెబ్‌సైట్ అనగా., https://homefinance.adityabirlacapital.com- సర్ఫేసీ యాక్ట్ క్రింద వేలం కొరకు ఆస్తులు లేదా https://BestAuctionDeal.com లో ఇవ్వబడిన లింకును పరిశీలించండి.

తేది: 03.05.2023 — **అధీకృత అధికారి,**
ప్రదేశం: విజయవాడ — **ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.**

Chola Enter a better life

చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పోరేట్ కార్యాలయం: 1వ అంతస్తు, 'దేర్ హౌజ్', నెం.2, ఎన్.ఎస్.సి బోస్ రోడ్, చెన్నై -600001.

స్వాధీనత నోటీసు (స్థిరాస్తి కొరకు) [(అనుబంధం IV) రూల్ 8(1)]

ఏదైతే, మెస్సర్స్ చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువసంతకందారుడు, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద అధికారాలు అధ్యాయనం చేస్తూ, సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోపట దానిపిమ్మట వడ్డీ & సదరు నోటీసులో పేర్కొన్న మొత్తం తిరిగిచెల్లించుటకు రుణగ్రహీతలు (పేరులు & చిరునామా దిగువన పేర్కొనబడినాయి) పిలుస్తూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద దిగువ పేర్కొన్న తేదిన డిమాండ్ నోటీసు జారీచేయబడింది.రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగిచెల్లించుటలో విఫలమైనారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువుతూ చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద నా అధికారాలు అధ్యాయనం చేస్తూ ఇక్కడ దిగువ వివరించిన ఆస్తిని దిగువసంతకందారుడు స్వాధీనపరుచుకోవడమైనదని ప్రత్యేకంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమైనది. ప్రత్యేకంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకాన్నీ హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారు ఇక్కడ క్రింద పేర్కొన్న మొత్తం & దానిపిమ్మట వడ్డీ మెస్సర్స్ చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క చార్జ్‌కు లోబడి జరుపవచ్చును.సెక్యూర్డ్ అసెట్స్ విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు, చట్టంలోని సెక్షన్13 యొక్క సబ్-సెక్షన్ 8 నిబంధనలు అహ్వానించడమైనదని రుణగ్రహీతలు శ్రద్ధ వహించగలరు.

క్ర.సం	రుణగ్రహీత/లు పేరు మరియు చిరునామా & రుణ ఖాతా నెంబర్	డిమాండ్ నోటీసు తేది	బాకీపడిన మొత్తం	స్వాధీనతా ఆస్థి వివరణ	స్వాధీనతా తేది
1.	**రుణ ఖాతా నెం(లు): X0HLGUT00002643155 రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీత 1. సిరికోటి కృపాజ్యోతి, 2. సిరికోటి సూరిబాబు, ఇరువురి నివాసం:** డోర్ నెం. 19-15-130/ఎ, ఐపిడి కాలనీ, 4వ లైన్ సంగడిగుంట, గుంటూరు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ 522003.	20.02.2023	**20.02.2023** నాటికి **రూ.28,86,856/-** (ఇరవై ఎనిమిది లక్షల ఎనభై ఆరు వేల ఎనిమిది వందల యాభై ఆరు రూపాయలు మాత్రమే)	గుంటూరు జిల్లా, గుంటూరు ఉపజిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధిలోని గుంటూరు సిటీ, సంగడిగుంట, ఇందిర ప్రియదర్శిని కాలనీ, 3 మరియు 4 లైన్ ఎదురు, గుంటూరు గ్రామం వద్ద ఉన్న ఆస్తి మొత్తం ఆ భాగం మరియు పార్శిల్ డో.నం.1169/ఏ1, బయటకు ఏసి. 2-51 సెంట్లు., అందులో ఉత్తరం వైపు ఏసి. 1-24 సెంట్లు., విస్తీర్ణం 71-5/9 చ.గ.లు., తో ఆర్‌సిసి ఇంటితో మున్సిపల్ పాత మూల్యాంకనం నం.59055/1ఎ, ప్రస్తుత మూల్యాంకనం నం.95568, (డో.నం.15-8-16 వద్ద) తో పాటు విద్యుత్ ఎస్.సి.నం.1111500181058 తో పాటు డిపాజిట్లు, మున్సిపల్ నీటి పంపు కనెక్షన్, లెట్రిన్, బాత్రూం మరియు ఇతర ఫిక్చర్లు మరియు దానిపై ఫిట్టింగులు, హద్దులు: తూర్పు: కాకరపర్తి పద్మావతి యొక్క ఆస్తి 53'-00", దక్షిణం: 23 అడుగుల వెడల్పు రోడ్డు 3'-00", పడమర: సిరికోటి కృప జ్యోతి యొక్క ఆస్తి 27'-06", మరలా దక్షిణం: (సిరికోటి కృపాజ్యోతి) యొక్క ఆస్తి 19'-00", మరలా పడమర: ఉదాట సునీత యొక్క ఆస్తి 25'-06", ఉత్తరం: గూడపాటి చిన్నదుర్గయ్య మరియు ఇతరుల ద్వారా అమ్మబడిన సైట్ 22'-00".	02.05.2023 స్వాధీనత

ప్రదేశం: గుంటూరు/ఆంధ్రప్రదేశ్ — **చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్.**
తేది: 02.05.2023 — **అధీకృత అధికారి**

ICICI Home Finance

కార్పోరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్, అందేరి -కుర్లా రోడ్, అందేరి (ఈస్ట్), ముంబాయి-400059, ఇండియా
శాఖ కార్యాలయం: డో.నం.13-1-54, 1వ అంతస్తు, డా॥ఎన్.వి.రమేష్ కాంప్లెక్స్, రామయ్య వీధి, మెయిన్ రోడ్డు, కాకినాడ-533001

[రూల్ 8(6)కు నిబంధన చూచుట]

స్థిరాస్తుల విక్రయం కొరకు నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నిబంధనతో చదువుతూ ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల విక్రయం కొరకు ఇ-వేలం విక్రయం నోటీసు.సెక్యూర్డ్ క్రెడిటార్‌కు దిగువ వివరించిన తనాఖపెట్టిన/చార్జ్‌చేసిన స్థిరాస్తిని, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క ఆధీకృత అధికారి ద్వారా లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకొని "ఏది ఎక్కడ ఉందో", "ఆ పద్ధతిన" మరియు "ఏదిఏమైనా ఆవిధంగా" విక్రయించబడునని సాధారణ ప్రజానీకం మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇక్కడ నోటీసు ఇవ్వడమైనది, సంక్షిప్త వివరాల ప్రకారం దిగువ ఇవ్వబడినాయి;

క్ర.సం	రుణగ్రహీత(లు)/సహ రుణగ్రహీతలు/హామీదారులు/ చట్టబద్ద వారసులు. లోను ఖాతా నం.	తెలిసిన రుణభారాలతో సెక్యూర్డ్ అస్సెట్(ల) వివరాలు, ఏవైనా	మొత్తం బకాయిలు	రిజర్వ్ ధర/ బయానా మొత్తం	ఆస్థి తనిఖీ తేది మరియు సమయం	వేలం తేది & సమయం
(A)	(B)	(C)	(D)	(E)	(F)	(G)
1.	చెరుకూరి వి రావు (రుణగ్రహీత) చెరుకూరి అనురాధ (సహ రుణగ్రహీత) లోను ఖాతా నం.**NHKKN00001269153**	ప్లాట్ నం.85 ఎపిక్ లిమిటెడ్ లాలా పెద్దాపురం 533434 పెద్దాపురం మండలం పెద్దాపురం ఆంధ్రప్రదేశ్-533439	Rs. 61,95,833/- April 20, 2023	Rs. 1,16,68,014/- / Rs. 11,66,801/-	May 19, 2023 11:00 AM-03:00 PM	May 23, 2023 02:00 PM-03:00 PM

మా వేలం ఏజెన్సీ గ్లోబ్‌టెక్ వెబ్‌సైట్ (**URL Link-https://BestAuctionDeal.com**) మీద ఆన్‌లైన్ వేలం నిర్వహించబడును. 22 మే, 2023న సా.5.00 గం.లలోపు వరకు తదుపరి వడ్డీతో మొత్తం బకాయిలు చెల్లించుటకు తనాఖదారులు/నోటీసు ఇవ్వడమైనది లేకపోతే ఈ సెక్యూర్డ్ అస్సెట్స్ పైన షెడ్యూల్ ప్రకారం విక్రయించబడును.

కాగోరు బిడ్డర్(లు) బయానా (ఇఎండి) ఆర్‌టిజిఎస్/డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) (కాలమ్ ఇ చూచుట) ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, డో.నం.13-1-54, 1వ అంతస్తు, డా॥ఎన్.వి.రమేష్ కాంప్లెక్స్, రామయ్య వీధి, మెయిన్ రోడ్డు, కాకినాడ-533001 లేదా 22 మే, 2023న సా.04:00 గం.లలోపు దాఖలు చేయాలి. దయచేసి గమనించండి, కాగోరు బిడ్డర్(లు) ఒకవేళ పైన పేర్కొన్న సమయం ప్రకారం వారి ఆఫర్ దాఖలు చేయనట్లయితే ఆప్పుడు టెండర్ డాక్యుమెంట్‌ల యొక్క సంతకంచేసిన కాపీ ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, డో.నం.13-1-54, 1వ అంతస్తు, డా॥ఎన్.వి.రమేష్ కాంప్లెక్స్, రామయ్య వీధి, మెయిన్ రోడ్డు, కాకినాడ-533001 లేదా 22 మే, 2023న సా.05:00 గం.లలోపు దాఖలు చేయాలి. బయానా డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్-ఆక్షన్" పేరిట ఏదైనా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి గోదావరి వద్ద చెల్లించాలి.

తనిఖీకి సంబంధించిన ఏదైనా తదుపరి వివరణలకు, వేలం నియమాలు మరియు షరతులు లేదా టెండర్ల దాఖలు, 7021072869 మీద ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ లేదా సేల్ అండ్ మార్కెటింగ్ పాట్నర్ నెక్సెన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌ను దయచేసి సంప్రదించండి.

ఆధీకృత అధికారి ఎలాంటి కారణం చూపకుండా అన్ని బిడ్‌లు లేదా ఏదైనా తిరస్కారం చేసే హక్కు కలదు. విక్రయం వివరాణాత్మక నియమాలు మరియు షరతులు, **https://www.icicihfc.com/** దయచేసి చూడండి..

తేది: 03 మే, 2023 — **ఆధీకృత అధికారి**
ప్రదేశం: పెద్దాపురం — **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**

ప్రతి ఇంటికీ కుళాయి : లోకేష్

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

తాము అధికారంలోకి వచ్చిన మొదటి మూడేళ్లలో ప్రతి ఇంటికి తాగునీటి కుళాయి కనెక్షన్ ఇస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. ఆయన చేపట్టిన యువగళం పాద యాత్ర మంగళవారం కర్నూలు జిల్లా గోనెగండ్ల, కోడుమూరు మండలాల్లో సాగింది. గాజులదిన్నె విడిది కేంద్రం నుంచి ప్రారంభమైన యాత్ర వర్కూరు మీదుగా కోడుమూరు వరకు సాగింది. పలు సంఘాల ప్రతినిధులు లోకేష్‌ను కలిసి సమస్యలను విన్నవించారు. కోడుమూరు బహిరంగ సభలో లోకేష్ మాట్లాడుతూ.. రజనీ కాంత్ సింగిల్‌గా వచ్చి రాజకీయాలు మాట్లాడకుండా వెళ్ళిపోయారని, వైసిపి వాళ్ళు గుంపులుగా వచ్చి హడావిడి చేస్తున్నారని తెలిపారు. ఇంటికి స్టిక్కర్ కాదు.. కరెంట్ బిల్లుకి, చెత్త పన్ను, ఇంటి పన్ను మీదా స్టిక్కర్ వెయ్యాలని జగన్‌కు సవాల్ విసిరారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఏడాది నోటిఫికేషన్ ఇస్తామని, అన్ని జిల్లాల్లో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కోడుమూరు ఎమ్మెల్యే తనను అడ్డుకుంటాం అని అంటున్నారని, దళితులకు సంక్షేమ కార్యక్రమాలను సిఎం రద్దు చేస్తుంటే ఎమ్మెల్యే ఎందుకు అడ్డుకోలేదని ప్రశ్నించారు.

అడహాక్ ప్రమోషన్లు రద్దు

- ఉత్తర్వులు జారీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గ్రేడ్-2 హెచ్‌ఎంలు, స్కూల్ అసిస్టెంట్ల పోస్టులకు సంబంధించిన ప్రమోషన్లు కల్పించేందుకు వీలుగా గతేడాది ఆగస్టులో ఇచ్చిన ప్రమోషన్ గైడ్ లైన్స్‌ను రద్దు చేసినట్లు పాఠశాల విద్యాశాఖ కమిషనరు ఎస్ సురేష్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఉత్తర్వులు జారీ చేశారు. ఇందుకు సంబంధించిన కాపీలను రీజనల్ జాయింట్ డైరెక్టర్స్, అన్ని జిల్లాల విద్యాశాఖాధికారులు, హైకోర్టు గవర్నమెంట్ ప్లీడర్ సర్వీసెస్-3, అన్ని జిల్లాల స్పెషల్ ఆఫీసర్లకు ఉత్తర్వులు పంపారు.

పవన్, చంద్రబాబు కలిసినా కాపులు నమ్మరు : అంబటి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో అక్రమ కేసులు పెట్టి హింసించిన చంద్రబాబును కాపులు నమ్మే పరిస్థితి లేదని, పవన్‌కల్యాణ్ కలిసినా నమ్మరని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. టిడిపి ప్రభుత్వ హయాంలో కాపులపై ఎన్నో కేసులు నమోదు చేయించారన్నారు. కాపు ఉద్యమంలో కాపునేతలపై 69 కేసులు పెట్టించారని తెలిపారు. ముద్రగడ పద్మనాభం, దాడిశెట్టి రాజా వంటి వారిని కేసులతో హింసించారని అన్నారు. ఆ అక్రమ కేసులను కొట్టేయడంతో చంద్రబాబు తట్టుకోలేక పోతున్నారన్నారు.

పాఠశాలల్లో 25 శాతం ప్రవేశాలకు షెడ్యూల్ గడువు పెంపు

- పాఠశాల విద్యాశాఖ కమిషనరు సురేష్‌కుమార్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం ప్రకారం 2023-24 విద్యా సంవత్సరానికి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రైవేటు అన్‌ఎయిడెడ్ (ఐబి/ఐసిఎస్‌ఇ/సిబిఎస్‌ఇ/స్టేట్ సిలబస్) పాఠశాలల్లో 25 శాతం పేద పిల్లలకు ఉచిత ప్రవేశాలు 1వ తరగతి నుంచి కల్పించేందుకు రెండవ విడత దరఖాస్తులు చేసుకునేందుకు వీలుగా గడువు తేదీని పొడిగించినట్లు పాఠశాల విద్యాశాఖ కమిషనరు ఎస్ సురేష్‌కుమార్ తెలిపారు. ఈ నెల 6 నుంచి 15 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. ఈ నెల 15 నుంచి 20 వరకు జిఎస్‌డబ్ల్యుఎస్ డేటా ద్వారా విద్యార్థుల దరఖాస్తు అర్హతను బట్టి నిర్ణయిస్తామన్నారు. 20 నుంచి 22లోగా లాటరీ ఫలితాలు విడుదల చేయడం, పాఠశాలల్లో విద్యార్థుల అడ్మిషన్లు చేసే ప్రక్రియను 24 నుంచి 28వ తేదీ వరకు ఉంటుందన్నారు.

'జగనన్నకు చెబుదాం' కోసం అప్రమత్తం

- గ్రామ, వార్డు సచివాలయాలశాఖ డైరెక్టరు లక్ష్మీశా

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా త్వరలో ప్రారంభం కానున్న 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమం కోసం క్షేత్రస్థాయిలో సిబ్బందిని అప్రమత్తం చేయాలని అధికారులను గ్రామ, వార్డు సచివాలయాలశాఖ డైరెక్టరు లక్ష్మీశా ఆదేశించారు. విజయవాడలోని గ్రామ, వార్డు సచివాలయాలశాఖ ప్రధాన కార్యాలయంలో మంగళవారం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలోకి వచ్చే ఏ అంశాన్నైనా త్వరతగతిన పరిష్కరించేందుకు అన్ని ఏర్పాట్లూ చేయాలని అధికారులను ఆదేశించారు. అర్జీ వచ్చిన ఐదు రోజుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ సమస్య పరిష్కారం కావాలని లక్ష్మీశా సూచించారు.

ఇఒ వేధింపులు భరించలేం

- రేపటి నుంచి కోటప్పకొండ అర్చకుల విధుల బహిష్కరణ

ప్రజాశక్తి - నరసరావుపేట (పల్నాడు జిల్లా)

పల్నాడు జిల్లా కోటప్పకొండ ఆలయ ఇఒ వేధింపులు తాళలేకపోతున్నామని, వీటిని తట్టుకోలేక ఈ నెల 4వ తేదీ నుండి విధులను బహిష్కరిస్తున్నామని ఆలయ అర్చకులు తెలిపారు. ఈ మేరకు లేఖను ఆలయ ఇఒకే సోమవారం అందజేశారు. స్వామివారి కైంకర్యాలకు, ధనానికి భద్రత లేకుండా పోయిందని, ఇది తమను అశాంతి, అభద్రతకు గురి చేస్తోందని లేఖలో పేర్కొన్నారు. ఆలయ సంప్రదాయానికి విరుద్ధంగా ఇఒ వ్యవహరిస్తూ తమను బెదిరించి కార్యక్రమాలు చేయిస్తున్నారని, వీటిని తాము భరించలేకపోతున్నామని తెలిపారు. ఇఒకు లేఖ అందజేసిన వారిలో ఆలయ ప్రధాన అర్చకులు కొండకావూరి వెంకటప్పయ్య గురుకుల్, రంగావజ్ఝుల కిరణ్ కిషోర్ శర్మ ఫణీంద్ర దుర్గా, రామకృష్ణ వేదవ్యాస్, కె.సత్యం, కెవి సుబ్రహ్మణ్యం, ఆలయ సిబ్బంది కొండయ్య, నాగిరెడ్డి, శ్రీనివాసరావు ఉన్నారు. అర్చకుల ఆరోపణలను ఆలయ ఇఒ వేమూరి గోపి ఖండించారు.

విభజన పిటిషన్ల విచారణ సులువు కాదు : సుప్రీం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన పిటిషన్ల విచారణ అంత సులువు కాదని సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ కెఎం జోసెఫ్ వ్యాఖ్యానించారు. రాష్ట్ర విభజన తీరును సవాల్ చేస్తూ తెలంగాణ వికాస కేంద్రంతోపాటు పలువురు మాజీ మంత్రులు, నాయకులు, సంఘాలు దాఖలు చేసిన పిటిషన్లను జస్టిస్ కెఎం జోసెఫ్, జస్టిస్ బివి నాగరత్నతో కూడిన ద్విసభ్య ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టింది. కేసుల విచారణను ఆగస్టు 22కు ధర్మాసనం వాయిదా వేసింది.

ఎఐతో ఐబిఎం ఉద్యోగులకు ముప్పు

- ఐదేళ్లలో 7,800 మందిపై వేటు
- ఆ కంపెనీ సిఇఒ వెల్లడి

న్యూయార్క్ : కృత్రిమ మేధతో అనేక రంగాల్లోని ఉద్యోగులకు పెను ప్రమాదం పొంచి ఉంది. వచ్చే ఐదేళ్లలో తమ సంస్థ దాదాపు 7,800 మంది ఉద్యోగులను తొలగించనుందని టెక్ దిగ్గజం ఐబిఎం చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సిఇఒ) అరవింద్ కృష్ణ వెల్లడించారు. ఆ చోట కృత్రిమ మేధను ఉపయోగించుకోనున్నామన్నారు. మానవ వనరులను ఎఐ ద్వారా భర్తీ చేస్తామని తెలిపారు. ఎఐతో దాదాపు 30 శాతం ఉద్యోగులపై వేటు వేయనున్నామని ఐబిఎం చీఫ్ పేర్కొన్నారు. ఖర్చులను తగ్గించుకోవడంలో భాగంగానే ఆయా కంపెనీలు ఈ దిశగా అడుగులు వేస్తున్నాయి. వ్యయ నియంత్రణలో భాగంగా ఇప్పటికే ఐబిఎం పలు కఠిన నిర్ణయాలు తీసుకుంది. 4,000 మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు జనవరిలో ప్రకటించింది. కొన్ని వ్యాపార విభాగాలకు పూర్తిగా స్వస్తి చెప్పింది. తాజా తొలగింపుల ప్రకటన మంగళవారం పరిశ్రమ వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీసింది. వచ్చే ఐదేళ్ళలో ప్రపంచ వ్యాప్తంగా దాదాపు కోటిన్నర ఉద్యోగాలు ఊడ్చుకుపోనున్నాయని వాల్డ్ ఎకనామిక్ ఫోరం (డబ్ల్యుఇఎఫ్) సోమవారం ఓ రిపోర్టులో హెచ్చరించిన విషయం తెలిసిందే. దీన్ని వాస్తవం చేసేలా ఐబిఎం ప్రకటన చేయడంతో ఐటి ఉద్యోగుల్లో ఆందోళన రేకెత్తించింది. ఇప్పటికే అమెజాన్ కూడా తన మానవ వనరుల విభాగంలో ఉద్యోగులను తొలగించి వారి స్థానంలో ఎఐని వినియోగించడానికి సన్నద్ధమవుతోంది. ఎఐ అమలులో నియంత్రణ చర్యలు ఉండాలని టెస్లా అధినేత ఎలన్ మస్క్, గూగుల్ సిఇఒ సుందర్ పిచాయ్, మైక్రోసాఫ్ట్ బాస్ సత్యా నాదేళ్ల తదితరులు పేర్కొంటున్నప్పటికీ.. పోటాపోటీగా ఆయా టెక్ కంపెనీలు కృత్రిమ మేధపై విస్తృత ప్రయోగాలు చేస్తున్నాయి. మరోవైపు విధుల్లోకి కొత్త ఉద్యోగులను తీసుకోవడాన్ని ఐబిఎం నిలిపివేయనున్నట్లు సమాచారం. ఈ అంశంపై ఆ కంపెనీ ఉన్నతాధికారులకు అర్వింద్ కృష్ణ ఇప్పటికే సూచనలు చేశారని బ్లూమ్‌బర్గ్ రిపోర్ట్ చేసింది. మరోవైపు ఆర్థిక సేవల సంస్థ మోర్గన్ స్టాన్లీ మరోసారి దాదాపు ఐదు శాతానికి సమానమైన తమ 3,000 మంది ఉద్యోగులను ఇంటికి పంపించే అవకాశాలు ఉన్నాయని రిపోర్టులు వస్తున్నాయి. జూన్ ముగింపు నాటికే దీనిపై స్పష్టమైన ప్రకటన వెలువడనుందని సమాచారం.

ఎఐతో మహా ప్రమాదం : గూగుల్ మాజీ ఉన్నతాధికారి

కృత్రిమ మేధ వల్ల మానవాళికి పెను ప్రమాదం పొంచి ఉందని గూగుల్ మాజీ ఉన్నతాధికారి జెఫ్రీ హింటన్ హెచ్చరించారు. ఇంతక్రితం ఆయన గూగుల్ ఎఐ విభాగం బాధ్యతలను చూశారు. గత వారమే రాజీనామా చేసినట్లు ఆయన ఓ ఆంగ్ల పత్రికకు తెలిపారు.

బహిరంగ ప్రకటన
(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్, 2016లోని సెక్షన్ 102 క్రింద)
శ్రీ.టి.జి.ప్రశాంత్ యొక్క రుణదాతలు శ్రద్ధ వహించుట కొరకు

ఇందుమూలంగా ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్, 2016లోని సెక్షన్ 102 క్రింద ప్రచురించిన ప్రకటన ఇవ్వడమేమనగా మెసర్స్ మెసర్స్ బ్లాసమ్ ఆయిల్ అండ్ ఫ్యాట్స్ లిమిటెడ్‌కు పొడగించిన వ్యక్తిగత హామీదారు కొరకు ఐబిసిలోని సెక్షన్95 క్రింద స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాచే దాఖలుచేసిన ఆర్డర్ సిపి(ఐబి)నెం.257/95/హెచ్‌డిబి/ 2022 ఆధారంగా 27.04.2023న హైదరాబాద్ నివాసిఅయిన **శ్రీ టి.జి.ప్రశాంత్** వారికి వ్యతిరేకంగా ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ ప్రారంభమైనదిగా కోడ్ యొక్క సెక్షన్ 95 క్రింద ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ విషయంలో గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, బెంచ్-1, హైదరాబాద్ ఆదేశించింది.

శ్రీ.టి.జి.ప్రశాంత్ యొక్క రుణదాతలను వారి క్లెయింలను రుజువులతో **23-05-2023**న లేదా ముందుగా **ఫ్లాట్ నెం.107, వి.వి.వింటేజ్ రెసిడెన్సీ, సోమాజిగూడ, హైదరాబాద్-500082** వద్ద రిజొల్యూషన్ ప్రొఫెషనల్ వారికి దాఖలుచేయవలెనని తెలియజేయడమైనది.
రుణదాతలు తమ క్లెయిమ్‌లను ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా లేదా కొరియర్ ద్వారా లేదా స్పీడ్ పోస్ట్ లేదా రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా లేదా నేరుగా డెలివరీ ద్వారా సమర్పించవచ్చు.

క్ర.సం.	వ్యక్తిగత హామీదారు టి.జి.ప్రశాంత్ యొక్క వివరాలు	
1.	వ్యక్తిగత హామీదారు పేరు	శ్రీ టి.జి.ప్రశాంత్
2.	వ్యక్తిగత హామీదారు చిరునామా	208, కమలాపురికాలనీ, శ్రీనగర్‌కాలనీ, హైదరాబాద్, తెలంగాణ-500073. మరియు: 6-3-609/147/ఏ, ఆనంద్‌నగర్ కాలనీ, ఖైరతాబాద్, హైదరాబాద్-500004.
3.	ఇన్సాల్వెన్సీ ప్రారంభ తేది	27-04-2023
4.	వ్యక్తిగత ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ యొక్క ముగింపు అంచనా తేది	24-10-2023
5.	క్లెయింలు దాఖలుచేయుటకు చివరి తేది	23-05-2023
	రిజొల్యూషన్ ప్రొఫెషనల్ వివరాలు	
6.	రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌గా వ్యవహరిస్తున్న ఇన్సాల్వెన్సీ ప్రొఫెషనల్ వారి పేరు మరియు రిజిస్ట్రేషన్ నెంబరు	**ముమ్మనేని వజ్ర లక్ష్మి** IBBI/IPA-001/IP-P00919/2017-2018/11526
7.	బోర్డులో నమోదు చేసినట్లు రిజొల్యూషన్ ప్రొఫెషనల్ పేరు మరియు ఇ-మెయిల్	**ఫ్లాట్ నెం.7, వి.వి.వింటేజ్ రెసిడెన్సీ, సోమాజిగూడ, హైదరాబాద్-500082** Email id: emailtolak@gmail.com
8.	రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌తో సంప్రదింపులకు ఉపయోగించబడు చిరునామా & ఇ-మెయిల్	**ఫ్లాట్ నెం.7, వి.వి.వింటేజ్ రెసిడెన్సీ, సోమాజిగూడ, హైదరాబాద్-500082** Email id: emailtolak@gmail.com

గమనిక: ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్, 2016 మరియు ఏదేని ఇతర వర్తించు చట్టాల యొక్క నియమాలను అనుసరించి తప్పుడు లేదా తప్పుత్రోవ పట్టించు క్లెయిం దాఖలుచేయుటకు జరిమానాలు విధించబడతాయి లేదా జైలు శిక్షకు దారితీయును.
తేది: 02-05-2023 — ముమ్మనేని వజ్ర లక్ష్మి
ప్రదేశం: హైదరాబాద్ — **రిజొల్యూషన్ ప్రొఫెషనల్**

బహిరంగ ప్రకటన
(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్, 2016లోని సెక్షన్ 102 క్రింద)
శ్రీ.టి.జి.ఎస్.నారాయణ రుణదాతలు శ్రద్ధ వహించుట కొరకు

ఇందుమూలంగా ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్, 2016లోని సెక్షన్ 102 క్రింద ప్రచురించిన ప్రకటన ఇవ్వడమేమనగా మెసర్స్ మెసర్స్ బ్లాసమ్ ఆయిల్ అండ్ ఫ్యాట్స్ లిమిటెడ్‌కు పొడగించిన వ్యక్తిగత హామీదారు కొరకు ఐబిసిలోని సెక్షన్95 క్రింద స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాచే దాఖలుచేసిన ఆర్డర్ సిపి(ఐబి)నెం.255/95/హెచ్‌డిబి/ 2022 ఆధారంగా 27.04.2023న హైదరాబాద్ నివాసిఅయిన **శ్రీ టి.జి.ఎస్.నారాయణ** వారికి వ్యతిరేకంగా ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ ప్రారంభమైనదిగా కోడ్ యొక్క సెక్షన్ 95 క్రింద ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ విషయంలో గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, బెంచ్-1, హైదరాబాద్ ఆదేశించింది.

శ్రీ టి.జి.ఎస్.నారాయణ యొక్క రుణదాతలను వారి క్లెయింలను రుజువులతో **23-05-2023**న లేదా ముందుగా **ఫ్లాట్ నెం.107, వి.వి.వింటేజ్ రెసిడెన్సీ, సోమాజిగూడ, హైదరాబాద్-500082** వద్ద రిజొల్యూషన్ ప్రొఫెషనల్ వారికి దాఖలుచేయవలెనని తెలియజేయడమైనది.
రుణదాతలు తమ క్లెయిమ్‌లను ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా లేదా కొరియర్ ద్వారా లేదా స్పీడ్ పోస్ట్ లేదా రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా లేదా నేరుగా డెలివరీ ద్వారా సమర్పించవచ్చు.

క్ర.సం.	వ్యక్తిగత హామీదారు టి.జి.ఎస్.నారాయణ యొక్క వివరాలు	
1.	వ్యక్తిగత హామీదారు పేరు	శ్రీ టి.జి.ఎస్.నారాయణ
2.	వ్యక్తిగత హామీదారు చిరునామా	208, కమలాపురి కాలనీ, శ్రీనగర్‌కాలనీ, హైదరాబాద్, తెలంగాణ-500073. మరియు: 6-3-609/147/ఏ, ఆనంద్‌నగర్ కాలనీ, ఖైరతాబాద్, హైదరాబాద్-500004.
3.	ఇన్సాల్వెన్సీ ప్రారంభ తేది	27-04-2023
4.	వ్యక్తిగత ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ యొక్క ముగింపు అంచనా తేది	24-10-2023
5.	క్లెయింలు దాఖలుచేయుటకు చివరి తేది	23-05-2023
	రిజొల్యూషన్ ప్రొఫెషనల్ వివరాలు	
6.	రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌గా వ్యవహరిస్తున్న ఇన్సాల్వెన్సీ ప్రొఫెషనల్ వారి పేరు మరియు రిజిస్ట్రేషన్ నెంబరు	**ముమ్మనేని వజ్ర లక్ష్మి** IBBI/IPA-001/IP-P00919/2017-2018/11526
7.	బోర్డులో నమోదు చేసినట్లు రిజొల్యూషన్ ప్రొఫెషనల్ పేరు మరియు ఇ-మెయిల్	**ఫ్లాట్ నెం.7, వి.వి.వింటేజ్ రెసిడెన్సీ, సోమాజిగూడ, హైదరాబాద్-500082** Email id: emailtolak@gmail.com
8.	రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌తో సంప్రదింపులకు ఉపయోగించబడు చిరునామా & ఇ-మెయిల్	**ఫ్లాట్ నెం.7, వి.వి.వింటేజ్ రెసిడెన్సీ, సోమాజిగూడ, హైదరాబాద్-500082** Email id: emailtolak@gmail.com

గమనిక: ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్, 2016 మరియు ఏదేని ఇతర వర్తించు చట్టాల యొక్క నియమాలను అనుసరించి తప్పుడు లేదా తప్పుత్రోవ పట్టించు క్లెయిం దాఖలుచేయుటకు జరిమానాలు విధించబడతాయి లేదా జైలు శిక్షకు దారితీయును.
తేది: 02-05-2023 — ముమ్మనేని వజ్ర లక్ష్మి
ప్రదేశం: హైదరాబాద్ — **రిజొల్యూషన్ ప్రొఫెషనల్**

బహిరంగ ప్రకటన
(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్, 2016లోని సెక్షన్ 102 క్రింద)
శ్రీమతి టి.జి.సరోజ రుణదాతలు శ్రద్ధ వహించుట కొరకు

ఇందుమూలంగా ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్, 2016లోని సెక్షన్ 102 క్రింద ప్రచురించిన ప్రకటన ఇవ్వడమేమనగా మెసర్స్ మెసర్స్ బ్లాసమ్ ఆయిల్ అండ్ ఫ్యాట్స్ లిమిటెడ్‌కు పొడగించిన వ్యక్తిగత హామీదారు కొరకు ఐబిసిలోని సెక్షన్95 క్రింద స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాచే దాఖలుచేసిన ఆర్డర్ సిపి(ఐబి)నెం.253/95/హెచ్‌డిబి/ 2022 ఆధారంగా 27.04.2023న హైదరాబాద్ నివాసిఅయిన **శ్రీమతి టి.జి.సరోజ** వారికి వ్యతిరేకంగా ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ ప్రారంభమైనదిగా కోడ్ యొక్క సెక్షన్ 95 క్రింద ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ విషయంలో గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, బెంచ్-1, హైదరాబాద్ ఆదేశించింది.

శ్రీమతి టి.జి.సరోజ యొక్క రుణదాతలను వారి క్లెయింలను రుజువులతో **23-05-2023**న లేదా ముందుగా **ఫ్లాట్ నెం.107, వి.వి.వింటేజ్ రెసిడెన్సీ, సోమాజిగూడ, హైదరాబాద్-500082** వద్ద రిజొల్యూషన్ ప్రొఫెషనల్ వారికి దాఖలుచేయవలెనని తెలియజేయడమైనది.
రుణదాతలు తమ క్లెయిమ్‌లను ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా లేదా కొరియర్ ద్వారా లేదా స్పీడ్ పోస్ట్ లేదా రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా లేదా నేరుగా డెలివరీ ద్వారా సమర్పించవచ్చు.

క్ర.సం.	వ్యక్తిగత హామీదారు శ్రీమతి టి.జి.సరోజ యొక్క వివరాలు	
1.	వ్యక్తిగత హామీదారు పేరు	శ్రీమతి టి.జి.సరోజ
2.	వ్యక్తిగత హామీదారు చిరునామా	208, కమలాపురి కాలనీ, శ్రీనగర్‌కాలనీ, హైదరాబాద్, తెలంగాణ-500073. మరియు: 6-3-609/147/ఏ, ఆనంద్‌నగర్ కాలనీ, ఖైరతాబాద్, హైదరాబాద్-500004.
3.	ఇన్సాల్వెన్సీ ప్రారంభ తేది	27-04-2023
4.	వ్యక్తిగత ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ యొక్క ముగింపు అంచనా తేది	24-10-2023
5.	క్లెయింలు దాఖలుచేయుటకు చివరి తేది	23-05-2023
	రిజొల్యూషన్ ప్రొఫెషనల్ వివరాలు	
6.	రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌గా వ్యవహరిస్తున్న ఇన్సాల్వెన్సీ ప్రొఫెషనల్ వారి పేరు మరియు రిజిస్ట్రేషన్ నెంబరు	**ముమ్మనేని వజ్ర లక్ష్మి** IBBI/IPA-001/IP-P00919/2017-2018/11526
7.	బోర్డులో నమోదు చేసినట్లు రిజొల్యూషన్ ప్రొఫెషనల్ పేరు మరియు ఇ-మెయిల్	**ఫ్లాట్ నెం.7, వి.వి.వింటేజ్ రెసిడెన్సీ, సోమాజిగూడ, హైదరాబాద్-500082** Email id: emailtolak@gmail.com
8.	రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌తో సంప్రదింపులకు ఉపయోగించబడు చిరునామా & ఇ-మెయిల్	**ఫ్లాట్ నెం.7, వి.వి.వింటేజ్ రెసిడెన్సీ, సోమాజిగూడ, హైదరాబాద్-500082** Email id: emailtolak@gmail.com

గమనిక: ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్, 2016 మరియు ఏదేని ఇతర వర్తించు చట్టాల యొక్క నియమాలను అనుసరించి తప్పుడు లేదా తప్పుత్రోవ పట్టించు క్లెయిం దాఖలుచేయుటకు జరిమానాలు విధించబడతాయి లేదా జైలు శిక్షకు దారితీయును.
తేది: 02-05-2023 — ముమ్మనేని వజ్ర లక్ష్మి
ప్రదేశం: హైదరాబాద్ — **రిజొల్యూషన్ ప్రొఫెషనల్**

స్వాధీనతా ప్రకటన — DCB BANK

(సెక్యూరిటీ ఇంటెరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(1)తో చదువగల సెక్షన్ 13(4) క్రింద అనుబంధం 4 ప్రకారం)

ఏదైతే, క్రింది సంతకందారు **డిసిబి బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగలించుకొని సెక్షన్ 13(2) క్రింద తేది:27-01-2023నాటి డిమాండ్ నోటీసు జారీచేశాసి, రుణగ్రహీత(లు) & సహ-రుణగ్రహీత(లు), 1) లేట్ శ్రీ.సుబ్బరామయ్య బోయెల్ల (మరణించారు), అతని కొడుకు/కుతూరు/విడో మరియు ఇతర తెలిసిన మరియు తెలియని చట్టబద్ధ వారసులు, చట్టబద్ధ ప్రతినిధులు, వారసులు మరియు అసెన్స్, చిరునామా: 7-6-905, వసంతరాయపురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, పిన్ కోడ్-522002, మరియు: 6-3-89 అరుండేల్‌పేట్ 3/5, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, పిన్ కోడ్-522002, మరియు ఫ్లాట్‌నెం.403, 3వ అంతస్తు, రెయిన్‌బో రిడ్జ్, డోర్ నెం.238/బి1, 238/సి1, 239/ఏ1 & 240/సి, పెదపలకలూరు, ప్లాట్ నెం.లు6&7, ఆర్టీఓ ఆఫీస్ దగ్గర, ఇన్నర్‌రింగ్ రోడ్, పెద్దపలకలూరు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, 2) శ్రీమతి శ్రీదేవి బోయెల్ల (సహ-రుణగ్రహీత), చిరునామా: 7-6-905, వసంతరాయపురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, పిన్ కోడ్-522002, మరియు: 6-3-89 అరుండేల్‌పేట్ 3/5, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, పిన్ కోడ్-522002, 3) శ్రీమతి శ్రీదేవి బొయ్లె (సహ-రుణగ్రహీత), 6-3-89 అరుండేల్‌పేట్ 3/5, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, పిన్ కోడ్-522002, 4) శ్రీమతి శ్రీదేవి బొయెల్ల (సహ-రుణగ్రహీత), ఫ్లాట్‌నెం.403, 3వ అంతస్తు, రెయిన్‌బో రిడ్జ్, డోర్ నెం.238/బి1, 238/సి1, 239/ఏ1 & 240/సి, పెదపలకలూరు, ప్లాట్ నెం.లు 6&7, ఆర్టీఓ ఆఫీస్ దగ్గర, ఇన్నర్‌రింగ్ రోడ్, పెద్దపలకలూరు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ అను వారిని సదరు నోటీసు తేది నుండి 60 రోజుల్లోగా వడ్డీ& ఇతర చార్జీలతోపాటు రుణ ఖాతా నెంబరు: DAHLNAL00433053 క్రింద చెల్లించాల్సిన బకాయి మొత్తంను మరియు నోటీసులో పేర్కొనబడిన మొత్తం 02.01.2023 నాటికి **రూ.23,67,894.64/-** (రూపాయలు ఇరవైమూడు లక్షల అరవైఏడు వేల ఎనిమిది వందల తొంభైనాలుగు & అరవైనాలుగుపైసలు మాత్రమే)లను తిరిగి చెల్లించవలసిందిగా కోరినారు.

రుణగ్రహీత మొత్తంను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత, హామీదారులు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్ రూల్ 8తో చదువగల సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని దిగువ వివరించిన ఆస్తిని **2 మే, 2023న** లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకొన్నారు.

ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని& ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుటకు **డిసిబి బ్యాంక్ లిమిటెడ్** వారికి పెరిగిన వడ్డీ మరియు ఇతర చార్జీలతోపాటు **రూ.23,67,894.64/-** లను చెల్లించుటకు లోబడి ఉంటుంది.

ఆస్తి యొక్క షెడ్యూలు

ఆస్తి యొక్కషెడ్యూల్-ఏ: గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్-రిజిస్ట్రార్, పెద్దపలకలూరు గ్రామ పంచాయతీ ఏరియా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, పెద్దపలకలూరు గ్రామం, డోర్‌నెం.238/బి1, 238/సి1, 239/ఏ1, 240/సి, ఫ్లాట్ నెం.6&7లోని "రెయిన్‌బో రిడ్జ్" అపార్ట్‌మెంట్ యొక్క 670చ.గ.ల విస్తీర్ణం మొత్తం, **సరిహద్దులు:** తూర్పు: ఫ్లాట్ నెం.4&5, సైటు 86'-00, దక్షిణం: ఇతరుల ఆస్తి 70'.00, పడమర: 30అ.వెడల్పురోడ్డు 84'.06, ఉత్తరం: ఫ్లాట్‌నెం.8 సైట్ 71'.06. **ఆస్తి యొక్క షెడ్యూల్-బి:** సైట్ యొక్క పై పేర్కొన్న భాగం నిర్మించిన ప్లింత్ ఏరియా 930చ.అ.లు (ఉమ్మడి ఏరియాలు & ఒక కార్‌పార్కింగ్ ఏరియాతోకలిపి) "రెయిన్‌బో రిడ్జ్"లోని మూడవ అంతస్తు, డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్‌లోనిగల ఒక ఫ్లాట్ నెం.403తోసహా మరియు పై పేర్కొన్న ఏ-షెడ్యూల్ ఆస్తికిగాను సైట్‌యొక్క 38చ.గ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థల భాగం మొత్తం.సరిహద్దులు: తూర్పు: లిఫ్ట్ & ఒపెన్ టు స్కై, దక్షిణం: ఒపెన్ టు స్కై, పడమర: ఒపెన్ టు స్కై, ఉత్తరం: ఉమ్మడి కారిడార్ & మెట్లు.

తేది: 03-05-2023 — **డిసిబి బ్యాంక్ లిమిటెడ్** తరపున
ప్రదేశం: గుంటూరు — **అధీకృత అధికారి**

సంపాదకీయం

విద్వేష ఎజెండా!

మత విద్వేష రాజకీయమే ఎజెండాగా కర్ణాటకలో బిజెపి ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసింది. ఉచితాలను రేవడి కల్చర్‌గా, రాష్ట్ర ప్రభుత్వాలకు గుదిబండగా ప్రధాని అభివర్ణించి రెండు రోజులు తిరక్కుండానే...ఏటా మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, రోజూ అరలీటరు పాలు ఉచితం అంటూ మేనిఫెస్టోలో ఊదరగొట్టడం ఆ పార్టీ రెండు నాల్కల ధోరణికి నిదర్శనం.

దక్షిణాదిన బిజెపి పాలనకు ముఖద్వారంగా భావించే కర్ణాటకలో అడ్డగోలుగా ప్రతిపక్ష ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి, రాజీనామా చేయించి, అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ మతతత్వ విషం చిమ్మేందుకు, కార్పొరేట్లకు సాగిలపడేందుకు సకల ప్రయత్నాలు చేసింది. ముస్లిములలో వెనుకబడిన పేదలకిచ్చే నాలుగు శాతం రిజర్వేషన్లను రద్దు చేసి ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు లింగాయతులు, ఒక్కలిగల్లో పేదలకు 2 శాతం చొప్పున కేటాయిస్తూ ఇటీవల తీసుకున్న నిర్ణయాన్ని మే 9 వరకూ నిలిపివేయాలంటూ సుప్రీంకోర్టు ఆదేశించింది. హిజాబ్ ధరించి వచ్చిన విద్యార్థినులు పాఠశాలల్లోకి రాకుండా అడ్డుకోవడం, లవ్ జీహాద్ పేరిట విషం చిమ్మటం, ఆలయాల వద్ద ముస్లిములు వ్యాపారం చేయకూడదని, హలాల్ చేసిన మాంసం కొనుగోలు చేయొద్దని, టిప్పు సుల్తాన్ వ్యతిరేకత... ఇలా ఎన్నో మత విద్వేష చర్యలకు పూనుకుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్‌లకు దోచిపెట్టే విధానాలతో.. విపరీతమైన భారాలు మోస్తున్న కష్టజీవుల కడుపు మంటలే ప్రధాన ఎజెండాగా ముందుకొచ్చాయని... ఇటీవల జరిగిన ప్రీ పోల్ సర్వేలు చెబుతున్నాయి. బిజెపికి ఓటమి తప్పదని అంచనా వేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే కాషాయ పార్టీ మరింతగా విద్వేష విషాన్ని దట్టించేందుకు ఎన్‌ఆర్‌సి, ఉమ్మడి పౌర స్మృతిని పార్టీ ఎన్నికల ఎజెండాగా ముందుకు తెచ్చింది. ఎన్‌ఆర్‌సిని కర్ణాటకలో అమలు చేస్తామని, అనధికారికంగా ఉంటున్న వారినందరినీ తరిమేస్తామని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు ప్రకటించారు. కర్ణాటక స్టేట్ వింగ్ ఎగైనస్ట్ రెలిజియస్ ఫండమెంటలిజం అండ్ టెర్రర్ (కె-స్విఫ్ట్) పేరుతో మైనారిటీలపై విరుచుకుపడేందుకు కొత్తగా మరో గూండాల దళాన్ని ఏర్పాటు చేస్తామని నిస్సిగ్గుగా ఎజెండాలో పెట్టేశారు! రోజుకు అరలీటరు పాలు, ఏటా 3 గ్యాస్ సిలిండర్లు ఫ్రీగా ఇస్తామని హామీలు గుప్పించారు. రేవడి కల్చర్ అంటూ తిట్టిపోసే ఆ పార్టీ నేతలు ఈ హామీలను ఎలా సమర్థించుకుంటారు? హామీలను జుమ్లాలుగా అభివర్ణించిన ఆ పార్టీ నేతలు ఈ హామీలైనా అమలు చేస్తారా? అన్న ప్రతిపక్ష పార్టీల ప్రశ్నలకు ఏమని సమాధానం చెబుతారు? డబుల్ ఇంజిన్ ప్రభుత్వముంటే అభివృద్ధి జరుగుతుందంటూ చేసే ప్రచారం బసవరాజు బొమ్మయ్ పాలనలో ఒట్టిదేనని తేలిపోయింది. మరోవైపు చాప కింద నీరులా కార్పొరేట్లిచ్చిన కాసులను బూత్ స్థాయి వరకూ పంపిణీ చేసి, ఎలాగైనా గట్టెక్కాలని పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది.

800 ఏళ్ల క్రితమే దళితులు, మహిళలను సైతం భాగస్వాములను చేసి అనుభవ మండపం పేరుతో అనధికార పార్లమెంటును నడిపిన, కులాంతర వివాహం చేసిన, 'దేహమే దేవాలయం..' అంటూ శ్రమ విలువను చాటిచెప్పిన బసవన్న అడుగుజాడలు కన్నడ నాట ఇప్పటికీ ఉన్నాయి. బసవన్న సంస్కరణ వాదాన్ని వెలుగులోకి తీసుకొచ్చిన ప్రఖ్యాత రచయిత కల్బుర్గిని 2017లో మతోన్మాదులు పొట్టనబెట్టుకున్నా... ఆయన రచించిన 'మార్గ' ఇప్పటికీ బసవన్న అభ్యుదయ మార్గాన్ని చూపుతూనే ఉంది. ఇతర పార్టీల కంటే బిజెపి అధ్వాన పాలన చేసిందని ఈసడిస్తున్నారని తాజా సర్వేలు చెబుతున్నాయి. 'నందిని'ని కబళించే అమూల్ పడగ నీడపై భగ్గుమంటున్న రైతులు, నిరుద్యోగంతో తల్లడిల్లుతున్న యువత, గ్యాస్ బండ నుంచి...అన్నింటా భారాలతో నలిగిపోతున్న పేద ప్రజలు, కష్టజీవులు.. మతతత్వ పార్టీకి బుద్ధి చెప్పేందుకు అన్ని శక్తులూ సిద్ధమవుతున్న పరిస్థితి కనిపిస్తోంది. 'మనుషులంతా ఒక్కటే.. కులాలు, ఉపకులాలు లేవు.. ఆహారం, ఇల్లు, బట్ట, జ్ఞానం, వైద్యం.. ఇవి ప్రతి మనిషి కనీస అవసరాలు' అన్న బసవన్న మాటలు కన్నడ నాట ప్రతిధ్వనించేలా ఓటరు తీర్పునివ్వాలి. కార్పొరేట్ - మతతత్వ కూటమి పాలనకు అది చెంపపెట్టు కావాలి.

మహనీయుల మాట

మనకు ఒక ఆయుధాన్ని ఇచ్చినందుకు మనం మార్క్స్, ఎంగెల్స్, లెనిన్, స్టాలిన్‌కు రుణపడి వున్నాం. ఆ ఆయుధం మెషీన్ గన్ కాదు. అదే మార్క్సిజం-లెనినిజం.

- మావో

ప్రజ్వలించిన ప్రజా గీతం పీట్ సీగర్

నివాళి

తెలకపల్లి రవి

తర్వాతి దశలో పీట్‌సీగర్ జీవితమంతా ప్రజలతోనూ వారిని ఉత్తేజపరిచే పాటలతోనూ సాగింది. 1960లో శాండియాగో స్కూలు బోర్డు ఉత్సవంలో ... తన కమ్యూనిస్టు భావాలు పాడబోనని ప్రమాణం చేయమంటే నిర్ద్వంద్వంగా తిరస్కరించాడు. పౌరహక్కుల సంఘం కోర్టు ఉత్తర్వు తేవడంతో ఆ కార్యక్రమం యథాతథంగా సాగింది. యాభై ఏళ్ల తర్వాత 2009లో ఈ ఘటనకు గాను ఆ స్కూలు ఆయనకు క్షమాపణ చెప్పింది. అయితే ఈ అగ్నిపరీక్షా కాలంలో జీవనోపాధి కోసం స్కూళ్లలోనూ వేసవి శిబిరాల్లోనూ సంగీత బోధకుడుగా పనిచేశాడు. 50, 60 దశాబ్దాల్లో పీట్ సీగర్ యుద్ధ వ్యతిరేక గీతాలు మార్మోగాయి. వేర్ హావ్ ఆల్ ఫ్లవర్స్ గాన్, టర్న్ టర్న్ టర్న్, లాస్ట్‌నైట్ ఐ హాడ్ ది స్ట్రేంజెస్ట్ డ్రీమ్...వంటివి గొప్ప పేరు తెచ్చాయి.

పద పదవే గీతమా..పదవే సంగీతమా..తోరణాలు తీరి జనం బారులుగా నిలిచిరే అంటూ తన గీతాలతో సంగీతంతో శ్రామిక జన సందోహాన్ని ఉర్రూతలూపిన ప్రపంచ ప్రజా గాయకుడు పీట్ సీగర్. ప్రపంచాధిపత్య దేశంలో ఆఫ్రికన్ అమెరికన్ల తరపున నిషేధాలు, నిర్బంధాలు తట్టుకుంటూ అశేష కష్టజీవుల తరపున గొంతెత్తి పాడిన పౌరహక్కుల యోధుడు సీగర్. సంగీత ప్రపంచంలో అధునాతన సాంకేతికత నూ జానపద కళాకారుల అపురూప సంప్రదాయాలనూ మేళవించి పదండి ముందుకూ అంటూ కదం తొక్కించిన ప్రజా గాయకుడు. ఈ రోజు ఆయన జయంతి. ప్రజా కళాకారులు, ఆలోచనాపరులు ఎక్కడున్నా తన జీవితాన్ని, కృషినీ స్మరించు కునే సందర్భం. దేశంలో మతతత్వ అభివృద్ధి నిరోధకత్వం, అంతర్జాతీయంగా మితవాద, మతవాద భావజాలం చెలరేగిపోతున్న తరుణంలో స్ఫూర్తినిచ్చే వారసత్వం.

పీట్ సీగర్ రాసి పాడిన పాటలు ప్రపంచమంతా ప్రతిధ్వ నిస్తున్నాయి. పౌర హక్కుల ఉద్యమానికి సంకేతమే గాక మాన వ ప్రస్థానానికి ఉత్తేజమిచ్చే 'ఉయ్ షల్ ఓవర్‌కమ్' సరే సరి. 'వేర్ హావ్ ఆల్ ద ఫ్లవర్స్ గాన్, ఇఫ్ ఐ హాడ్ ఎ హ్యామర్, టర్న్ టర్న్ టర్న్, కిసెస్ స్వీటర్ దేన్ వైన్...' తదితర గీతాలు కూడా అమెరికాలో అద్భుతమైన ఆదరణ పొందాయి.

తల్లిదండ్రుల అడుగుల్లో పాటల బాటసారిగా..

ఛార్లెస్ సీగర్, కాన్‌స్టన్స్ దంపతుల సంతానమైన పీట్ సీగర్ బాల్యం నుంచే గాన విద్యలో ఆరితేరారు. 1919 మే 3న పుట్టారు. తల్లి వయోలిన్ కళాకారిణి కాగా తండ్రి సంగీత శాస్త్ర నిపుణుడు (మ్యూజికాలజిస్ట్). ఆయన జాతుల ఉపజాతుల సంగీత సంప్రదాయాలను నిక్షిప్తం చేసే పరిశోధకుడు. అమెరికాలో మొట్టమొదటి సంగీత కళాశాల స్థాపించింది తనే. మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో అమెరికా వైఖరికి భిన్నంగా ఆయన శాంతి ఉద్యమ వాదన చేయడంతో రాజీనామా చేయాల్సి వచ్చింది. 1932లో అతను భార్య నుంచి విడాకులు తీసుకుని మరో పెళ్లి చేసుకున్నాడు. 1938లో వారు న్యూయార్క్ చేరుకున్నారు. అప్పుడు మళ్లీ చార్లెస్‌కు సంగీత పరంగానూ ఇతరత్రా కూడా చాలా పదవులు లభించాయి. తల్లిదండ్రుల ప్రేరణతో పీట్ సీగర్ చిన్నప్పుడే పాడటం ప్రారంభించారు. ఏదో అనారోగ్యం కారణంగా పీట్ సీగర్ ప్రాథమిక విద్య సరిగ్గా సాగలేదు. అయితే అమ్మానాన్నతో కలసి అన్నదమ్ములిద్దరూ గ్రామాలు తిరిగేవారు. రకరకాల సంగీతాలు, జానపదాలు ఆస్వాదించ డం, అభ్యసించడం అలవాటైంది. తనకు పదహారేళ్ల వయసు నాటికి ఉత్తర కరోలినా జిల్లాలో ఆషెనిలోలో పర్వత ప్రాంత జానపద సమ్మేళనానికి వెళ్లినపుడు ఆ పాటలతో ఎంతో అనుబంధం ఏర్పడింది. పాత కాలపు తంబూరా లాంటి బాంజోతో తన పాటల పయనం అప్పుడే ఊపందకుంది.

వాస్తవంగా పీట్ సీగర్ పాత్రికేయుడు కావాలని కోరుకున్నాడు కాని పాటల బాటసారిగా మారాడు. 1936లో క్యాప్ రైజింగ్ సన్ పాటల శిబిరానికి హాజరైనాడు. మరుసటి ఏడాది పట్టభద్రుడైనాడు. స్కాలర్‌షిప్‌తో హార్వర్డ్ కాలేజీలో చేరాడు గాని రాజకీయ కార్యకలాపాలు జానపద సాహిత్యంలో పూర్తిగా నిమగ్నమైనాడు. వాగాబాండ్ పప్పెటీర్స్, తదితర బృందాలతో కలసి ప్రదర్శనలిచ్చాడు. ఈ కార్యక్రమం నాటి మెక్సికో డెయిరీ రైతుల సమ్మెకు సంఘీభావంగా సాగింది. 1939 నాటి డైలీ వర్కర్ దీనిపై వివరమైన కథనం ఇచ్చింది. అమెరికన్ కాంగ్రెస్ గ్రంథాలయంలో జానపద చరిత్ర గ్రంథస్తం చేస్తున్న తండ్రి స్నేహితుడు అలెన్ మాక్స్‌తో కలసి పనిచేశాడు.

అలెన్ మాక్స్ ఊడీ గూత్రీ జోష్‌వైట్ తదితరులతో కలసి 'ఆల్మనాక్ సింగర్స్' బృందాన్ని 1940లో స్థాపించాడు. వారంతా ఆల్మనాక్ హౌస్‌లో సమిష్టిగా జీవించేవారు. ఎక్కడ జనం వుంటే అక్కడకు వెళ్లి పాడేవారు. జన సమూహాలు చేరే ప్రతి చోటా సామాజిక కార్యక్రమాలు జరిగే ప్రతి చోటా ఆల్మనాక్ సింగర్స్ ప్రత్యక్షమయ్యేవారు. రెండో ప్రపంచ యుద్ధం తనపై చాలా ప్రభావం చూపింది. శాంతి ఉద్యమంలో చేరాడు. ఎల్ రాబ్సన్‌తో 'లోన్‌సమ్ ట్రైన్' గానంలో పాలుపంచుకున్నాడు. కొలంబియా బ్రాడ్‌కాస్టింగ్‌లో ఈ షో బాగా ప్రచారమైంది. మోడీ జెస్ ఆష్‌కు చెందిన లిటిల్ స్టూడియో స్పెయిన్ అంతర్యుద్ధ గీతాలు గానం చేశాడు. వీరి సహచర్యం జీవితాంతం సాగింది.

యుద్ధకాలంలో గూఢచారుల కన్ను

ఆ యుద్ధం నేపథ్యంలోనే అమెరికా లోని జపాన్ మూలాలు గలవారిని పంపించేయాలని ప్రభుత్వం ప్రతిపాదిస్తే పీట్ సీగర్ దానిపై నిరసన లేఖ రాశాడు. ఆ విధంగా ఆయనపై గూఢచారి సంస్థ ఎఫ్‌బిఐ కన్నుపడింది. అప్పటికే ఆయన బాగా ప్రసిద్ధిలో వున్నాడు. 1940 లోనే డైలీ వర్కర్ పత్రిక మేడే సందర్భంగా సభా కార్యక్రమం ప్రకటిస్తూ ఏప్రిల్ 30వ తేదీ సంచికలో పీట్ సీగర్ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారని ప్రకటించడం చూస్తాం. "మీరు పోరాటానికి సిద్ధంగా వున్నారా? అయితే ఈ సభకు రండి' అని ఆహ్వానించడం ఆసక్తి కలిగిస్తుంది. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో యూరప్ అమెరికాలలో రచయితలు, కళాకారులు వామపక్ష భావజాలంవైపు ఆకర్షితులై శాంతి సందేశం వినిపించడం, కార్మిక సంఘాల చొరవ పాలకులకు బొత్తిగా మింగుడు పడలేదు. మరోవైపున యుద్ధంలో పాల్గొనడం కోసం యువతను సామూహికంగా సైన్యంలో చేరుస్తున్నారు. ఆ కోవలో పీట్ సీగర్ బృందాన్ని సైనికులను ఉత్సాహ పరచడం కోసం తీసుకోవాలనుకున్నారు. అయితే ఆయన జపాన్ మూలాలు గల అమెరికన్లను పంపేయడంపై నిరసన లేఖ రాసిన సంగతి బయిటకు పొక్కింది. డైలీ వర్కర్‌తో సహా అనేక పత్రికలలో తన గురించిన కథనాలూ వార్తలు వున్నాయని గూఢచారి వర్గాలు సమాచారమిచ్చాయి. జాతి ద్వేషం కరుడుగట్టిన అమెరికా గూఢచారులు అతన్ని నీగ్రో హంతకుడుగా అభివర్ణించారు. సామాన్య ప్రజలను అమోఘంగా ఆకర్షించగల గాయకుడని నివేదించారు. కనెక్టికట్‌కూ హార్వర్డ్‌లలో ఆయన చదివిన స్కూళ్లకు కూడా వెళ్లి అప్పుడతని వేషభాషలు, కార్యకలాపాలు ఎలా వుండేవో విచారించారు. చిన్నప్పుడే సీగర్ విద్యార్థి సంఘ కార్యదర్శిగా పనిచేశారని తెలుసుకున్నారు. అప్పటికే అతనిపై విచారణ నివేదికలు అందాయి. ముందు ముందు ప్రభుత్వ వ్యతిరేక కుట్రదారుడుగా మారే ఆదర్శవాదిలా వున్నారని సీగర్‌ను అభివర్ణించారు. ఇన్ని ఫిర్యాదులున్నా తనను సైన్యంలోకి తీసుకున్నారు. 1942 నుంచి 1945 వరకూ అక్కడ వినోద కార్యక్రమాలు నిర్వహించారు. ఊడిగాథ్రీ తనకు తోడైనాడు. ఊడీ గిటార్‌పైన 'ఇది ఫాసిస్టులను హతమారుస్తుంది' అని రాసి వుండేదట. అప్పుడే సీగర్ బాబీ డైలాన్ నిర్వహించే న్యూపోర్ట్ ఫెస్టివల్‌లో పాల్గొన్నాడు. 1943లో తోషి ఆలీన్ ఓహ్తేను పెళ్లి చేసుకున్నాడు. సైన్యం నుంచి వచ్చేశాక 'పీపుల్స్ సాంగ్స్' స్థాపించారు. అది దేశవ్యాపితంగా ఎంతో ప్రభావం చూపింది. యుద్ధ కాలమంతా ఆయన కమ్యూనిస్టు భావజాలంతోనూ సోవియట్ యూనియన్ విధానాలతోనూ పనిచేశాడు. 1948లో అధ్యక్ష ఎన్నికలలో ప్రోగ్రెసివ్ పార్టీ తరపున ఉపాధ్యక్షుడుగా పోటీ చేసిన హెన్రీ వ్యాలస్ తరపున ప్రచారం చేశాడు. అప్పుడే మరో ప్రసిద్ధ ప్రజా గాయకుడైన పాల్ రాబ్సన్‌తో కలసి పనిచేశాడు.

నిర్బంధంలోనూ ఆశయాలతో...

1949లో న్యూయార్క్‌లో ప్రోగ్రెసివ్ సిటీ అండ్ కంట్రీ స్కూల్‌లో సంగీతం బోధించాడు. 1950లలో అమెరికాలో కమ్యూనిస్టులు, నల్లజాతి ఉద్యమకారులపై ఘోరమైన వేట సాగింది. డేవిడ్ కార్గ్ అనే సిఐడి 1800 పేజీల రహస్య నివేదిక తయారు చేశారు (ఇటీవలనే దాన్ని బహిర్గతం చేశారు గాని 90 పేజీలు రహస్యంగానే అట్టిపెట్టారు.). ఆ వేట నుంచి తప్పించుకోవడం కోసం 'ఆల్మనాక్ సింగర్స్'ను వీవర్స్‌గా మార్చారు. పీటర్ మరో పేరుతో కూడా ప్రదర్శనలిచ్చేవాడు. 'ఏదేమైనా ఇక భరించం...' అనే పాట అప్పటిదే. అయితే అంతకు ముందు పద్ధతులను, పాటలను, వేషాలను కూడా మార్చేశారు. ఆ కాలంలో ఆన్ టాప్ ఓల్డ్ స్మోకీ, గుడ్‌నైట్ ఇర్నే వంటి పాటలు రికార్డు సృష్టించాయి. 13 వారాలు అగ్రస్థానంలో నిలిచాయట. పాప్ గాయకులంతా దాన్ని పాడటం మొదలెట్టారు. అయితే పైనే చెప్పినట్టు ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. అది వరకూ వీరిని ఆదరించిన, ప్రదర్శించిన టీవీ కేంద్రాలు ఇప్పుడు అవకాశమివ్వడం మానేశాయి. మెకార్తిజంగా పేరొందిన ఆ కాలంలోనూ పీట్ సీగర్ తన పోరాటం ప్రదర్శనలు మానలేదు. పైగా పౌరహక్కుల కోసం ప్రత్యేకంగా కేంద్రీకరించాల్సి వచ్చింది. 1955 ఆగస్టులో తనను అమెరికా వ్యతిరేక కార్యకలాపాల విచారణ కమిటీ పిలిపించింది. కమిటీ ముందు ఏం చెప్పడానికి కూడా ఆయన నిరాకరించారు. అమెరికాలో ప్రసిద్ధమైన ఫిఫ్త్ అమెండ్‌మెంట్ కింద తన సహచరుల కార్యకలాపాల వివరాలు చెప్పజాలనని ప్రకటించాడు. కమ్యూనిస్టు ఉద్యమంతో సంబంధాలపైనా సూటిగా జవాబివ్వలేదు. పార్లమెంటును ధిక్కరించారనే నేరంపై ఏడేళ్ల జైలు శిక్ష విధించారు గాని న్యాయ పోరాటంతో ఏడాదిలోనే తిరిగివచ్చారు.

కడదాకా అదే బాట

తర్వాతి దశలో పీట్‌సీగర్ జీవితమంతా ప్రజలతోనూ వారిని ఉత్తేజ పరిచే పాటలతోనూ సాగింది. 1960లో శాండియాగో స్కూలు బోర్డు ఉత్సవంలో పాడటానికి...తన కమ్యూనిస్టు భావాలు పాడబోనని ప్రమాణం చేయమంటే నిర్ద్వంద్వంగా తిరస్కరించాడు. పౌరహక్కుల సంఘం కోర్టు ఉత్తర్వు తేవడంతో ఆ కార్యక్రమం యథాతథంగా సాగింది. యాభై ఏళ్ల తర్వాత 2009లో ఈ ఘటనకు గాను ఆ స్కూలు ఆయనకు క్షమాపణ చెప్పింది. అయితే ఈ అగ్నిపరీక్షా కాలంలో జీవనోపాధి కోసం స్కూళ్లలోనూ వేసవి శిబిరాల్లోనూ సంగీత బోధకుడుగా పనిచేశాడు. 50, 60 దశాబ్దాల్లో పీట్ సీగర్ యుద్ధ వ్యతిరేక గీతాలు మార్మోగాయి. వేర్ హావ్ ఆల్ ఫ్లవర్స్ గాన్, టర్న్ టర్న్ టర్న్, లాస్ట్‌నైట్ ఐ హాడ్ ది స్ట్రేంజెస్ట్ డ్రీమ్...వంటివి గొప్ప పేరు తెచ్చాయి. 1963లో నల్లజాతి వీరుడు మార్టిన్ లూథర్ కింగ్‌తో కలసి వాషింగ్టన్‌లో మహాప్రస్థానంలో ఆయన పాల్గొన్నారు. అప్పుడే వుయ్ షల్ ఓవర్‌కమ్ అనే గీతాన్ని కాస్త సవరణలతో పాడి ప్రఖ్యాతిలోకి తెచ్చారు. ఇప్పుడు అంతర్జాతీయ మానవ హక్కుల గీతంగా వుంది. పోలీసు వేట, నిర్బంధం కాస్త తగ్గగానే ఆయన రేడియోలు, టీవీ స్టేషన్లలో జానపద గీతాలు ఇతర పాటలు నేర్పడం మొదలెట్టాడు. ఓ సందర్భంలో 39 గంటలపాటు కార్యక్రమం నిర్వహించాడు.

వియత్నాం యుద్ధ వ్యతిరేక పోరాట తూటాగా మారాడు. 1972లో ఉత్తర వియత్నాం సందర్శించాడు. మరణశిక్షను నిరసిస్తూ 1979లో డెల్బర్ట్ తెగకు చెందిన ఖైదీని ఉద్దేశించి డెల్బర్ట్ టిబ్స్ పాట రాసి పాడాడు.1980, 90 దశకాలలో ఈ కృషి కొనసాగింది. అన్ని రకాల ప్రజా పోరాటాలకు, ఉద్యమాలకు తోడు నిలిచారు. చివరి దశలో పర్యావరణంపై ఎక్కువ కృషి చేశారు. దిస్ ల్యాండ్ మై ల్యాండ్ అన్న పాట అందులో ఒకటి.

తొంభై మూడేళ్ల వయసులో 2012లో ఆక్యుపై వాల్‌స్ట్రీట్ ఉద్యమంలోనూ పాల్గొని పాడాడంటే ఆయన చైతన్యం, శక్తి అర్థమవుతాయి. తన తొలినాటి సహచరుడైన గాయకుడు బాబీ డైలాన్‌కు నివాళులర్పిస్తూ 2012లో 'ఫార్ ఎవర్ యంగ్...' గీతం ఆలపించారు. ఆయన రచనలు, పాటల ఆల్బంలు విపరీతంగా ప్రచారంలోకి వచ్చాయి. అత్యంత ఉత్తేజకరమైన కళాత్మకమైన ఆయన జీవితంలో చెప్పుకోదగిన ఘట్టాలు సృజనాత్మక విజయాలు ధిక్కార గాథలు లెక్కలేనన్ని. ఈ జయంతి సందర్భంలో వాటిని తల్చుకోవడం ప్రపంచ వ్యాపితంగా ప్రగతిశీల వాదుల ముఖ్యంగా కళాకారుల కర్తవ్యం. ఇంత మహత్తర సంపూర్ణ జీవితం గడిపిన పీట్ సీగర్ 2014 జనవరి 27న కన్నుమూశారు. అయితే ఆయన జీవితమూ కృషి మాత్రం 'వుయ్ షల్ ఓవర్ కమ్...' అనే ఆయన గీతం ప్రతి పాఠశాలలో వినిపిస్తూనే వుంది.

★

తెల్ల బంగారం లిథియంపై కార్పొరేట్ల కన్ను

అంతర్జాతీయం



ఎం. కోటేశ్వరరావు

పెట్టుబడిదారులు తమకు ఏది లాభసాటిగా ఉంటే దానికోసం ఎంతకైనా తెగిస్తారన్నది చరిత్ర చెప్పిన సత్యం. కొలంబస్ అమెరికాను కనుగొనటంలోనే అది తొలిసారిగా స్పష్టమైంది. ఆ పరంపరలో ఓడలు, సముద్ర మార్గాలు, దేశాల ఆక్రమణ, వలసపాలన, ముడి చమురు, విలువైన ఖనిజ సంపదలను ఆక్రమించుకొనేందుకు, వాటి నుంచి లాభాలను పిండుకొనేందుకు జరిపిన దాడులు, యుద్ధాల చరిత్ర తెలిసింది. ఆ జాబితాలో ఇప్పుడు తెల్ల బంగారంగా భావిస్తున్న లిథియం అనే ఖనిజం చేరనుందా? రానున్న రోజుల్లో చమురుతో పాటు అది కూడా ప్రాధాన్యత సంతరించుకోనుంది. కాలుష్య ఉద్గారాలను 2050 నాటికి సున్నా స్థాయికి తగ్గించే విధంగా శుద్ధమైన ఇంధనాన్ని ఉత్పత్తి చేయాలనేది ఒక లక్ష్యం. తద్వారా పర్యావరణాన్ని రక్షించేందుకు పూనుకోవాలని ప్రపంచం చూస్తోంది. దీనికి గాను వాహన రంగంలో రెండు వందల కోట్ల ఎలక్ట్రిక్ లేదా ఎలక్ట్రిక్‌తో పాటు అవసరమైతే చమురు ఇంధనాన్ని వినియోగించే వాహనాలను తయారు చేయాల్సి ఉంటుందని అంచనా. ఎలక్ట్రిక్ వాహనాలకు అవసరమైది పెద్ద మొత్తంలో విద్యుత్ నిలువ చేయగలిగిన బ్యాటరీలు. వాటికి అవసరమైనది లిథియం. ఇప్పటివరకు కనుగొన్న మేరకు ఆ ఖనిజ నిల్వలు 250 కోట్ల బ్యాటరీల తయారీకి మాత్రమే సరిపోతాయట. సముద్రాల్లో, రాతి శిలల ప్రాంతాల్లో కూడా ఇది భారీగా దొరుకుతుంది.

ఈ పూర్వ రంగంలో ఎంతో విలువైన లిథియం నిల్వలను కొత్తగా కనుగొనేందుకు, ఉన్న వాటిని తమ స్వంతం చేసుకొనేందుకు బహుళజాతి గుత్త కంపెనీలు చూస్తున్నాయి. వాటికి అమెరికా, ఇతర ధనిక దేశాలు తమ పలుకుబడి, అధికారాన్ని ఉపయోగించేందుకు పూనుకున్నాయి. షరతులు వర్తిస్తాయి అన్నట్లుగా అందుకోసం కుట్రలు ఉంటాయని చెప్పనవసరం లేదు. బహుళజాతి కంపెనీల కోసం పని చేసే పత్రికల్లో ఒకటైన టైమ్స్ పత్రిక ఏప్రిల్ చివరి వారంలో 'లిథియం కోసం ఒకవేళ దక్షిణ అమెరికా ఒక ఒపెక్‌ను ఏర్పాటు చేస్తే ఏం జరుగుతుంది?' అంటూ ఒక విశ్లేషణా హెచ్చరికను ప్రచురించింది. ఒపెక్ అంటే చమురు ఉత్పత్తి ఎగుమతి దేశాల సంస్థ. అలాంటి దానినే లిథియం ఖనిజానికీ ఏర్పాటు చేస్తే అనేది దాని భయం. ప్రపంచంలో 2020 నాటికి కనుగొన్న మేరకు ఉన్న నిల్వలు రెండు కోట్ల పదిలక్షల టన్నులు. ఈ మొత్తంలో ఒక్క చిలీలోనే 92 లక్షల టన్నులు ఉంది. తరువాత మన దేశంలోని జమ్మూకాశ్మీరు ప్రాంతంలో 59 లక్షల టన్నులు, ఆస్ట్రేలియా 47, అర్జెంటీనా 19, చైనా 15, అమెరికాలో 7.5, కెనడాలో 5.3లక్షల టన్నుల నిల్వలున్నాయి. వీటి నుంచి 82 వేల టన్నులు అదే ఏడాది వెలికి తీయగా ఒక్క ఆస్ట్రేలియా లోనే 40, చిలీ 18, చైనా 14, అర్జెంటీనాలో 6.2 వేల టన్నులు వెలికి తీశారు. మరుసటి ఏడాది లక్ష టన్నులకు పెరిగింది. దీనిలో అమెరికా వాటా కేవలం ఒక్క శాతమే ఉంది.

2020లో ప్రపంచమంతటా 30 లక్షల విద్యుత్ వాహనాలను కొనుగోలు చేస్తే మరుసటి ఏడాదికి 66 లక్షలకు పెరిగాయి. మార్కెట్‌లో వీటి వాటా 9 శాతం. రానున్న పది సంవత్సరాల్లో పెట్రోలు, డీజిలు మోటారు వాహనాల కొనుగోలును క్రమంగా తగ్గిస్తామని అనేక దేశాల ప్రభుత్వాలు ప్రకటించాయి. చమురు ధరలు పెరగటంతో సాధారణ పౌరులు కూడా వాటివైపే మొగ్గుతున్నారు. మోటారు వాహనాలు, ఇతర రంగాల్లో చిప్స్ ప్రాధాన్యత ఎలా పెరిగిందో లిథియం బ్యాటరీలు కూడా అంతే ప్రాధాన్యత వహించనున్నాయి. అందుకే ఆరు దశాబ్దాల క్రితం చమురు దేశాలు మార్కెట్‌ను అదుపు చేసేందుకు ఒపెక్ సంస్థను ఏర్పాటు చేసినట్లుగా లిథియం ఖనిజం ఉన్న దేశాలు కూడా ఒక్కటైతే అమెరికా, జపాన్, ఐరోపా లోని వాహన తయారీ కంపెనీలు విద్యుత్ వాహన రంగంలో అడుగు పెట్టాలంటే ఇబ్బందులు తలెత్తుతాయి. టైమ్ పత్రిక విశ్లేషణలో వెల్లడించిన భయమదే.

లాటిన్ అమెరికా దేశాల్లో లిథియం నిల్వలున్నాయి. పెరూ ఎన్నికల్లో గెలిచిన వామపక్ష నేత పెడ్రో కాస్టిలో ప్రభుత్వాన్ని కుట్రతో కూల్చివేసి అధికారానికి వచ్చిన అమెరికా అనుకూల ప్రభుత్వం ఏప్రిల్ 10న ఒక ప్రకటన చేస్తూ అమెరికా లిథియం కంపెనీ అనుబంధ కెనడా కంపెనీకి లిథియం ఖనిజ గనులను అప్పగిస్తున్నట్లు ప్రకటించింది. దాన్ని వ్యతిరేకిస్తూ పెరువియన్లు ఆందోళన చేస్తున్నారు. ప్రభుత్వ రంగంలోనే కొనసాగాలని డిమాండ్ చేస్తున్నారు. కుట్ర పూరితంగా అధికారానికి వచ్చిన ప్రభుత్వానికి తెలుపుతున్న నిరసనలో భాగంగా ఈ డిమాండ్‌ను కూడా చేర్చారు. కార్పొరేట్ల లాభాలు, ఇతర లబ్ధి గురించి చూపుతున్న శ్రద్ధ ఆ ప్రాంత పౌరుల పట్ల లేదని, తమ డిమాండ్లను విస్మరిస్తే ఖనిజ తవ్వకాలను అనుమతించేది లేదని నిరసనకారులు స్పష్టం చేస్తున్నారు. ఖనిజమున్న పూనో ప్రాంతంలోని స్థానిక తెగలకు చెందిన మూడు వేల మంది ప్రతినిధులు సమావేశమై ఆ ఖనిజం మీద సంపూర్ణ హక్కు తమదేనని, తమ సంక్షేమానికే వనరులను వినియోగించాలని, తమను సంప్రదించకుండా నిర్ణయాలు చేస్తే కుదరదని స్పష్టం చేశారు. ముడిసరకులను ఎగుమతి చేసే ప్రాంతంగా, దేశంగా మారిస్తే సహించేది లేదని పరిశ్రమలను పెట్టి తమకు ఉపాధి కల్పించాలని కోరుతున్నారు.

టైమ్ వంటి కార్పొరేట్ మీడియాకు జన ఆకాంక్షలు పట్టవు. కొద్ది రోజుల క్రితం చిలీ ప్రభుత్వం లిథియం గనులను ప్రభుత్వ అదుపులోకి తేవాలని ఒక ప్రణాళికను ప్రకటించింది. ప్రస్తుతం అక్కడ తవ్వకాలు సాగిస్తున్న రెండు అమెరికన్ కంపెనీలను కొన్ని సంవత్సరాల తరువాత అంతిమంగా ప్రభుత్వ రంగ సంస్థకు అప్పగించటం, కొత్తగా జరిపే తవ్వకాలను ఆధునిక పరిజ్ఞానంతో ప్రభుత్వ-ప్రయివేటు భాగస్వామ్యంలో చేపట్టాలని ప్రతిపాదించారు. అనేక దేశాల్లో ఈ పాక్షిక జాతీయాకరణ ప్రతిపాదనలను ముందుకు తెస్తున్నారు. చమురు దేశాల్లో ఒపెక్ ఏర్పాటును కూడా నాడు బహుళజాతి గుత్త సంస్థలు అంగీకరించలేదు, విఫలం చేసేందుకు చూశారు. మన దేశంతో సహా అనేక దేశాలు చమురు ఉత్పత్తి, మార్కెటింగ్ విదేశీ కంపెనీలను జాతీయం చేశారు. ఒపెక్ ఇప్పుడు రష్యాతో సహా 40 శాతం చమురు సరఫరాను అదుపు చేస్తున్నది. లిథియం అంశంలో కూడా అదే జరిగితే లాభాలు తెచ్చే మరో గంగిగోవు తమకు దక్కదని బహుళజాతి సంస్థలు ఆందోళన చెందుతున్నాయి.

1995లో ప్రపంచ లిథియం ఉత్పత్తిలో మూడో వంతు వాటా కలిగి ఉన్న అమెరికా ఇప్పుడు ఒక శాతానికి పడిపోయింది. దాని గనుల్లో ఉన్న నిల్వలు కూడా తగ్గినట్లు చెబుతున్నారు. ఈ ఖనిజానికి డిమాండ్ పెరుగుతున్న దశలో తమ ఆటో రంగానికి అవసరమైన దానిని చేజిక్కించుకొనేందుకు అక్కడి కంపెనీలు తప్పకుండా చూస్తాయి. చైనాలో ఉన్న గనులతో పాటు విదేశాల్లో కూడా దాని కంపెనీలకు 5.6 బిలియన్ డాలర్ల ఆస్తులు ఉన్నాయి. బాటరీలకు అవసరమైన ప్రపంచ ముడి ఖనిజంలో 60 శాతం మేరకు చైనాలో శుద్ధి చేస్తున్నారు. డిమాండ్ పెరిగే కొద్దీ చిలీ ప్రపంచ కేంద్రంగా మారే అవకాశం ఉంది. ప్రపంచంలోని లిథియం నిల్వల్లో 60 శాతం చిలీ, బొలీవియా, అర్జెంటీనా త్రికోణ ప్రాంతంలో ఉన్నట్లు ప్రపంచ ఆర్థిక వేదిక చెబుతున్నది. ఫోన్లు, కార్లకు అవసరమైన బాటరీలకు ఇది అనువుగా ఉండటంతో ఒక దశలో డిమాండ్ విపరీతంగా పెరిగింది. గతేడాది నవంబరులో టన్ను ధర 14 నుంచి 80 వేల డాలర్లకు చేరి తరువాత తగ్గింది. 2040 నాటికి ఇప్పుడున్న డిమాండ్ 40 రెట్లు పెరుగుతుందని మార్కెట్ వర్గాల అంచనా. ఇప్పటికే ప్రయివేటు రంగంలో ఉన్న చిలీ అమెరికన్ కంపెనీల అనుమతి గడువు 2030లో ముగియనున్నది. దానిని పొడిగిస్తారా లేక సంయుక్త భాగస్వామ్యం లోకి మారుస్తారా అన్న అనుమానాలతో ఆ కంపెనీల వాటాల ధరలు పడిపోయాయి. ప్రభుత్వ రంగం లోని చిలీ రాగి కంపెనీ ప్రపంచంలో అతి పెద్ద ఉత్పత్తిదారుగా ఉంది. అదే మాదిరి లిథియం కంపెనీని కూడా ఏర్పాటు చేసేందుకు పూనుకున్నారు. ఈ పూర్వ రంగంలో అది తెచ్చే లాభాల కోసం సామ్రాజ్యవాదులు ఎన్ని కుట్రలకైనా పాల్పడే అవకాశం ఉంది. చిలీ రాగి గనులకూ ప్రసిద్ధి అన్నది తెలిసిందే. ప్రపంచంలో అతి పెద్ద పరిశ్రమను అక్కడ 1973లో అధికారానికి వచ్చిన వామపక్ష నేత సాల్వెడార్ అలెండీ జాతీయం చేయటాన్ని అమెరికా, కార్పొరేట్ సంస్థలు సహించలేక కుట్ర చేసి ప్రభుత్వాన్ని కూల్చివేశారు. మిలిటరీ తిరుగుబాటుతో అలెండీని హత్య చేశారు. ఇప్పుడు లిథియం పాక్షిక జాతీయాకరణ నిర్ణయం నాటి పరిణామాలను గుర్తుకు తెచ్చిందని కొందరు పేర్కొన్నారు.

★

జనవాక్యం

ఉపాధి కూలీలకు ఎక్కువ పనిదినాలు

గ్రామీణ ప్రాంతాల్లోని ఉపాధి కూలీలకు ఎక్కువ పని దినాలు కల్పించి, వారి జీవన ప్రమాణాలు పెంచాలి. గ్రామాల్లో ఖరీఫ్, రబీ పంటల పనులు సుమారు మూడు నెలలు మాత్రమే వుంటాయి. మిగతా సమయాల్లో కూలీలు ఇతర ప్రాంతాలకు ఆటోలో దిన కూలీలుగా వెళ్ళి వస్తున్నారు. దీంతో రవాణా చార్జీలు పోను చాలీచాలని కూలీతో వారు జీవిస్తున్నారు. ఇతర ప్రదేశాల కు కూలీలు వాహనాల్లో వెళ్ళినప్పుడు అనుకోకుండా ప్రమాదాలు జరిగితే ఆ కుటుంబాలు వీధిన పడుతున్న సంఘటనలను మనం ప్రత్యక్షంగా చూస్తూనే ఉన్నాం. గ్రామీణ ప్రాంతాల్లో కూలి పనులు చేస్తూ జీవనం చేసే వారి సంఖ్య అధికం గా వుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎడాపెడా పన్ను లు పెంచడం తోనిత్యావసర వస్తువులు ధరలు నింగి నంటి కూలీలు విల విలాడుతున్నారు. ఉపాధి కూలీని 272 రూపాయి లకుపెంచి నట్టు అధికారులు తెలుపుతున్నారు. ఈ దృష్ట్యా ఉపాధి కూలీలకు ఎక్కువ పని దినాలు కలిపిస్తే...వారు ఉన్న వూరిలోనే ఉపాధి పనులు చేసుకుంటూ జీవనం సాగించగలరు.

- జి.సూర్యనారాయణ, బందలాయి చెరువు, కృష్ణా జిల్లా.

బిజెపి ఓటమే లక్ష్యంగా ప్రతిపక్షాల ఐక్యత

- రాష్ట్ర స్థాయిల్లో వ్యూహాలు అవసరం
- కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు పినరయి విజయన్ కేరళ ముఖ్యమంత్రిగా అధికార బాధ్యతలు చేపట్టి ఈ నెలాఖరుకు ఏడేళ్లు పూర్తి చేసుకుంటున్నారు. రాష్ట్రాల హక్కులను హరిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న అనేక నిర్ణయాలపై కేరళ ముఖ్యమంత్రిగా ఆయన ఎనలేని పోరాటం చేస్తున్నారు. రాష్ట్రాల హక్కుల కోసం, కేంద్రం నుంచి రావాల్సిన నిధుల కోసం ఇతర ప్రతిపక్షాల పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులను కలుపుకొని వివిధ రూపాల్లో సమిష్టి పోరాటం సాగిస్తున్నారు. కేరళ అభివృద్ధికి వినూత్న ప్రణాళికలు రచిస్తూ ఆదర్శ పాలన అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఒక జాతీయ వార్తా సంస్థకు ఆయన ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ ఇంటర్వ్యూ సారాంశం.

కేంద్రంతో రాష్ట్రాలకు వస్తున్న వివిధ సమస్యలపై ప్రతిపక్ష ముఖ్యమంత్రులు ఏకమవుతున్నారు. సీనియర్ ముఖ్యమంత్రుల్లో ఒకరిగా మీ అభిప్రాయమేంటి?

- కేంద్రం చర్యల వల్ల ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నాయి. సమాఖ్య స్ఫూర్తిని బిజెపి పదేపదే నీరుగారుస్తోంది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను తరుచూ ఇరుకున పెడుతోంది. అధికారాలను కేంద్రీకరిస్తూ ఆధిపత్య ధోరణి ప్రదర్శిస్తోంది. రాష్ట్రాల ప్రత్యేక అంశాల్లో కేంద్రం జోక్యం చేసుకునే ధోరణిని పెరుగుతోంది. రాష్ట్రాల హక్కులు, అధికారాలను కేంద్రం లాక్కుంటోంది. ఈ వైఖరిపై నిరసనలు వెల్లువెత్తుతున్నా, కేంద్రం పట్టించుకోవడం లేదు. కేంద్రాన్ని నిలదీస్తున్న రాష్ట్రాలపై కేంద్ర దర్యాప్తు సంస్థలు, గవర్నర్ల వ్యవస్థ ద్వారా వేధింపులకు పాల్పడుతున్నారు. దీనిని ప్రజలు కూడా గమనిస్తున్నారు. అసెంబ్లీలు ఆమోదించిన బిల్లులకు ఆమోదం లభించని సందర్భాలు అనేకం ఉన్నాయి. గవర్నర్లు కేంద్రం ఏజెంట్లుగా వ్యవహరిస్తున్నారు.

గవర్నర్ల తీరు పలు రాష్ట్రాల్లో వివాదస్పదంగా మారింది. తమిళనాడు, తెలంగాణ కోర్టులను కూడా ఆశ్రయిస్తున్నాయి. కేరళలో పరిస్థితి ఏమిటి?

- కేరళలో గవర్నర్ ఇలాంటి ఎత్తుగడలు వేయరాదని కోరుకుంటున్నాం. గవర్నర్లు తమ వైఖరి మర్చుకోవాలి. ప్రస్తుతం మాకు అలాంటి పరిస్థితి రావడం లేదు. అయితే గవర్నర్ల తీరులో మార్పు వస్తుందని ఆశించాం.కానీ మార్పు కనిపించడం లేదు. కాబట్టి ఈ పరిస్థితుల్లో ఏమి చేయాలన్నది ఆలోచిస్తున్నాం.

కేరళపై బిజెపి ప్రత్యేక దృష్టి సారిస్తోంది కదా? ప్రధాని రోడ్ షోలు కూడా నిర్వహిస్తున్నారు. ఇదంతా బిజెపికి కలిసివస్తుందా?

- అధికార పార్టీగా ఎదగడానికి బిజెపి పలు వ్యూహాత్మక మార్గాలను అనుసరించింది. కేరళ పరిస్థితులను అందుకు అనుగుణంగా మలుచుకొవాలని కుట్ర చేస్తున్నారు. అయితే కేరళ దేశంలోనే వైవిధ్యభరితమైనదని తెలుసుకోవాలి. కేరళీయులు బిజెపి సిద్ధాంతాన్ని దరి చేరనివ్వరు. ఇది బిజెపికి కూడా తెలుసు. ఇప్పటికే అనేక ప్రయత్నాలు చేసి విఫలమయ్యారు. కేరళలో అడుగుపెట్టలేకపోయారు. అందుకనే ఇప్పుడు మైనార్టీలను బూచిగా చూపి రాజకీయ పబ్బం గడుపుకొనే కుట్రలు చేస్తున్నారు. బిజెపి అనేది ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో నడిచే మతతత్వ పార్టీ అని అందరికీ తెలుసు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో నిత్యం మైనార్టీలపై దాడులు జరుగుతున్నాయి. ఆ రాష్ట్రాల్లో మైనార్టీలను ఎలా చూస్తారో అందరికీ తెలిసిందే. ఇలాంటి వినాశకర ఎత్తుగడలను కేరళ వ్యతిరేకిస్తుంది. కేరళలో మైనార్టీలు అభద్రతగా ఏమాత్రమూ భావించడం లేదు.

బిజెపి సాగిస్తున్న ఈ దాడులను కేరళలో వామపక్షాలు ఎలా ఎదుర్కొంటాయి?

- ఇందుకేమీ ప్రత్యేక ప్రణాళిక అవసరం లేదు. ఎందుకంటే మేము చాలా కాలంగా అనుసరిస్తున్న విధానం ఉంది. ఆ విధానం, వైఖరి కారణంగానే కేరళ విభిన్నంగా నిలుస్తోంది. కేరళలో వామపక్షాల బలం అదే. అదే కేరళలో లౌకికవాదానానికి అతిపెద్ద హామీ. వామపక్షాలను బలహీనపరిచేందుకు ఇంతకుముందు ఎత్తులు వేశారు. ఇప్పుడూ వేస్తున్నారు. కానీ అదేమంత సులువైన వ్యవహారం కాదు. వారి ఆగడాలు ఫలించవు. సెక్యులరిజాన్ని కాపాడతామని ప్రజలకు తెలుసు.

కేరళలో బిజెపితో పోరాడే సత్తా కాంగ్రెస్‌కు ఉందా?

- జాతీయ స్థాయిలో బిజెపి పట్ల కాంగ్రెస్ వైఖరి ఎలా ఉన్నా..కేరళలో మాత్రం అది బిజెపితో కలిసే పనిచేస్తోంది. ఎల్‌డిఎఫ్‌ను ఎదుర్కోవడానికి మతతత్వ పార్టీలతో పొత్తు పెట్టుకోవడానికి కూడా కాంగ్రెస్ వెనుకాడటం లేదు. కేరళ పరిణామాలు గమనించే ఎవ్వరికైనా ఈ విషయం అర్థం అవుతుంది. కేరళలో యుడిఎఫ్, బిజెపి రెండూ కలిసేవున్నాయి. కాంగ్రెస్ జాతీయ వైఖరికి ఇది విరుద్ధం. కేరళలో బిజెపితో కాంగ్రెస్ పోరాడుతుందనే భావన లౌకికవాదులెవ్వరికీ లేదు.

లోక్‌సభ ఎన్నికలకు ఏడాది సమయం ఉంది. ప్రతిపక్షాల ఐక్యతపై మీరేమంటారు?

- బిజెపిని ఒంటరి పాల్జేసి, ఓడించేందుకు జాతీయ స్థాయిలో ప్రతిపక్షాల ఐక్యత అవసరం. దీని అర్థం ప్రతిపక్షాలన్నీ ఉమ్మడి అభ్యర్థిని కలిగి ఉండటం కాదు. బిజెపిని ఓడించేందుకు ఏకతాటిపై రావడమే. రాష్ట్రాల స్థాయిల్లోనూ బిజెపిని ఓడించేందుకు వ్యూహాలు అవసరం. సిపిఎం ఇప్పటికే ఈ పిలుపునిచ్చింది. ఇందుకు భావసారూప్యత గల పార్టీలు సహకరించాలి. కేరళ విషయానికి వస్తే బిజెపి ఒక్క సీటు కూడా గెలుచుకునే అవకాశం లేదు.

ఎల్‌డిఎఫ్ 2.0 ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకుంటోంది. పాలనలో ఏవైనా లోపాలు గుర్తించారా?

- లోపపాలేమీ లేవు. కాంగ్రెస్, బిజెపి చేస్తున్న ఆరోపణలు ఉద్దేశపూర్వకమైనవి. ఇది కేరళీయులను తప్పుదోవ పట్టించే ప్రయత్నమే. ఎల్‌డిఎఫ్‌ను లక్ష్యంగా చేసుకునేందుకు కాంగ్రెస్ నేతృత్వ యుడిఎఫ్ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నుంచి ప్రత్యేక సహాయాన్ని కూడా అర్థిస్తున్నాయి. బిజెపి, కాంగ్రెస్ రెండూ ఒక్కటై కుట్రలు చేస్తున్నాయి. రెండేళ్ల క్రితం అసెంబ్లీ ఎన్నికల్లో ఈ విషయం చాలా స్పష్టంగా కనిపించింది. కేంద్ర ఏజెన్సీలను ఉపయోగించారు. కానీ ప్రజలు వారికి గట్టి గుణపాఠం చెప్పారు. అందుకే ప్రజలు ఎల్‌డిఎఫ్‌కు మరోసారి అవకాశం ఇచ్చారు. ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు అండగా నిలుస్తున్నారు.

రాబోయే కాలానికి మీ కార్యాచరణ ఏమిటి?

- ఇక ముందుకు కూడా ప్రజల శ్రేయస్సు కోరే ప్రత్యామ్నాయ అజెండానే కొనసాగిస్తాం. అన్నింటా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లాల్డి. రాబోయే మూడేళ్లకు మాత్రమే కాదు.. రాబోయే పదేళ్లు, 25 ఏళ్ల అభివృద్ధి ప్రణాళికలు రూపొందించుకోవాలి. అభివృద్ధి చెందిన దేశాలతో సమానంగా కేరళను ఎలా తీర్చిదిద్దగలం? ఇందుకోసం నలుమూలాలకు విస్తరించే అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తున్నాం. వీటితో పాటు ప్రజా సంక్షేమ కార్యక్రమాలు కూడా కొనసాగిస్తాం. అభివృద్ధి, సంక్షేమం రెండు గుర్రాలుగా పని చేయాలి. ఇదే మా అజెండా.

కర్ణాటక ఎన్నికలపై మీ అంచనా?

- కర్ణాటకలో బిజెపికి వ్యతిరేకంగా సెంటిమెంట్ పెరుగుతోంది. బిజెపి ప్రభుత్వంపై ప్రజలు విసిగిపోయారని సాధారణ వాతావరణం నెలకొంది.

'కేరళ స్టోరీ' చిత్రంపై అభ్యంతరాలేమిటీ?

- వాస్తవాలతో సంబంధం లేకుండా తెరకెక్కించిన చిత్రమిది. ఒక చెత్త సినిమా. 'లవ్ జిహాద్' అనే అంశమే పెద్ద కుట్ర. సుప్రీం కోర్టు కూడా దీనిని పరిశీలిస్తోంది. 'లవ్ జిహాద్' అనేది ఎక్కడా లేదని స్వయంగా కేంద్ర మంత్రి పార్లమెంట్‌లో ప్రకటించారు. ప్రజల మధ్య విభేదాలు రాజేసి లబ్దిపొందేందుకు సంఘ్ పరివారం తెరకెక్కిస్తున్న చిత్రమిది. ప్రజలను చీల్చడమే ఇలాంటి ప్రచారాల వెనుకున్న ఎత్తుగడ. ఫిర్యాదులు లేకపోయిన విద్వేషపూరిత ప్రసంగాలపై కేసులు నమోదు చేయాలని సుప్రీం కోర్టు ఇప్పటికే రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసింది. సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన ఈ ఆదేశాలకు అనుగుణంగా 'కేరళ స్టోరీ' చిత్రంపై అవసరమైతే చట్టబద్ధమైన చర్యలు తీసుకుంటాం.

కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి : తరిగామి

శ్రీనగర్ : అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా సిఐటియు శ్రీనగర్‌లోని ప్రెస్‌క్లబ్ వద్ద ర్యాలీ నిర్వహించింది. ఈ ర్యాలీకి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు హాజరయ్యారు. ర్యాలీనుద్దేశించి సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే యూసఫ్ తరిగామి మాట్లాడారు. హక్కుల సాధన, పరిరక్షణ కోసం నిరంతరంగా పోరు బాటలో పయనించే కార్మికులకు విప్లవ అభినందనలు తెలియచేశారు. కార్మికుల సమస్యలు పరిష్కరించడానికి బదులుగా వారిపై ప్రస్తుత పాలక పక్షం అణిచితవేత చర్యలకు పాల్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అనుసరించే విధానాలతో సామాన్యుల జీవనోపాధులు దెబ్బతింటున్నాయన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో తమ హక్కుల పరిరక్షణ కోసం, జాతీయాస్తులను రక్షించుకోవడం కోసం కార్మిక వర్గంలో విస్తృత ఐక్యత అవసరమని అన్నారు. సిఐటియు నేత మహ్మద్ అఫ్జల్ పారీ మాట్లాడుతూ, పెన్షన్, పిఎఫ్, ఆరోగ్య బీమా వంటి ప్రయోజనాలను దశాబ్దాలుగా పోరాటం సాగించి సాధించుకున్నామన్నారు. కానీ పెన్షన్ నిధులను, ప్రావిడెంట్ ఫండ్‌లను ప్రైవేటీకరించడం, సబ్సిడీల్లో కోత విధించడం ద్వారా ఆ ప్రయోజనాలన్నీ ప్రమాదంలో పడుతున్నాయన్నారు.

ఢిల్లీ ఘర్షణల కేసులో పోలీసుల పిటిషన్ కొట్టివేత

న్యూఢిల్లీ : ఈశాన్య ఢిల్లీ ఘర్షణల కేసులో ముగ్గురు విద్యార్థి కార్యకర్తలకు మంజూరు చేసిన బెయిల్‌కు వ్యతిరేకంగా ఢిల్లీ పోలీసులు దాఖలు చేసిన పిటిషన్లను సుప్రీం కోర్టు మంగళవారం కొట్టివేసింది. ఈ మేరకు జస్టిస్ ఎస్.కె.కౌల్, జస్టిస్ అమనుల్లాలు ఆదేశాలు జారీ చేశారు. పౌరసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా నిరసనలు జరుగుతున్న సమయంలో మత హింస రాజేసిన సంఘ్ పరివార్ దానిని తప్పుదారి పట్టించేందుకు పలువురు విద్యార్థులపై అక్రమ కేసులు బనాయించిన సంగతి తెలిసిందే. ఈ కేసులో అరెస్టు అయిన విద్యార్థి కార్యకర్తలు నటాషా నర్వాల్, దేవాంగన కలిత, అసిఫ్ ఇక్బాల్ తన్హాలకు బెయిల్ మంజూరు చేస్తూ గతేడాది జూన్ 15న ఢిల్లీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అయితే వాటిని సవాలు చేస్తూ ఢిల్లీ పోలీసులు దాఖలు చేసిన ఈ పిటిషన్లను విచారించిన కోర్టు బెయిల్ ఉత్తర్వులను సమర్థించింది. పిటిషన్లను కొట్టివేసింది.

బిల్కిస్ బానో పిటిషన్‌పై విచారణ 9కి వాయిదా

న్యూఢిల్లీ : బిల్కిస్ బానో గ్యాంగ్ రేప్, ఆమె కుటుంబ సభ్యుల హత్య కేసులోని 11 మంది దోషులను గతేడాది నిర్దోషులుగా విడిచిపెట్టడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణను మే 9వ తేదీకి సుప్రీం వాయిదా వేసింది. దోషులకు శిక్ష తగ్గింపునకు సంబంధించి ఒరిజినల్ రికార్డులను ఇవ్వాల్సిందిగా మార్చి 27న కోర్టు జారీ చేసిన ఆదేశాలను సమీక్షించడానికి ఎలాంటి పిటిషన్ వేయలేదని, కేంద్రం, గుజరాత్ తరపున వాదనలు వినిపిస్తున్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీం బెంచ్‌కు తెలిపారు. బిల్కిస్ బానో కాకుండా ఇతరులు దీనిపై పిటిషన్లు దాఖలు చేయడానికి సంబంధించి ప్రారంభంలో సొలిసిటర్ జనరల్ ప్రాథమిక అభ్యంతరాలు లేవనెత్తారు. క్రిమినల్ కేసుల్లో ప్రతీసారీ ఇలా థర్డ్ పార్టీలు కోర్టుకు వస్తే తీవ్ర పర్యవసానాలు వుంటాయని అన్నారు. బానో వేసిన పిటిషన్‌కు సమాధానాలు ఇవ్వడానికి తమకు సమయం కావాలంటూ దోషుల తరపున న్యాయవాదులు కోరడంతో దీనిపై విచారణను బెంచ్ 9వ తేదీకి వాయిదా వేసింది.

అవినీతిలో బిజెపి రికార్డులు : రాహుల్

బెంగళూరు : కర్ణాటకలో బిజెపి ప్రభుత్వం అవినీతిలో ప్రపంచ రికార్డులన్నీ బద్దలు కొట్టిందని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ విమర్శించారు. శివమొగ్గ జిల్లా తిరుత్తహల్లిలో మంగళవారం జరిగిన ఎన్నికల ప్రచారసభలో రాహుల్ ప్రసంగించారు. కర్ణాటకలోని కాంట్రాక్టర్లందరూ కలిసి బిజెపి ప్రభుత్వం 40 శాతం కమీషన్ అంటూ తమను వేధిస్తోందంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి లేఖ రాసినా ఆయన పట్టించుకోలేదని రాహుల్ పేర్కొన్నారు. మోడీ ఎంతసేపూ స్వీయ గొప్పలు చెప్పుకోవడం మినహా అవినీతిని అరికట్టేందుకు చిన్నపాటి చర్య కూడా తీసుకోలేకపోయారనీ, కర్ణాటక ప్రజల భవిష్యత్ గురించి మాట్లాడేందుకు కూడా ఆయనకు మనస్కరించడం లేదని రాహుల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో అవినీతి, నిరుద్యోగిత, ధరల పెరుగుదల ఈ మూడే ప్రధానాంశాలు అని తెలిపారు. బిజెపి నేతలు తమ సొంత నాయకులైన బిఎస్ ఎడ్యూరప్ప, బసవరాజ్ బొమ్మై పేర్లు చెప్పుకునేందుకు కూడా జంకుతున్నారనీ, బిజెపి పాలనలో రాష్ట్రం అవినీతి, కుంభకోణాల్లో కూరుకుపోయిందని రాహుల్ విమర్శించారు. ఈ కార్యక్రమంలో నటుడు శివరాజ్‌కుమార్, ఎఐసిసి ప్రధానకార్యదర్శి కెసి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

అవినీతి పెంచాలన్నది కాంగ్రెస్ ధ్యేయం : మోడీ

బెంగళూరు : కర్ణాటకలో బిజెపి ప్రతి పనికీ 40 శాతం కమీషన్ తీసుకుంటూ అవినీతి సామ్రాజ్యాన్ని నిర్మించిందన్న విమర్శలపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరోక్షంగా స్పందించారు. కాంగ్రెస్‌ది 85 శాతం కమీషన్ అవినీతి అంటూ విమర్శలు గుప్పించారు. విజయనగర జిల్లా హోస్పేట నియోజకవర్గంలో మంగళవారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో మోడీ ప్రసంగించారు. వాస్తవానికి ప్రతిపక్ష పార్టీయే అవినీతిని మరింత పెంచాలని ధ్యేయంగా పెట్టుకుందని మోడీ అన్నారు. కుటుంబ పెద్దగా ప్రతి మహిళకు రూ.2000, నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నెలకు పది కిలోల ఉచిత రేషన్, నిరుద్యోగులకు ప్రతి నెలా రూ.3 వేలు భృతి, మహిళలకు ఉచిత ప్రయాణం ఇవన్నీ కూడా 85 శాతం కమీషన్ వసూలు చేసేందుకు కాంగ్రెస్ రచించిన పెద్ద ప్రాజెక్టు అని మోడీ ఆరోపించారు. దేశ ప్రజల విశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్ ఉనికిని కాపాడుకునేందుకు అనేక ప్రయత్నాలు చేస్తోందని ఆయన అన్నారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే చరిత్ర కాంగ్రెస్‌కు లేదని, కేవలం ప్రజలను లూటీ చేయడమే దాని చరిత్ర అని తీవ్రస్థాయిలో ఆరోపణలు గుప్పించారు.



గ్రేటర్ నోయిడాలో కదంతొక్కిన అన్నదాతలు

- మహాపంచాయత్‌కు వేలాదిగా తరలివచ్చిన రైతులు
- యుపి, గ్రేటర్ నోయిడా అథారిటీ ఒప్పందం అమల్జేయాలని డిమాండ్

ప్రజాశక్తి - న్యూఢిల్లీ బ్యూరో

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం, గ్రేటర్ నోయిడా అథారిటీ ఒప్పందాన్ని అమలు చేయాలని కోరుతూ అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) ఆధ్వర్యంలో అన్నదాతలు కదంతొక్కారు. 8 రోజులగా వివిధ రూపాల్లో ఉద్యమిస్తున్న రైతన్నలు మంగళవారం నాడు గ్రేటర్ నోయిడా డెవలప్‌మెంట్ అథారిటీ వద్ద మహాపంచాయత్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేలాది మంది రైతులు తరలివచ్చి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న రైతు, ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసన తెలియజేశారు. తమ డిమాండ్లు నెరవేరే వరకు ధర్నాను కొనసాగిస్తామని నినదించారు. గౌతమ్‌బుద్ధ నగర్‌లోని ప్రతి గ్రామానికి ఉద్యమాన్ని విస్తరింపజేస్తామని ప్రతిజ్ఞ చేశారు. స్థానిక సీనియర్ కిసాన్ సభ నేత జగదీష్ లంబెర్దార్ అధ్యక్షతన జరిగిన ఈ మహాపంచాయత్‌కు హాజరైన వేలాది మంది రైతులను ఉద్దేశించి ఎఐకెఎస్ ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్ ప్రసంగించారు. రైతుల సమస్యలు పరిష్కరించే వరకూ ఉద్యమం కొనసాగిస్తామని తెలిపారు. ఎఐకెఎస్ కోశాధికారి

పికృష్ణప్రసాద్, కేంద్ర కమిటీ సభ్యులు సభ్యులు పుష్పంద్ర త్యాగి, మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహాపంచాయత్ ప్రధాన డిమాండ్లు ..

- ఒప్పందం ప్రకారం అభివృద్ధి చేసిన ప్లాట్లలో 10 శాతం రైతులకు కేటాయించాలి.
- కొత్త చట్టం ప్రకారం గ్రామం సర్కిల్ రేటును నాలుగు రెట్లు పెంచాలి. చదరపు మీటరుకు రూ. 24,000 పరిహారం ప్రకటించాలి.
- అథారిటీ అన్ని రెసిడెన్షియల్ పథకాలలో 17.5 శాతం కిసాన్ కోటా అందించాలి.
- రైతులతో 1997 ఒప్పందం ప్రకారం 10 శాతం జనాభాకు ప్లాట్లు ఇచ్చే విధానాన్ని వెంటనే పునరుద్ధరించాలి.
- 120 చదరపు మీటర్ల కనీస ప్లాట్ సైజు విధానాన్ని వెంటనే పునరుద్ధరించాలి.
- భూమి లేని కుటుంబాలకు పట్వారీ ఒప్పందం ప్రకారం 40 చదరపు మీటర్ల ప్లాట్లు ఇవ్వాలి.
- బాధిత కుటుంబాలకు అధికార ప్రాంతంలో ఉచిత విద్య, చికిత్స సౌకర్యం కల్పించాలి.

స్పేస్ ఎక్స్ పై పర్యావరణ వేత్తల ఆందోళన

- లాంచ్ లైసెన్స్‌ను రద్దు చేయాలని డిమాండ్

వాషింగ్టన్ : దక్షిణ టెక్సాస్‌లో జాతీయ వన్యప్రాణి సంరక్షణ కేంద్రానికి పక్కనే ఎలాన్ మస్క్ స్పేస్ ఎక్స్ రాకెట్ లాంచ్ కార్యకలాపాల విస్తరణకు ఫెడరల్ పౌర విమానయాన శాఖ ఆమోదం ఇవ్వడంపై పర్యావరణ పరిరక్షణ గ్రూపులు దావా వేశాయి. ఈ ఆమోద ముద్ర ఇవ్వడానికి ముందు పర్యావరణ పరిరక్షణపై విస్తృతంగా అధ్యయనం చేయలేదని ఆ గ్రూపులు విమర్శించాయి. కొత్త జనరేషన్ స్టార్‌షిప్ రాకెట్‌ను రోదసీలోకి పంపించడానికి గానూ కొత్త ఎఫ్ఎఎ లైసెన్స్ వచ్చిందని స్పేస్ ఎక్స్ ప్రకటించిన 11 రోజుల తర్వాత ఈ కేసు దాఖలైంది. బొకా చికా స్టేట్ పార్క్‌కు సమీపంలో ఈ వన్యప్రాణి సంరక్షణా కేంద్రం వుంది. పెద్ద పెద్ద శబ్దాలు, కాంతి కాలుష్యం, నిర్మాణ పనులు, రోడ్డు ట్రాఫిక్ ఇవన్నింటితో ఆ ప్రాంతంలో మరింత దెబ్బతింటుందని ఆ గ్రూపులు తమ ఫిర్యాదులో పేర్కొన్నాయి. వీటివల్ల అంతరించి పోతున్న జాతులున్న ఆ సంరక్షణ కేంద్రం ప్రమాదంలో పడుతుందని తెలిపాయి. తక్షణమే ఎఫ్ఎఎ లైసెన్స్‌ను రద్దు చేసి, పర్యావరణ అధ్యయనం చేపట్టాలని 31పేజీలు గల ఆ ఫిర్యాదు కోరుతోంది.

రుణాల ఊబిలో అమెరికా

- చెల్లింపులపై చేతులు ఎత్తివేత
- కాంగ్రెస్‌కు తెలిపిన ఆర్థిక మంత్రి యెలెన్

వాషింగ్టన్ : అమెరికా అప్పుల ఊబిలో కూరుకుపోయింది. రుణ చెల్లింపులు చేయలేమని చేతులు ఎత్తివేసింది. ఈ నేపథ్యంలో మరిన్ని రుణాలు చేసేందుకు అనుమతిస్తే మినహా ఇప్పటికే తీసుకున్న రుణాలను చెల్లించే పరిస్థితి లేదని అమెరికా ఆర్థిక మంత్రి జానెట్ యెలెన్ సోమవారం కాంగ్రెస్‌లో ప్రకటించారు. 'దేశం రుణాలు తీసుకునే అధికారాన్ని చట్టసభ సభ్యులు పెంచకపోయినా? ప్రపంచ ఆర్థిక సంక్షోభంగా మారే ప్రమాదాన్ని నివారించకపోయినా? జూన్ 1 నాటికి అమెరికా రుణాలు చెల్లించడం విఫలం అవడం ఖాయం. దీనిని నివారించలేం' అని జానెట్ యెలెన్ తెలిపారు. ఈ మేరకు ప్రతినిధుల సభ, సెనెట్ నేతలకు కూడా ఆయన యెలెన్ లేఖ రాశారు. అమెరికా చట్టబద్ధంగా రుణాలు తీసుకునే అధికారంపై గల 31.4 ట్రిలియన్ల డాలర్ల పరిమితిని పెంచేవిధంగా సాధ్యమైనంత త్వరగా చర్యలు తీసుకుని కోరారు. అయితే అమెరికా వద్ద కచ్చితంగా నగదు ఎప్పుడైపోతుందనే తేది ఊహించడం సాధ్యం కాదన్నారు. 'రుణ పరిమితి సంక్షోభంపై గతంలోనూ మనం పాఠాలు నేర్చుకున్నాం. రుణ పరిమితిని పెంచడానికి లేదా సస్పెండ్ చేయడానికి చివరి నిముషం వరకు వేచి వుండడం వల్ల వ్యాపార, వినియోగదారుల విశ్వాసానికి తీవ్ర ప్రమాదం వాటిల్లుతుందని మనం తెలుసుకున్నాం" అని అన్నారు. దీనివల్ల అమెరికా క్రెడిట్ రేటింగ్‌పై ప్రతికూల ప్రభావం పడుతుందన్నారు. జూన్ మొదటికల్లా అమెరికా వద్ద నగదు నిల్వలు తరిగిపోయే ప్రమాదముందని కాంగ్రెస్ బడ్జెట్ కార్యాలయం (సిబిఓ) కూడా సోమవారం హెచ్చరించింది. ఆర్థిక శాఖ తీసుకున్న అసాధారణ చర్యల ఫలితం కూడా మనం ముందు అంచనా వేసిన దానికన్నా చాలా త్వరగానే ముగుస్తోందని అన్నారు. ఫెడరల్ ప్రభుత్వ డిఫాల్ట్‌ను నివారించేందుకు అసాధారణ చర్యలు తీసుకోవడం ఆరంభించామంటూ జనవరిలో యెలెన్ కాంగ్రెస్ నేతలకు లేఖ రాశారు.

ఎన్‌సిపి అధ్యక్ష పదవికి శరద్ పవార్ రాజీనామా

ముంబయి : నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) అధ్యక్ష పదవికి శరద్ పవార్ మంగళవారం రాజీనామా చేశారు. భవిష్యత్‌లో ఏ ఎన్నికల్లోనూ పోటీ చేయనని కూడా శరద్ పవార్ ప్రకటించారు. తన రాజకీయ జ్ఞాపకాల రెండో ఎడిషన్ 'లోక్ మజే సంగతి' ఆవిష్కరణలో శరద్ పవార్ ఈ ప్రకటన చేశారు. '1960 మే 1 నుంచి 2023 వరకూ సుదీర్ఘ ప్రజా జీవితం తరువాత ఒక అడుగు వెనక్కి వేయాల్సిన అవసరం ఉంది. ఈ సుదీర్ఘ రాజకీయ జీవితం తరువాత ఎక్కడో ఒక చోట ఆగిపోవడం గురించి ఆలోచించాలి. అత్యాశతో ఉండకూడదు. అందుకే నేను ఎన్‌సిపి అధ్యక్ష పదవి నుంచి వైదొలగాలని నిర్ణయించుకున్నాను' అని శరద్ పవార్ ఒక తెలిపారు. 'పార్టీని కొత్త తరం నడిపించాల్సిన సమయం వచ్చింది. పార్టీలోని నాయకులు ఒక కమిటీగా ఏర్పడి తదుపరి అధ్యక్షుడిగా ఎవరిని ఎన్నుకోవాలనేది చర్చించి నిర్ణయం తీసుకోవాలి' అని శరద్ పవార్ తెలిపారు. 1999 నుంచి ఎన్‌సిపి అధ్యక్షులుగా శరద్ పవార్ కొనసాగుతున్న సంగతి తెలిసిందే. శరద్ పవార్ ప్రకటనతో ఎన్‌సిపి నాయకులు, కార్యకర్తల్లో ఆందోళన నెలకుంది. శరద్ పవార్ రాజీనామాకు వ్యతిరేకంగా అతని సమక్షంలోనే నినాదాలు చేశారు. రాజీనామా నిర్ణయాన్ని ఉపసంహరించకునే వరకూ ఇక్కడ నుంచి కదలమని తెలిపారు.

సిపిఎం సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చంద్రన్ కన్నుమూత

పాలక్కాడ్ : కేరళలోని తరితలకి చెందిన సిపిఎం సీనియర్ నేత, అలతూర్ మాజీ ఎమ్మెల్యే ఎం.చంద్రన్ సోమవారం సాయంత్రం కోచిలో ప్రైవేటు ఆస్పత్రిలో మరణించారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు వున్నారు. మంగళవారం ఆయన అంత్యక్రియలు జరిగాయి. ప్రస్తుతం సిఐటియు రాష్ట్ర అధ్యక్షులుగా వున్న చంద్రన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యునిగా కూడా వున్నారు. పాలక్కాడ్ జిల్లా కార్యదర్శిగా మూడుసార్లు పని చేశారు. కాన్నూర్ గ్రామ పంచాయితీ అధ్యక్షుడిగా, కుమరనల్లూర్ సర్వీస్ కో ఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షుడిగా కూడా పనిచేశారు. తరితలలో పార్టీ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. 2006 నుండి 2016 వరకు పదేళ్ళ పాటు అసెంబ్లీలో అలతూర్ సీటుకు ప్రాతినిధ్యం వహించారు. ఎమర్జన్సీ సమయంలో నెల రోజులు జైలు శిక్ష అనుభవించారు. 1987లో జిల్లా కార్యదర్శి కావడానికి ముందు పార్టీ లోకల్, ఏరియా, తాలుకా కమిటీల కార్యదర్శిగా కూడా పనిచేశారు. చంద్రన్ మృతికి ముఖ్యమంత్రి పినరయి విజయన్, రాష్ట్ర కార్యదర్శి ఎం.గోవిందన్, మంత్రి ఎం.బి.రాజేష్‌లతో పాటూ పలువురు పార్టీ నేతలు సంతాపం ప్రకటించారు.

ఓట్ ఫ్రం హోం

వినియోగించుకున్న శతాధిక వృద్ధులు

బెళగావి : ఓట్ ఫ్రం హోం అవకాశాన్ని ఎంపిక చేసుకుని బెళగావి జిల్లాలోని కొంత మంది శతాధిక వృద్ధులు తమ ఇంటి నుంచే మంగళవారం ఓటు వేశారు. వృద్ధుల ఇళ్ల వద్దకే ఎన్నికల అధికారులు బ్యాలెట్ పేపర్, సీల్ వేసిన బ్యాలెట్ బ్యాక్స్ తీసుకుని వెళ్లారు. ఓటు వేసే విధానాన్ని వివరించి వృద్ధుల చేత వేయించారు. జిల్లాలోని ఇంగాలి గ్రామానికి చెందిన 103 ఏళ్ల నాలుగు నెలలు వయస్సు ఉన్న మహదేవ్ మహలింగ ఈ విధంగానే ఎన్నికల అధికారుల సమక్షంలో తన ఇంటిలోనే ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లాలో 1,350 మందికి పైగా శతాధిక వృద్ధులు ఉన్నారని, వారందరికీ ఇంటి నుంచే ఓటు వేసే అవకాశం కల్పిస్తామని ఎన్నికల అధికారులు ఈ సందర్భంగా తెలిపారు.

రాహుల్‌కు మధ్యంతర రక్షణకు హైకోర్టు నో

అహ్మదాబాద్ : మోడీ ఇంటి పేరు కేసులో కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ దాఖలు చేసిన పిటీషన్‌పై గుజరాత్ హైకోర్టు మంగళవారం తీర్పును రిజర్వ్ చేసింది. దిగువ కోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే విధించాలని రాహుల్ చేసిన విజ్ఞప్తిని హైకోర్టు తిరస్కరించింది. వేసవి సెలవుల తరువాతే తుది తీర్పును వెల్లడిస్తామని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ కేసులో ట్రయిల్ కోర్టు రాహుల్‌కు రెండేళ్ల జైలు శిక్ష విధించింది. దీనిపై హైకోర్టును ఆశ్రయించిన రాహుల్ గాంధీ హైకోర్టు తీర్పు వచ్చే వరకూ తన జైలు శిక్షపై స్టే విధించాలని కోరారు. దీనిని హైకోర్టు తిరస్కరించింది.

1.78 లక్షల టీచర్ల నియామకానికి బీహార్ క్యాబినెట్ ఆమోదం

పాట్నా : బీహార్‌లో వివిధ రకాల పాఠశాలల్లో 1.78 లక్షల టీచర్ల నియామక ప్రతిపాదనకు రాష్ట్ర క్యాబినేట్ మంగళవారం ఆమోదం తెలిపింది. 85,477 మంది ప్రాథమిక ఉపాధ్యాయులు, 1,745 మంది ప్రాథమికోన్నత ఉపాధ్యాయులు, 90, 804 ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల నియామక ప్రతిపాదనకు ముఖ్యమంత్రి నితీష్ కుమార్ అధ్యక్షతన మంగళవారం జరిగిన క్యాబినేట్ సమావేశం ఆమోదం తెలిపింది. నియామక ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా ప్రారంభించి, ఈ ఏడాది చివరిలోగా ప్రక్రియను ముగిస్తామని క్యాబినేట్ సమావేశం అనంతరం రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఎస్ సిద్ధార్థ మీడియాకు తెలిపారు.

భారత్, ఇరాన్‌ల మధ్య సహకారం

- ఇరాన్ అధ్యక్షుడితో అజిత్ దోవల్ సమావేశం

టెహరాన్ : భారత్-ఇరాన్ సంబంధాలను ముఖ్యంగా ఆర్థిక, వాణిజ్య రంగాల్లో నూతన స్థాయికి తీసుకెళ్ళేందుకు చర్యలు తీసుకోవాలని ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసి అన్నారు. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అంతర్జాతీయ మారుతున్న భౌగోళిక, రాజకీయ మార్పుల నేపథ్యంలో షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఓ), బ్రిక్స్ వంటి గ్రూపులు అత్యంత సమర్ధవంతంగా పనిచేయాలన్నారు. ఈ మేరకు ఇరాన్ అధ్యక్ష కార్యాలయం ఒక ప్రకటన జారీ చేసింది. నూతన ప్రపంచ వ్యవస్థ ఏర్పాటు వల్ల సంభవించే పరిణామాలపై ప్రభావం చూపగలిగేలా ఇరాన్, భారత్‌లు తమ సహకారాన్ని నూతన స్థాయికి తీసుకెళ్ళాలని ఆ ప్రకటన పేర్కొంది. అనేక అంశాలు, సమస్యలను పరిష్కరించేందుకు ప్రాంతీయ గ్రూపులు చాలా సమర్ధవంతమైన వేదికలుగా పనిచేస్తాయని రైసి వ్యాఖ్యానించారు. ఇరాన్‌లో ఒక రోజు పర్యటన సందర్భంగా దోవల్, అధ్యక్షుడితో సమావేశానంతరం ఇరాన్ జాతీయ భద్రతా సలహాదారు అలీ షామ్‌ఖానితో, విదేశాంగ మంత్రి హుసేన్ అమిరాబ్దుల్లాలతో విడివిడిగా చర్చలు జరిపారు. చాబర్ ఓడరేవు అభివృద్ధి, తీవ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు గల మార్గాలు, ద్వైపాక్షిక బ్యాంకింగ్‌కి సంబంధించిన అంశాలు, ఆఫ్ఘనిస్తాన్‌లో పరిస్థితులపై వారు చర్చలు జరిపారని ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. వాణిజ్య సంబంధాలను మరింత అభివృద్ధిపరచాల్సి వుందని ఇరాన్ విదేశాంగ మంత్రి కోరారు. టెహరాన్‌లో సంయుక్త ఆర్థిక కమిషన్ సమావేశం నిర్వహించడం వల్ల ఆర్థిక సంబంధాలకు మరింత ప్రోత్సాహం అందుతుందని అన్నారు.

నాగాలాండ్‌లో చమురు పై ఎన్‌టిసి షరతులు

గౌహతి : నాగాలాండ్‌లో చమురు అన్వేషణకు నాగాలాండ్ ట్రైబ్స్ కౌన్సిల్ (ఎన్‌టిసి) కొన్ని షరతులు విధించింది. ఈ రాష్ట్రంలో సుమారు 600 మిలియన్ టన్నుల చమురు సహజ వాయువు నిల్వలు ఉన్నాయని అంచనా. అయితే తీవ్రవాదులు, ప్రతిపక్షాల నుంచి తీవ్ర వ్యతిరేకత కారణంగా ఇక్కడ 1990 నుంచి చమురు వెలికితీతను నిలిపివేశారు. అయితే ఏప్రిల్ 22న ముఖ్యమంత్రి నీఫియు రియో, అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ కూడా చమురు అన్వేషణకు సూత్రప్రాయంగా అంగీకరించడంతో మళ్లీ ఆందోళనలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో చమురు అన్వేషణకు ఎన్‌టిసి కొన్ని షరతులు విధించింది.

మీకోసం

టీ స్ట్రైయినర్స్ (స్టీలు)లో రంధ్రాలు మూసుకుపోయినప్పుడు తక్కువ మంటపై వాటిని వేడిచేస్తే పేరుకుపోయిన టీపొడి మాడిపోయి రాలిపోతుంది. ఆ తరువాత వాటిని డిటర్జెంట్‌లో శుభ్రపర్చుకోవాలి.

జీవన సౌరభం

ఏదీ దానంతట
అదే మన దగ్గరకు రాదు.
శోధించి సాధించాల్సిందే.

చిట్టీ పిట్టా పోదాం పదవే!

పొట్టకు పట్టిన గింజల మేతకు
చెట్టాపట్టాలేసుకుంటూ
చిట్టిని, చిన్నిని గూట్లో వదిలీ
చిట్టీ పిట్టా! పోదాం పదవే!

చెట్టుకు కాసిన తియ్యటి కాయలు
గుట్టుగ గబగబ కోద్దాం పదవే!
చెట్టూ చేమా రమ్మంటున్నాయ్
గట్టూ మెట్టూ కూర్చోమన్నాయ్

పట్టెడు గింజలు ముక్కున పట్టీ
బుట్టెడు పళ్ళను ఆశగ చూస్తూ
పట్టేదెలాగ? ముక్కున అంటూ
ఎట్టైనా మోసేద్దాం రావే!

ఒట్టొట్టి కబుర్లు పక్కన పెట్టీ
చెట్టో పుట్టో గాలించేద్దాం
గూట్లో వేచిన గువ్వల గుట్టూ
రట్టైనా అటు సర్పం చూస్తే

కొట్టం లోపల పశువుల అరుపులు
పాముల జాడను పట్టిస్తున్నాయ్
పిట్టా! మరలీ పోదాం పదవే
చిట్టీ, చిన్నీ గూట్లో ఉన్నాయ్!

- గుడిపూడి రాధికారాణి
94949 42583

సరైన నీడ ఏది?



చిన్నారులూ, ఇక్కడ ఒక పొట్టేలు ఉంది. ఎదురుగా కొన్ని నీడలు ఉన్నాయి. వాటిలో దీని సరైన నీడను కనిపెట్టండి.

జవాబు: 2

నేను గీసిన బొమ్మ



- ఆర్. హేమ సాయి
హాసిని,
7వ తరగతి,
అరవింద హైస్కూలు,
కుంచనపల్లి.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

తమలపాకు 'టీ'

చాలా మందికి మధ్యాహ్నం అన్నం తిన్నాక కిళ్లీ వేసుకోవడం చాలా ఇష్టం. అది తిన్నాకే 'తృప్తిగా భోజనం చేశాం' అనే అనుభూతి కలుగుతుంది. కిళ్లీలో తమలపాకు ఒక కీలక పదార్థం. ఇటువంటి తమలపాకు 'టీ' రూపంలో లభిస్తే.. ఇక ఆలస్యం ఎందుకు తిన్నాక, తినకముందూ తాగుతారు. వారి కోసమే యువ పారిశ్రామికవేత్త సందీప్ తమలపాకుల టీ స్టాల్ నడుపుతున్నాడు. రకరకాల పద్ధతిలో ఆర్గానిక్ టీ తయారుచేస్తూ కస్టమర్లను ఆకట్టుకుంటున్నారు.

లాక్‌డౌన్ కాలంలో కరోనా నుంచి బయటపడేందుకు, వైరస్‌ను ఎదుర్కొవడానికి వ్యాధి నిరోధక శక్తి పెంచుకోవాలని అందరూ రకరకాల కషాయాలు తాగారు. దీన్ని గమనించిన సందీప్ తానూ కొత్తరకమైన టీ తయారుచేసి జనానికి అందించాలనుకున్నాడు. అందుకు ఆరోగ్యాన్ని మెరుగుపరిచే తమలపాకును ఎంచుకున్నాడు. మైసూరు చుట్టుపక్కల ప్రాంతాల్లో ఈ పంట పండుతుంది. తమలపాకులో ఫైబర్, విటమిన్లు ఎ, బి, సి, కాల్షియం, ఐరన్, పొటాషియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. అయితే తమలపాకు నమడం వల్ల ఆ సుగణాలు శరీరానికి నేరుగా అందవు. వేడి నీటిలో మరిగినప్పుడు– ఆ డికాషన్‌లో ఖనిజ లవణాలు మరింత శక్తివంతంగా మారతాయని గ్రహించారు. దాంతో తమలపాకు ఉపయోగించి టీ ఉత్పత్తిని తీసుకురావాలని నిర్ణయించుకున్నాడు. సుమారు రెండేళ్లపాటు ఆ వైపు ప్రయోగాలు సాగిస్తూనే ఉన్నాడు.

విదేశాల నుంచి ఆర్డర్లు

మంగళూరులో నిట్టే యూనివర్సిటీ సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ అధ్యాపకులు డాక్టర్ మమతతో కలిసి ఈ విషయాలపై చర్చించారు. ఆహార పదార్థాల సాంకేతికలో నైపుణ్యం

ఉన్న ఆమె సందీప్‌కు తమలపాకు టీ తయారీ అభివృద్ధికి సహకరించారు. నిమ్మ, గులాబీ, నారింజ వంటి రకరకాల పోషక పదార్థాలతో, తమలపాకు అసలైన రుచిని కోల్పోకుండా టీ బ్యాగులను తయారు చేశారు. ఎంఎస్ రామయ్య ఇనిస్టిట్యూట్‌లో ఇంక్యుబేట్‌లో ప్రయోగాలు చేశారు. ఈ ఉత్పత్తులను నెల క్రితం మార్కెట్లోకి విడుదల చేయగా దాదాపు 300 బాక్సులు అమ్ముడుపోయాయి. కొద్ది రోజుల్లోనే టీస్టాల్స్ నుంచి మంచి స్పందన వచ్చింది. 10 దేశాలకు ఈ ఉత్పత్తి నమూనాలను పంపగా అంచనాలకు మించి ఆర్డర్స్ వచ్చాయి.

మరింత ఉపాధి

సందీప్ మైసూరులో లభించే రెండు రకాల తమలపాకులను 15 మంది రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసి, వాటిని ఉపయోగిస్తున్నాడు. సందీప్ ప్రారంభించిన ఈశాన్య బేవరీస్ సంస్థలో చుట్టు పక్కల గ్రామాలకు చెందిన చాలా మంది మహిళలు టీ బ్యాగుల తయారీ చేస్తూ ఉపాధి పొందుతున్నారు. మైసూర్‌లో పలు హోటళ్లలో ఈ తమలపాకు టీని సర్వ్ చేస్తున్నారు. 15 సాచెట్‌లతో కూడిన ఒక్కో బాక్స్ ధర రూ. 349. కస్టమర్లకు అందుబాటులో ఉండేలా అమెజాన్‌లోనూ, రిటైల్ స్టోర్లో కూడా ఉంచుతున్నారు.

చేయండి ఇలా .. మీ పళ్లు మిలమిలా ...

దంతాలు, చిగుళ్ళను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి నోటి పరిశుభ్రత పాటించడం చాలా అవసరం. దంతాల మీద ఏర్పడే గారను కాలిక్యులస్ అని పిలుస్తారు. పసుపు– గోధుమ రంగు పదార్థం ప్లేక్ లాగా పేరుకుపోయి గట్టిపడినప్పుడు దంతాల మీద గార ఏర్పడుతుంది. దీనివల్ల చిగుళ్ల వ్యాధి, దంత క్షయం, నోటి దుర్వాసన వంటి అనేక సమస్యలు వస్తాయి. గారను తొలగించడానికి ప్రొఫెషనల్ క్లీనింగ్ ఉత్తమ మార్గం. అయితే, గార ఏర్పడకుండా నిరోధించడంలో కొన్ని ఇంటి చిట్కాలు ఉన్నాయి.

బేకింగ్ సోడా : బేకింగ్ సోడా యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంది. ఇది నోటిలో హానికరమైన బ్యాక్టీరియాను తగ్గించడంలో సహాయపడుతుంది. ఒక టీస్పూన్ బేకింగ్ సోడాను తగినంత నీటితో కలిపి పేస్ట్ లాగా తయారు చేసుకోవాలి. ఈ పేస్ట్‌ను టూత్ బ్రష్‌కు అప్లై చేసి రెండు నిమిషాల పాటు పళ్ళు తోముకోవాలి. ఆ తరువాత నోటిని శుభ్రం చేసుకోవాలి. ఇలా వారానికి ఒకటి లేదా రెండుసార్లు చేస్తుంటే పంటి గార పోతుంది.

కొబ్బరి నూనె పుల్లింగ్ : ఒక టేబుల్ స్పూన్ కొబ్బరి నూనెను నోటిలో వేసుకుని 15–20 నిమిషాలు పుక్కిలించాలి. ఆ తర్వాత నూనెను ఉమ్మివేసి, నోటిని శుభ్రం చేసుకోవాలి. రోజుకు ఒకసారి ఇలా చేస్తూ ఉంటే గార సమస్య ఉండదు.

హైడ్రోజన్ పెరాక్సైడ్ : హైడ్రోజన్ పెరాక్సైడ్ ఒక సహజ బ్లీచింగ్ ఏజెంట్. రెండు సమాన భాగాలుగా హైడ్రోజన్ పెరాక్సైడ్, నీరు తీసుకుని బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని నోటిలో ఒక నిమిషం పాటు స్విష్ చేయాలి. ఆపై దానిని ఉమ్మివేసి, నోటిని శుభ్రం చేసుకోవాలి. వారానికి ఒకటి లేదా రెండుసార్లు ఇలా చేయాలి.

ఉప్పునీటితో : గారను తగ్గించడానికి ఉప్పునీళ్లు సులభమైన మార్గం. ఇది నోటి నుంచి బ్యాక్టీరియాను తొలగించడానికి, చిగుళ్ళను సంరక్షించడానికి బాగా సహాయపడుతుంది. ఒక కప్పు వెచ్చని నీటిలో అర టీస్పూన్ ఉప్పు కలపాలి. ఈ మిశ్రమాన్ని ఒక నిమిషం పాటు పుక్కిలించాలి. ఆపై దానిని ఉమ్మివేసి, నోటిని శుభ్రం చేసుకోవాలి. రోజుకు ఒకటి లేదా రెండుసార్లు ఇలా చేస్తూ ఉంటే గార ఏర్పడదు.

పరగడుపున మామిడిపండ్లు తినొద్దు

వేసవికాలం వచ్చిందంటే చాలు; మామిడి పండ్లు తినని వారు ఎవరూ ఉండరు. పిల్లలనుంచి పెద్దల వరకు అందరూ ఇష్టపడే ఈ పండ్లలో ఉండే పోషకాలు మన శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. అయితే ఈ పండ్లను ఎప్పుడు తినాలి.. ముఖ్యంగా ఉదయం బ్రేక్ ఫాస్ట్‌లో తినొచ్చా లేదా?

- ఉదయం పూట అల్పాహారంలో మామిడి పండ్లను మాత్రమే తింటే ఆరోగ్యానికి మంచిది కాదని నిపుణులు మాట.
- మామిడి పండుతో పాటు మరేదైనా ఇతర అల్పాహారాన్ని కూడా చేర్చుకోవాలని సూచిస్తున్నారు.
- అల్పాహారం చేసిన ఒక గంట తర్వాత మామిడి పండ్లను తిన్నట్లయితే అందులోని పూర్తి పోషకాలు శరీరానికి అందే అవకాశం ఉందట.
- బ్రేక్ ఫాస్ట్‌లో భాగంగా ఖాళీ కడుపుతో మామిడి పండ్లనే కాదు; ఏ ఇతర పండ్లను తీసుకోకూడదు. అలా చేస్తే.. వాటిలో ఉండే ఎసిడిక్ నేచర్ వల్ల ఎసిడిటీ వచ్చే ప్రమాదం ఉందని అంటున్నారు.
- బ్రేక్ ఫాస్ట్ తరువాత, మధ్యాహ్నం భోజనం తరువాత మామిడి పండ్లను తినడం ఆరోగ్యానికి మంచిది.
- మామిడిపండ్లలో విటమిన్ సి, ఫాస్ఫరస్, మెగ్నీషియం వంటి పోషకాలు ఉన్నాయి. డయాబెటిక్ బాధితులు మాత్రం మామిడిపండ్లను పరిమితంగానే తీసుకోవాలి.

మే 26న 'సత్తిగాని రెండెకరాలు'

అభినవ్ దండా దర్శకత్వం వహించిన 'సత్తి గాని రెండెకరాలు' వెబ్ సినిమా విడుదల తేదీని ఆహా టీమ్ ప్రకటించింది. మైత్రీ మూవీ మేకర్స్ తొలి ఓటీటీ ప్రాజెక్ట్‌గా తెరకెక్కిన ఈ సినిమాలో పుష్ప ఫేమ్ జగదీష్ ప్రతాప్ బండారి కథానాయకుడుగా వ్యవహరిస్తున్నారు. అనేక వాయిదాల తర్వాత, మే 26, 2023న ఆహాలో విడుదల చేస్తున్నట్లు తాజాగా ప్రకటించారు. ఈ చిత్రంలో రాజ్ తిరందాసు, వెన్నెల కిషోర్, బిత్రి సత్తి, మోహన శ్రీ సురగా, అనీషా దామ తదితరులు ప్రముఖ పాత్రలు పోషించారు. జై క్రిష్ స్వరాలు సమకూర్చారు.

'డెడ్ పిక్సల్స్' గేమింగ్ కథే..



నిహారిక కొణిదెల నటించిన 'డెడ్ పిక్సల్స్' వెబ్ సిరీస్ డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో మే 19 నుండి స్ట్రీమింగ్ కానుంది. తాజాగా చిత్రబృందం ట్రైలర్‌ను విడుదల చేసింది. ఇందులో నిహారిక పాటు, అక్షయ్ లగుసాని, వైవా హర్ష, సాయి రోనక్ నటించారు. ట్రైలర్‌ని బట్టి ఇది ఒక గేమింగ్ మీద కథలా అనిపిస్తోంది. ఆ గేమ్‌లో ఈ నలుగురు ఇరుక్కుపోయి మళ్ళీ బయటకి ఎలా వస్తారు అన్నదే కథాంశంలా అర్థం అవుతోంది.

హిందీ 'ఛత్రపతి' ట్రైలర్ విడుదల

బెల్లంకొండ సాయి శ్రీనివాస్ బాలీవుడ్ అరంగేట్రం చేస్తోన్న మూవీ 'ఛత్రపతి'. వివి వినాయక్ ఈ సినిమాని తెరకెక్కిస్తున్నారు. మే 12, 2023న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకి రానుంది. ప్రమోషన్స్‌లో భాగంగా తాజాగా మూవీ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. 2005లో రాజమౌళి తెరకెక్కించిన ప్రభాష్ హీరోగా వచ్చిన 'ఛత్రపతి' రీమేక్ సినిమాగా ఈ చిత్రం రాబోతోంది. విజయేంద్ర ప్రసాద్ ఈ చిత్రానికి కథ అందించారు. నుష్రత్ బరుచ్చా కథా నాయికగా నటిస్తున్నారు. జయంతిలాల్ గడ్డా, ధావల్ గడ్డా, అక్షయ్ గడ్డా నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.

మే 12న 'ది స్టోరీ ఆఫ్ ఏ బ్యూటిఫుల్ గర్ల్'

రచయిత రవి ప్రకాశ్ బోడపాటిని దర్శకుడిగా పరిచయం చేస్తూ, థ్రిల్లర్ జానర్‌లో ' ది స్టోరి ఆఫ్ ఏ బ్యూటిఫుల్ గర్ల్' సినిమాను నిర్మించింది. ఈ చిత్రం మే 12న ప్రపంచ వ్యాప్తంగా విడుదలకు సిద్ధమైందని మేకర్స్ ప్రకటించారు. లవ్, యాక్షన్‌తో పాటు, క్రైమ్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో ఉన్న టీజర్ చాలా ఆసక్తికరంగా ఉంది. ఓ మర్డర్ కేసును ఛేదించే క్రమంలో అన్ని కోణాల్లో జర్నలిస్టులు, పోలీసులు ఇన్వెస్టిగేషన్ చేసే నేపథ్యంలో ఈ కథ సాగుతున్నట్లు తెలుస్తోంది. ప్రసాద్ తిరువల్లూరి, పుష్యమి ధవళేశ్వరపు సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రంలో నిహాల్ కోదాటి హీరోగా, దృషికా చందర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. బ్యాగ్రౌండ్ మ్యూజిక్‌ను గిడియన్ కట్టా అందించారు.

'ది కేరళ స్టోరీ'కి సెన్సార్‌బోర్డు అభ్యంతరం

ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన సినిమా 'ది కేరళ స్టోరీ' సినీ రంగంలోనే కాదు రాజకీయంగానూ ప్రకంపనలు సృష్టిస్తోంది. మే 5న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రం తాజాగా సెన్సార్ పూర్తి చేసుకుంది. వివాదాస్పదంగా మారిన దీనికి 'ఎ' సర్టిఫికెట్ ఇచ్చిన సెన్సార్ బోర్డు కొన్ని సన్నివేశాలను తొలగించాలని సూచించింది. మరికొన్ని డైలాగుల్లో మార్పులు చేయాలని చెప్పింది. దేవుళ్లకు సంబంధించిన డైలాగులు కొందరి మనోభావాలు దెబ్బతీసేలా ఉన్నాయని తెలిపింది. మరికొన్ని పదాలను సవరించాలని కోరింది. మొత్తం 10 సన్నివేశాలు వివాదాస్పదంగా ఉన్నాయని పేర్కొంది. వాటిని డిలీట్ చేయాలని చెప్పింది. ఇక రాజకీయంగా దుమారం రేపుతున్న ఈ సినిమాలో కేరళ మాజీ సీఎం ఇంటర్వ్యూ సన్నివేశం ఉంది. ఈ భాగం కచ్చితంగా తొలగించాలని సెన్సార్‌బోర్డు ఆర్డర్ వేసింది. శత్రుదేశాన్ని ఉద్దేశించి పెట్టిన డైలాగులు, మనోభావాలను దెబ్బ తీసే విధంగా ఉన్న అన్ని సన్నివేశాలపై సెన్సార్ కోత విధించింది.

'అంతం కాదిది, ఆరంభం' పోస్టర్

ఇషాన్‌ను దర్శకుడిగా పరిచయం చేస్తూ ప్రభు పాల్‌రాజ్, సిరాజ్ నిర్మిస్తున్న సినిమా 'అంతం కాదిది, ఆరంభం'. ఈ చిత్ర టైటిల్ లుక్ పోస్టర్‌ని టాలెంటెడ్ యాక్టర్ జె. డి. చక్రవర్తి ఆవిష్కరించి.. చిత్రయూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కొత్త టీమ్ అంతా కలిసి చేస్తున్న ఈ చిత్రం విజయం సాధించాలని కోరారు. ఇషాన్, ప్రణాళి, రాకెట్ రాఘవ, ప్రవీణ్, కరాటే కళ్యాణి, గీతాసింగ్, నాగ మహేష్ తదితరులు ప్రధాన పాత్రలు పోషించిన ఈ సినిమాకు సంభాషణలు రాజేంద్ర, భరద్వాజ్ సమకూర్చగా, వినోద్ యాజమాన్య సంగీతాన్ని అందించారు.



గుజరాత్‌కు ఢిల్లీ ఝలక్

స్వల్ప లక్ష్యాన్ని ఛేదించలేక చతికిలపడ్డ డిఫెండింగ్ ఛాంపియన్

అహ్మదాబాద్: ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు గుజరాత్ టైటాన్స్‌కు ఝలక్ ఇచ్చింది. తొలిగా బ్యాటింగ్‌కు ఢిల్లీ నిర్ణీత 130పరుగులే చేసినా.. గుజరాత్‌ను 125పరుగులకే కట్టడి చేసి ఐదు పరుగుల తేడాతో సంచలన విజయాన్ని నమోదు చేసుకుంది. దీంతో ఈ సీజన్‌లో ఢిల్లీ జట్టు మూడో విజయాన్ని సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీ 23 పరుగులకే 5 వికెట్లు కోల్పోయిన పీకల్లోతు కష్టాల్లో పడింది. ఆ దశలో అక్షర్ పటేల్(27), అమన్ ఖాన్(51), రిపల్ పటేల్(23) రాణించడంతో 130పరుగుల స్కోర్ చేయగల్గింది. అమన్ 44 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో అర్ధసెంచరీని పూర్తి చేశాడు. చివర్లో రిపల్ పటేల్ 13 బంతుల్లో 2 ఫోర్లు, సిక్సర్‌తో 23 పరుగులు సాధించాడు. గుజరాత్ టైటాన్స్ పేసర్ మహ్మద్ షమీ నిప్పులు చెరిగే బంతులకు ఢిల్లీ టాపార్డర్ కకావికలమైంది. షమీ 4 ఓవర్లలో 11 పరుగులిచ్చి 4 వికెట్లు తీసాడు. మోహిత్ శర్మకు రెండు, రషీద్‌ఖాన్‌కు ఒక వికెట్ దక్కాయి. ఛేదనలో గుజరాత్ జట్టు 32పరుగులకే 4వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ దశలో కెప్టెన్ హార్దిక్ (59 నాటౌట్), మనోహర్(26), తెవాటియా(20) కలిసి జట్టును ఆదుకున్నారు. 18ఓవర్లు పూర్తయ్యేసరికి 5వికెట్లు కోల్పోయి 98పరుగులు చేసి లక్ష్యాన్ని దూరంగా నిలిచినా.. 19వ ఓవర్లో తెవాటియా వరుసగా మూడు సిక్సర్లు కొట్టి లక్ష్యానికి చేరువ చేశాడు. చివరి 6బంతుల్లో 12పరుగులు చేయాల్సిన గుజరాత్‌ను ఇషాంత్ శర్మ కేవలం 6పరుగులే ఇచ్చి తెవాటియాను ఔట్ చేశాడు.

దీంతో 20 ఓవర్లు పూర్తయ్యేసరికి గుజరాత్ 125రపరుగులే చేయగల్గింది. ఖలీల్ అహ్మద్, ఇషాంత్‌కు రెండేసి, నోర్జే, కుల్దీప్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ షమీకి దక్కింది.

స్కోర్‌బోర్డు..

ఢిల్లీ క్యాపిటల్స్ ఇన్నింగ్స్: సాల్ట్ (సి)మిల్లర్ (బి)షమీ 0, వార్నర్ (రనౌట్) రషీద్‌ఖాన్ 2, ప్రియమ్ గార్గ్ (సి)సాహా (బి)షమీ 10, రెన్ షా (సి)సాహా (బి)షమీ 8, మనీష్ పాండే (సి)సాహా (సి)షమీ 1, అక్షర్ పటేల్ (సి)రషీద్ ఖాన్ (బి)మోహిత్ శర్మ 27, అమన్ (సి)మనోహర్ (బి)రషీద్ ఖాన్ 51, రిపల్ పటేల్ (సి)హార్దిక్ పాండ్యా (బి)మోహత్ శర్మ 23, నోర్జే (నాటౌట్) 3, కుల్దీప్ యాదవ్ (నాటౌట్) 0, అదనం 5. (20 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి) 130పరుగులు. **వికెట్ల పతనం:** 1/0, 2/6, 3/16, 4/22, 5/23, 6/73, 7/126, 8/130**బౌలింగ్:** షమీ 4-0-11-4, హార్దిక్ పాండ్యా 1-0-10-0, లిట్టిల్ 3-0-27-0, రషీద్ ఖాన్ 4-0-28-1, నూర్ అహ్మద్ 4-0-20-0, మోహిత్ శర్మ 4-0-23-2.

గుజరాత్ టైటాన్స్ ఇన్నింగ్స్: సాహా (సి)సాల్ట్ (బి)ఖలీల్ అహ్మద్ 0, శుభ్‌మన్ (సి)మనీష్ పాండే (బి)నోర్జే 6, హార్దిక్ (నాటౌట్) 59, విజయ్ శంకర్ (బి)ఇషాంత్ 6, డేవిడ్ మిల్లర్ (బి)కుల్దీప్ 0, మనోహర్ (సి)అమన్ (బి)ఖలీల్ అహ్మద్ 26, తెవాటియా (సి)రెన్ షా (బి)ఇషాంత్ 20, రషీద్ ఖాన్ (నాటౌట్) 3, అదనం 5. (20 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి) 125పరుగులు. **వికెట్ల పతనం :** 1/0, 2/18, 3/26, 3/26, 4/32, 5/94, 6/122 **బౌలింగ్:** ఖలీల్ అహ్మద్ 4-1-24-2, ఇషాంత్ 4-0-23-2, నోర్జే 4-0-39-1, కుల్దీప్ అహ్మద్ 4-0-15-1, అక్షర్ పటేల్ 4-0-24-0

ఐపిఎల్‌లో నేడు..

లక్నో × చెన్నై
(వేదిక: లక్నో; రా.3.30గం॥లకు)
పంజాబ్ × ముంబయి
(వేదిక: మొహాలీ, రా.7.30గం॥లకు)

పాయింట్ల పట్టిక

ఫ్రాంచైజీ	మ్యా	గె	ఓ	పా	నె.ర.
గుజరాత్	9	6	3	12	+0.53
రాజస్తాన్	9	5	4	10	+0.80
లక్నో	9	5	4	10	+0.63
చెన్నై	9	5	4	10	+0.32
బెంగళూరు	9	5	4	10	-0.03
పంజాబ్	9	5	4	10	-0.44
ముంబయి	8	4	4	8	-0.50
కోల్‌కతా	9	3	6	6	-0.14
హైదరాబాద్	8	3	5	6	-0.57
ఢిల్లీ	9	3	6	6	-0.76

మ్యా:మ్యాచ్‌లు; గె:గెలుపు; ఓ:ఓటమి; పా:పాయింట్లు; నె.ర: నెట్‌రన్‌రేట్

జస్టిస్ ఎల్ నాగేశ్వరరావుకు ఎఐఎఫ్‌ఎఫ్ ముసాయిదా రాజ్యాంగాన్ని ఖరారు చేసే బాధ్యత

ప్రజాశక్తి–న్యూఢిల్లీ బ్యూరో



అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య (ఏఐఎఫ్‌ఎఫ్) ముసాయిదా రాజ్యాంగాన్ని ఖరారు చేసే బాధ్యత సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరరావుకు సుప్రీంకోర్టు అప్పగించింది. జులై 31కల్లా రాజ్యాంగ ముసాయిదా ఖరారు చేసి, నివేదిక రూపొందించే కసరత్తు పూర్తి చేయాలని ఆదేశించింది. ఎఐఎఫ్‌ఎఫ్ ఆఫీస్ బేరర్ల ఎన్నికలు జాతీయ క్రీడా కోడ్‌ను ఉల్లంఘించాయంటూ క్రీడాకారుడు, న్యాయవాది రాహుల్ మెహ్రా దాఖలు చేసిన పిటిషన్‌ను మంగళవారం సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ జెబి పార్దీవాలాలతో కూడిన ధర్మాసనం విచారించింది. ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ రాజ్యాంగ సవరణ బాధ్యత వహిస్తున్న జస్టిస్ ఎల్.నాగేశ్వరరావు ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకోవడం సముచితమని భావిస్తున్నట్లు పేర్కొంది. జస్టిస్ నాగేశ్వరరావుకు చెల్లించాల్సిన ఫీజులు, ఖర్చులు ఎఐఎఫ్‌ఎఫ్ భరించాలని ఆదేశించింది. రూ.25లక్షలు జస్టిస్ నాగేశ్వరరావుకు ప్రాథమికంగా డిపాజిట్ చేయాలని ఎఐఎఫ్‌ఎఫ్‌ను ధర్మాసనం ఆదేశించింది.

ఏసిసి టైటిల్ విజేత నేపాల్

ప్రధాన టోర్నీకి అర్హత సాధించి నయా చరిత్ర

భూటాన్: ఆసియాకప్ ప్రధాన టోర్నీకి అర్హత సాధించి నేపాల్ పురుషుల జట్టు నయా చరిత్ర సృష్టించింది. మంగళవారం జరిగిన ఫైనల్లో నేపాల్ జట్టు 7వికెట్ల తేడాతో యుఎఇపై ఘన విజయం సాధించింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన యుఎఇ జట్టు 33.1ఓవర్లలో 117పరుగులకే కుప్పకూలింది. లలిత్(4/14) బౌలింగ్‌లో మెరిసాడు. యుఎఇ బ్యాటర్ ఆసిఫ్ ఖాన్(46) మాత్రమే బ్యాటింగ్‌లో రాణించాడు. ఛేదనలో నేపాల్ జట్టు 30.3ఓవర్లలో 3వికెట్ల నష్టానికి 118పరుగులు చేసి విజయం సాధించింది. గుల్షన్(67నాటౌట్) బ్యాటింగ్‌లో రాణించగా.. రోహన్(2/13)బౌలింగ్‌లో మెరిసాడు. దీంతో నేపాల్ క్రికెట్ జట్టు తొలిసారి ఆసియా కప్–2023 ప్రధాన టోర్నీకి అర్హత సాధించి కొత్త అధ్యాయాన్ని లిఖించింది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68